RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in



తెలంగాణ ఆడబిడ్డలందరికి
బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :154 ఆదివారం , సెప్టెంబర్ 21, 2025, పేజీలు -20 వెల :5/-

## ఐదేళ్లలో కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

### అందుకోసం వివిధ పథకాలు అమలు చేస్తున్నాం

-ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణంతో భరోసా
-వడ్డీ వ్యాపారుల వద్దకు వెళ్లే దుస్థితి లేదు
-మహిళాశక్తి కార్యక్రమంలో డిప్యూటి సిఎం భట్టి



(తెలంగాణ పత్రిక ప్రతినిధి) మహిళలను కోటీశ్వరులను చేసేవిధంగా ప్రభుత్వ కార్యక్రమాలు ఉన్నాయని తెలంగాణ డిప్యూటి సిఎం భట్టివిక్రమార్క తెలిపారు. మహిళలు కోసం ఉచిత బస్సు సౌకర్యం కల్పించామన్నారు. హైదరాబాద్ లో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భట్టి విక్రమార్క హాజరయ్యారు. హైదరాబాద్‌లోని యూసుఫ్‌గూడ కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో జరిగిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలోమంత్రులు సీతక్క, వివేక్, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐదేళ్లలో కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడం తమ లక్ష్యమని, మహిళలను ఇప్పటికే 150 ఆర్టిసి బస్సులకు యజమానులను చేశామని తెలియజేశారు. మరో 450 ఆర్టిసి బస్సులకు మహిళలను యజమానులను చేయబోతున్నామని, మహిళలు ఇక వడ్డీవ్యాపారుల వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణం కోసం ప్రభుత్వం ఇప్పటి వరకు రూ. 7,422 కోట్లు- చెల్లించిందని, 96 లక్షల కుటు-ంబాలకు సన్నబియ్యం అందించామని అన్నారు.41 వేల రేషన్ కార్డులు ఇచ్చామని, వడ్డీలేని రుణాలతో మహిళలు వ్యాపారాలు చేయాలని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.మహిళలు మహారాణులుగా - మిగతా2లో

## నేటినుంచి బతుకమ్మ సంబరాలు

### ఆడబిడ్డలందరికీ సిఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు



-రాష్ట్ర వ్యాప్తంగా బతుకమ్మ ఉత్సవాలకు షెడ్యూల్ విడుదల
-చివరి రోజు ఈ నెల 30న ట్యాంక్‌బండ్‌పై ఘనంగా వేడుక
-గ్రాండ్ ఫ్లోరల్ పరేడ్, వింటేజ్ కార్ ర్యాలీ, ఇకెబానా- జపనీయుల ప్రదర్శన,
-సెక్రటేరియట్ వద్ద 3డి మ్యాప్ లేజర్ షో

## చీఫ్ జస్టిస్‌తో సిఎం రేవంత్ భేటీ

కోర్టు భవనాలు, మౌళిక వసతులపై చర్చ



తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అపరేష్ కుమార్ సింగ్ తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ 2

## వీసా రుసం పెంపుతో తీవ్ర నష్టం

అనేక టెక్ కంపెనీలు మూతపడే ప్రమాదం
తెలుగు రాష్ట్రాల టెక్కీలకు తీరని నష్టం
కేంద్రం చోద్యం చూస్తోందన్న శ్రీధర్ బాబు



(తెలంగాణ పత్రిక ప్రతినిధి) హెచ్-1బీ వీసా రుసుం పెంచుతూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెలువరించిన ఉత్తర్వుల వల్ల భారతీయ టెక్ కంపెనీలకు తీవ్రనష్టం వాటిల్లే అవకాశం ఉందని తెలంగాణ ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ముఖ్యంగా భారతీయ నిపుణలకు ఇదో ప్రమాదకరంగా పరిణమించ నుందన్నారు. సచివాలయంలో ఏర్పాటు-చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి ఏపీలోని సాఫ్ట్‌వేర్ ఉద్యోగులపై పెద్దఎత్తున ప్రభావం ఉంటుందని అన్నారు. . ట్రంప్ నిర్ణయంతో చిన్న సాఫ్ట్‌వేర్ కంపెనీలు మూసుకొని వెళ్లిపోవాల్సిందే. విదేశాల నుంచి వచ్చే రెమి-టె-న్స్ తగ్గితే భారత్ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం పడుతుంది. హెచ్1బీ వీసా పొందుతున్న వారిలో టెక్ సంబంధిత ఉద్యోగులే అధికం అని శ్రీధర్‌బాబు అన్నారు.ఇప్పటికే 50 శాతం టారిఫ్‌లతో ట్రంప్ సర్కారు భారత్‌కు తీవ్ర నష్టం చేస్తోంది. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందన్నారు. - మిగతా2లో

## చెంచు రైతులకు పట్టాలు మంజూరు చేయండి: సీతక్క



(తెలంగాణ పత్రిక ప్రతినిధి) భూ పంపిణీలో భాగంగా గత ప్రభుత్వాలు పేద చెంచు రైతులకు పంచిన భూములపై పట్టాలు మంజూరు చేయాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు.

## 23 న మేడారంకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

-సీఎంతో పాటు మేడారం వెళ్లనున్న మంత్రులు, గిరిజన ఎంపీలు, ఎంఎల్సీలు, ఎమ్మెల్యేలు
-జాతర కోసం టెక్నికల్ కమిటీ ఏర్పాటు
-అభివృద్ధిపై క్షేత్రస్థాయిలో సందర్శించి పలు సూచనలు చేయనున్న సీఎం
-అక్కడే అభివృద్ధిపై సమీక్షించి డిజైన్లను ఖరారు
-మేడారం అభివృద్ధి ప్రణాళికపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష





## కాంగ్రెస్‌లోకి వెళ్లే ఆలోచన లేదు

కొత్త పార్టీపైనా ఇప్పుడే నిర్ణయం తీసుకోలే
ఇరిగేషన్‌పై గతంలోనే కెటిఆర్‌ను హెచ్చరించా
ఆల్మట్టిపై సిఎం పెదవి విప్పాల్సిందే
రాజకీయాల్లో తొక్కుకుంటూ ముందుకు పోవాల్సిందే
మీడియా సమావేశంలో జాగృతి అధ్యక్షురాలు కవిత

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) సుప్రీం కోర్టు స్టే ఉన్నప్పటికీ ఆల్మట్టి ఆనకట్ట ఎత్తు పెంచేందుకు కర్ణాటక సిద్ధమైందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తెలిపారు. ఆల్మట్టిపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సుప్రీంకోర్టుకు వెళ్లాలని అన్నారు.ఈ సందర్భంగా కవిత- మిగతా2లో

## భారతీయుల నెత్తిన ట్రంప్ మరో పిడుగు

హెచ్-1బి వీసాల రుసుము భారీగా పెంపు
ఏటా లక్ష డాలర్లుగా నిర్ణయిస్తూ ఉత్తర్వులు
వీసా కావాలన్నా..రెన్యువల్ చేసుకోవాలన్నా చెల్లించాల్సిందే
నేటినుంచే అమల్లోకి వీసా పెంపు నిబంధనలు
ట్రంప్ నిర్ణయాన్ని సమర్థించిన అమెరికా కామర్స్ సెక్రటరీ హోవర్డ్

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ ఎన్నికైన నాటి నుంచి భారత్‌కు షాక్‌ల మీద షాక్‌లు తగులుతూనే ఉన్నాయి. ఇప్పటికే భారీ పన్నులతో భారత ఎగుమతులను దెబ్బకొట్టిన ట్రంప్.. తాజాగా అమెరికాలో ఉద్యోగం చేయాలనుకునే భారతీయులకు గట్టి షాకిచ్చారు. హెచ్1బీ వీసా దరఖాస్తు రుసుమును భారీగా పెంచేశారు. హెచ్1బీ వీసా వార్షిక రుసుమును లక్ష డాలర్లుగా నిర్ణయిస్తూ కార్యనిర్వాహక ఉత్తర్వుపై శుక్రవారం సంతకం చేశారు. ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం భారత్, చైనాలపై తీవ్ర ప్రభావం చూపనుంది. ఈ ఉత్తర్వు ప్రకారం ఇకపై - మిగతా2లో

## విదేశాలపై ఆధారపడడమే పెద్ద తప్పు



-అదే మనకు అతిపెద్ద శతృవు
-విదేశాలపై ఎంతగా ఆధారపడితే
-అంతగా విఫలం అవుతాం

ట్రంప్ వీసా ఛార్జీలపై ప్రధాని మోడీ పరోక్ష హెచ్చరిక

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) హెచ్ 1బీ వీసాలపై అమెరికా అధ్యక్షుడు లక్ష డాలర్ల దరఖాస్తు రుసుము విధించటంపై భారత ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఈ మేరకు శనివారం ట్రంప్ నిర్ణయంపై కీలక వ్యాఖ్యలు చేశారు. విదేశాలపై ఆధారపడటమే అన్నింటికన్నా పెద్ద శత్రువని మోదీ పేర్కొన్నారు. విదేశాలపై ఆధారపడొద్దని తాను ఎప్పటినుంచో చెబుతున్నానన్నారు. - మిగతా2లో

## వీసా ధరల పెంపు మోడీదే పాపం: రాహుల్

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) హెచ్ 1బీ వీసాలకు సంబంధించి లక్ష డాలర్ల దరఖాస్తు రుసుము ఉత్తర్వులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్ట్ ట్రంప్ సంతకం చేయడం, ఆ ఉత్తర్వులు ఈనెల 21వ తేదీ నుంచి అమల్లోకి రానుండటంపై విపక్ష కాంగ్రెస్ పార్టీ విమర్శల దాడి చేసింది. ఈ పరిణామంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ తప్పుపట్టారు. ట్రంప్ తొలిసారి దేశధ్యక్షుడుగా ఉన్నప్పుడు ఈ అంశాన్ని ట్రంప్ దృష్టికి తీసుకురాకపోవడంపై మోదీని తాను 2017లోనే ప్రశ్నించానని రాహుల్ గుర్తుచేశారు.



## తెలంగాణ సాంస్కృతిక జీవనానికి ప్రతీక బతుకమ్మ

బిఆర్ఎస్ అధినేత,
మాజీ సిఎం కెసిఆర్ శుభాకాంక్షలు

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) తెలంగాణ అస్తిత్వానికీ, సాంస్కృతిక జీవనానికి బతుకమ్మ తరతరాల ప్రతీకగా నిలిచిందని రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ తెలిపారు. - మిగతా2లో

## ఓట్ల చోరీకి..బోగస్ ఓట్లకు తేడా తెలియదు



శ్యామ్ పిట్రోడా డైరెక్షన్ వల్లే ఈ సమస్య
రాహుల్ తీరుపై మండిపడ్డ రామచంద్రరావు
రేవంత్‌కు కిషన్ రెడ్డి ఫోబియా పట్టుకుందని ఎద్దేవా

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి ఫోబియా పట్టుకుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ చందర్ రావు మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సిన పనులు చేయకుండా ప్రతి విషయంలో కేంద్రపై నెపం వేస్తోందన్నారు. అధికారుల కొరతతో పాలనలో శూన్యత నెలకొంది. గ్రూప్ వన్ సమస్యతో సెలెక్ట్ అయినవారూ, కాలేని వారూ బాధపడుతున్నారని అన్నారు. రాష్ట్ర రాజకీయాలు, పాలన, జాతీయ పరిణామాలపై రామ చందర్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి పాలనపై విమర్శలు చేస్తూనే, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై - మిగతా2లో

## దాడుల్లో అక్రమ మద్యం పట్టివేత

దాదాపు 22లక్షల విలువైన 449 మద్యం బాటిళ్ల స్వాధీనం

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) దసరా పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో తెలంగాణ వ్యాప్తంగా మద్యం అక్రమ రవాణాపై ఎక్సైజ్ అధికారులు దాడులు ముమ్మరం చేశారు. దాడుల్లో దాదాపు 22లక్షల విలువ చేసే మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ప్రత్యేక తనిఖీల్లో రంగారెడ్డి, హైదరాబాద్, సికింద్రాబాద్ పరిధిలో పెద్దఎత్తున నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ స్వాధీనం చేసుకున్నారు. దాదాపు 585 బాటిళ్లు స్వాధీనం చేసుకోగా, వాటి విలువ సుమారు రూ.21.80 లక్షలు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. - మిగతా2లో

## కొత్త వీసా నిబంధనలతో ఇబ్బందులే

అయినా అధ్యయనం చేస్తున్నాం: విదేశాంగశాఖ




(తెలంగాణ పత్రిక ప్రతినిధి) హెచ్-1బీ వీసాకు సంబంధించి అమెరికా కొత్త నిబంధనలపై భారత్ స్పందించింది. ఇది ఇరు దేశాల్లో సంస్థలను ప్రభావితం చేయడంతోపాటు- ఎన్నో కుటుంబాలకు ఇబ్బందికర అంశమని పేర్కొంది. కొత్త వీసా నిబంధనలతో తలెత్తే ఇబ్బందిని అమెరికా గుర్తిస్తుందని భారత్ ఆశాభావం వ్యక్తం చేసింది.వీటి పరిణామాలను సంబంధిత భారత సంస్థలు సహా భాగస్వామ్య పక్షాలన్నీ అధ్యయనం చేస్తున్నాయని తెలిపింది. ఇప్పటికే ప్రాథమిక విశ్లేషణల ఆధారంగా కొన్ని ఊహాగానాల- మిగతా2లో

# చీఫ్ జస్టిస్‌తో సిఎం రేవంత్ భేటీ

**-మొదటిపేజీ తరువాయి:** తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అపరేష్ కుమార్ సింగ్ తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ- అయ్యారు. ఎసిఆర్ హెచ్ఆర్‌డిలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు, సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీ వి శేషాద్రి, లా సెక్రటరీ పాపి రెడ్డి, జస్టిస్ పి. సామ్ కోశి, జస్టిస్ అభినంద్ కుమార్ షావిలి, ఇతర ఉన్నతాధికారులు. రాష్ట్రంలో న్యాయవ్యవస్థకు సంబంధించి మౌలిక వసతుల కల్పన, సిబ్బంది నియామకం అంశాలపై చర్చించారు. వివిధ జిల్లాల్లో కోర్టు భవనాల నిర్మాణం తదితర అంశాలు చర్చకు వచ్చాయి. కొత్త జిల్లాల్లో అవసరమైన చోట కోర్టు భవనాలు, మౌలిక వసతులను కల్పించడంతో పాటు- సిబ్బంది నియామకం చేపట్టాలని హైకోర్టు సీజే ప్రభుత్వానికి సూచించారు.

# వీసా రుసం పెంపుతో తీవ్ర నష్టం

**-మొదటిపేజీ తరువాయి:** దౌత్యపరంగా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. అన్ని టెక్ కంపెనీలకు నష్టం వాటిల్లేలా, మెరుగైన ఉద్యోగాలు పొందాలనుకునే వారి ఆశలపై నీళ్లు చల్లేలా ట్రంప్ ఉత్తర్వులు ఉన్నాయి. అమెరికా ప్రభుత్వంతో చర్చలు జరపడంలో కేంద్రంలోని భాజపా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. . దేశంలోని రాష్ట్రాలతో సంబంధాల్లోనూ మోదీ సర్కారు పూర్తిగా విఫలమైంది. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల విషయంలో ప్రధాని మోదీ వైఖరి సరిగా లేదు.అమెరికాలోని టెక్ కంపెనీలు కూడా ట్రంప్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నాయి. ట్రంప్ నిర్ణయంపై కేంద్రం నుంచి దౌత్య చర్యలు లేవన్నారు.

## చెంచు రైతులకు పట్టాలు మంజూరు చేయండి: సీతక్క

**-మొదటిపేజీ తరువాయి:** రంగారెడ్డి జిల్లా కడ్తాల్ కు చెందిన చెంచు రైతులు శనివారం ప్రజా భవన్ భవన్‌లో మంత్రి సీతక్కను కలిసి తమ ఆవేదన తెలియజేశారు. 27 మంది రైతులకు 1988లో కడ్తాల్ మండలంలోని అనుమాన్ పల్లి గ్రామపంచాయతీ పరిధిలో 54 ఎకరాలను అప్పటి ప్రభుత్వం కేటాయించిందని మంత్రి దృష్టికి తెచ్చారు. అయితే ధరణి వల్ల ఆ భూములపై తాము పట్టాలు కోల్పోయామని ఆవేదన వెలిబుచ్చిన చెంచు రైతులు 30 ఏళ్లుగా సేద్యం చేసుకుంటు-న్న భూములపై తమకు పట్టాలు ఇప్పించాలని మంత్రి సీతక్కకు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తికి స్పందించిన మంత్రి వెంటనే రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి ఫోన్ చేసి వీరందరికి న్యాయం చేయాలని ఆదేశించారు.

## ఓట్ల చోరీకి..బోగస్ ఓట్లకు తేడా తెలియదు

**-మొదటిపేజీ తరువాయి:** రేవంత్ రెడ్డి పాలనపై విమర్శలు చేస్తూనే, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై కూడా తీవ్రంగా విరుచుకుపడ్డారు. రామ చందర్ రావు మాట్లాడుతూ.. శ్యామ్ పిట్రోడా ఇచ్చిన ట్రైనింగ్ కారణంగా రాహుల్ గాంధీ ఈ స్థితికి వచ్చారు. ఇప్పుడు 'ఓట్ల చోరీ' అనే కొత్త నాటకాన్ని తెరపైకి తెచ్చి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. వాస్తవానికి ఓట్ల చోరీ ఏదీ లేదు. బోగస్ ఓట్లు- మాత్రం ఉన్నాయి. బోగస్ ఓట్లు- వేరు, ఓట్ల చోరీ వేరు. ఈ తేడా కూడా తెలియని రాహుల్ గాంధీ ఒకసారి ఓట్ల చోరీ అంటారు, ఇంకోసారి హైడ్రోజన్ బాంబ్ అంటారని ఎద్దేవా చేశారు. అంతేకాకుండా.. 'సిబిఐ మీద మాకు నమ్మకం ఉంది. ప్రభుత్వం రాసిన లెటర్ ఇప్పటికే సిబిఐ ముందుంది. కఉ÷ూఆ ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగానే పీసీ ఘోష్ విచారణ చేపట్టారు. అయితే ఆ విచారణలో నిందితులు ఎవరు అన్నది తేల్చారా? విచారణ తర్వాత రాజకీయ నాయకులను ఎవరినైనా అరెస్ట్ చేశారా?' అని ప్రశ్నించారు. 'టె-ర్రరిజం, లెఫ్ట్ -టె-ర్రరిజం రెండూ ఒక్కటే. మావోయిస్టులతో చర్చలు అనేక సార్లు జరిగాయి. కానీ ఆ చర్చల వల్ల హింస తగ్గలేదు, పెరిగింది. హింస పెరగడం వల్లే ఆపరేషన్ కగార్ ముందుకు వచ్చింది. మావోయిస్టులతో చర్చలు జరపాలా వద్దా అన్నది కేంద్ర ప్రభుత్వం నిర్ణయిస్తుంది' అని స్పష్టం చేశారు.

## దాడుల్లో అక్రమ మద్యం పట్టివేత

**-మొదటిపేజీ తరువాయి:** రంగారెడ్డి ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల ఆధ్వర్యంలో పహాడీషరీఫ్ వద్ద వాహనాల తనిఖీల్లో గోవా, ఢిల్లీ, హరియాణా నుంచి మద్యం తీసుకువస్తున్న వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఒక్కొక్కరు 10 నుంచి 15 బాటిళ్లను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు- గుర్తించారు. ఈ తనిఖీలో 449 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామని అధికారులు వెల్లడించారు. హైదరాబాద్ డీటీఎఫ్ అధికారులు ధూల్‌పేట్‌లోని ఓ ఇంటిపై దాడి చేసి 72 సీసాలు పట్టు-కున్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలో తనిఖీలు జరిపి 47 బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. నాంపల్లి పిస్తా హౌజ్ ప్రాంతంలో దాడి చేసి 136 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ రూ.6.80 లక్షలు ఉన్నట్లు- అధికారులు తెలిపారు. అక్రమ రవాణా వల్ల తెలంగాణ ఎక్సైజ్ ఆదాయానికి నష్టం వాటిల్లుతుందని, దసరా వరకు ప్రత్యేక దాడులు కొనసాగుతాయని అధికారులు హెచ్చరించారు.

## కొత్త వీసా నిబంధనలతో ఇబ్బందులే

**-మొదటిపేజీ తరువాయి:** ఇప్పటికే ప్రాథమిక విశ్లేషణల ఆధారంగా కొన్ని ఊహాగానాలపై స్పష్టతనిచ్చే ప్రయత్నం చేశాయని భారత విదేశాంగశాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. ఆవిష్కరణలు, సృజనాత్మకత వంటి అంశాల్లో రెండు దేశాల్లోని సంస్థలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయని భారత్ పేర్కొంది. నిపుణుల రాకపోకల వల్ల సాంకేతిక, ఆవిష్కరణలు, పోటీతత్వం, ఆర్థిక వృద్ధితోపాటు- సంపద సృష్టితో ఇరు దేశాలు పరస్పర లబ్ధి పొందాయని తెలిపింది. అయితే, ప్రస్తుతం అమెరికా నిర్ణయంతో ఎన్నో కుటుంబాలకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని అభిప్రాయపడింది. ఇరుదేశాల ప్రజలతో ముడిపడిన అంశంపై జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకోవాలని, సున్నిత అంశాలపై విధాన నిర్ణేతలు ఆచితూచి అడుగులు వేయాలని సూచించింది.

# ఐదేళ్లలో కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

**-మొదటిపేజీ తరువాయి:** మహిళలు మహారాణులుగా ఉండాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి సీతక్క అన్నారు. గతంలో డబ్బుల కోసం మగవారిపై ఆధారపడే పరిస్థితి ఉండేది. మహిళలు ఆర్థికంగా బలపడేలా ప్రభుత్వం ప్రత్యేక పథకాలు తీసుకువచ్చింది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వచ్చాక మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం. మహిళలకు కుట్టుమిషన్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌లు ఏర్పాటు- చేశాం. గ్రామీణ ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ మహిళా సంఘాలకు అప్పగించాం. సీఎం రేవంత్ రెడ్డి మహిళలకు పెద్దపీట వేశారు. ఉచిత బస్సు సౌకర్యం అందిస్తుంటే.. భారత రాష్ట్ర సమితి ఈ పథకాన్ని అగౌరవపరుస్తూ మహిళలపై విమర్శలు చేస్తోందని మంత్రి సీతక్క అన్నారు. మహిళల సంక్షేమం, సాధికారత పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, వివేక్‌ల సహకారంతో తెలంగాణ మహిళల అభ్యున్నతికి అనేక పథకాలు అమలు చేస్తున్నామని ఆమె స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల సంక్షేమాన్ని కోరే పార్టీ. ఇందిరమ్మ కాలంలోనే మహిళా సంక్షేమానికి పెద్దపీట వేశారు. ఉక్కుమహిళగా నిలిచిన ఇందిరా గాంధీ, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియమ్మ - ఇద్దరూ మహిళల సాధికారతకు ప్రతీకలని అన్నారు.గతంలోనే కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో మహిళా సంఘాలు ఏర్పడ్డాయి. నేడు ప్రతి ఏడాది 25 వేల కోట్ల బ్యాంకు రుణాలు మహిళలకు ఇస్తున్నాం. ఆ రుణాలతో మహిళలు పెట్రోల్ బంకులు, శక్తి క్యాంటీ-న్లు, సోలార్ ప్లాంట్లు- ఏర్పాటు- చేస్తున్నారు. మహిళల ద్వారా నడిచే వ్యాపారాలు కోట్లలో ఆదాయాన్ని రాబడుతున్నాయని సీతక్క వివరించారు. నారాయణపేట మహిళా సంఘం ఆరు నెలల్లోనే 13.80 లక్షల ఆదాయం సంపాదించిందని చెప్పారు. హైదరాబాద్ నగరంలో 35 ఇంద్ర మహిళా శక్తి క్యాంటీన్లు మహిళల ద్వారానే నడుస్తున్నాయని తెలిపారు. అంతేకాకుండా.. ఉచిత బస్సు ప్రయాణమే కాకుండా మహిళా సంఘాలను ఆర్టీసీ అద్దె బస్సుల యజమానులుగా చేస్తున్నాం. ప్రభుత్వ పాఠశాల యూనిఫామ్‌లు కూడా మహిళా సంఘాల ద్వారానే కుట్టిస్తున్నారు. దీంతో వారికి ఏటా 30 కోట్ల ఆదాయం వస్తోంది. మహిళా సంఘ సభ్యుల కోసం 10 లక్షల ప్రమాద బీమా, రెండు లక్షల లోన్ బీమా కల్పించాం. ఇప్పటి వరకు 40 కోట్ల ఇన్సూరెన్స్ డబ్బులు చెల్లించాం అని వివరించారు. బీఆర్‌ఎస్ మహిళలతో దుర్మార్గంగా వ్యవహరించింది. మహిళల 1,800 కోట్ల పొదుపు డబ్బులను కూడా మింగేసింది. నాసిరకం బతుకమ్మ చీరలు ఇచ్చి మహిళలను అవమానపరిచిందన్నారు. ఇప్పుడు ఉచిత బస్సు ప్రయాణం పై తప్పుడు వీడియోలు సృష్టించి మోసం చేయాలని చూస్తోంది. బతుకమ్మ పండుగను రాజకీయాలతో కలుషితం చేస్తోంది. మహిళలు ఇకపై మోసపోవద్దని ఆమె పిలుపునిచ్చారు. కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలని సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రతి మహిళా సంఘం ద్వారా వడ్డీ లేని రుణాలు అందిస్తూ ఆర్థికంగా నిలబెడతాం. మహిళలు బలంగా ఉంటే కుటుంబం బలంగా ఉంటుంది, దేశం బలంగా ఉంటుంది. కాబట్టి మహిళలందరూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దీవించాలని సీతక్క అన్నారు.

## నేటినుంచి బతుకమ్మ సంబరాలు

**-మొదటిపేజీ తరువాయి:** తెలంగాణ ఆడబిడ్డలందరికీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధిస్తూ మహిళలు అత్యంత వైభవంగా నిర్వహించుకునే గొప్ప పండుగ బతుకమ్మ అని ఉద్ఘాటించారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయలకు ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను ఆడపడుచులందరూ కలిసి సంతోషంగా చేసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. తెలంగాణ సామూహిక జీవన విధానానికి, కష్టసుఖాలను కలిసి పంచుకునే ప్రజల ఐక్యతకు ఈ పండుగ నిదర్శనమని పేర్కొన్నారు. ఎంగిలిపూల బతుకమ్మ నుంచి సద్దుల బతుకమ్మ వరకూ తొమ్మిది రోజుల పాటు- ఆట పాటలతో అందరూ వైభవంగా ఈ పండుగను జరుపుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, అందరూ ఆనందంగా ఆరోగ్యంగా ఉండాలని గౌరమ్మను సీఎం రేవంత్‌రెడ్డి ప్రార్థించారు తెలంగాణ అస్తిత్వానికీ, సాంస్కృతిక జీవనానికి బతుకమ్మ తరతరాల ప్రతీకగా నిలిచిందని, పూలను దేవతగా కొలిచేదే బతుకమ్మ పండుగ అని ఉద్ఘాటించారు. ప్రపంచ సంస్కృతీ సాంప్రదాయాల్లో తెలంగాణ ప్రత్యేకతను చాటుతోందని తెలిపారు. ఎంగిలి పూలతో ప్రారంభమై సద్దులతో ముగిసే తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగ, పల్లెలు పట్టణాలో.. మహిళలు పిల్లా పాపలతో ప్రత్యేక సాంస్కృతిక సందడి నెలకొంటుందని చెప్పుకొచ్చారు. తెలంగాణ అస్తిత్వ ఆకాంక్షలకు బతుకమ్మ ప్రధాన సాంస్కృతిక వేదికగా నిలిచిందని గుర్తు చేసుకున్నారు.

## తెలంగాణ సాంస్కృతిక జీవనానికి ప్రతీక బతుకమ్మ

**-మొదటిపేజీ తరువాయి:**ఆదివారం నుండి ప్రారంభమవుతున్న ఎంగిలి పూల బతుకమ్మ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు కెసిఆర్ శుభాకాంక్షలు తెలిపారు. పూలను దేవతగా కొలిచే బతుకమ్మ పండుగ, ప్రపంచ సంస్కృతీ సాంప్రదాయాల్లో తెలంగాణ ప్రత్యేకతను చాటు-తున్నదనీ అన్నారు. ఎంగిలి పూలతో ప్రారంభమై సద్దులతో ముగిసే తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగ, పల్లెలు పట్టణాల్లో.. మహిళలు పిల్లా పాపలతో ప్రత్యేక సాంస్కృతిక సందడి నెలకొంటు-ందని పేర్కొన్నారు. సబ్బండ వర్గాల భాగస్వామ్యంతో, నాటి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో, తెలంగాణ అస్తిత్వ ఆకాంక్షలకు బతుకమ్మ ప్రధాన సాంస్కృతిక వేదికగా నిలిచిందని గుర్తు చేసుకున్నారు. నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం బతుకమ్మను రాష్ట్ర పండుగగా ప్రకటించిందని, తెలంగాణ మహిళల ప్రత్యేక పండుగగా గుర్తించి కానుకగా బతుకమ్మ చీరలు అందజేసామని అన్నారు. కష్టాల నుంచి రక్షించి రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, ప్రకృతి మాత బతుకమ్మను కెసిఆర్ ప్రార్థించారు.

# 23 న మేడారంకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**-మొదటిపేజీ తరువాయి:** ఈ నెల 23 న మేడారంకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెళ్లనున్నారు. అభివృద్ధిపై క్షేత్రస్థాయిలో సందర్శించి సమ్మక్క సారలమ్మ పూజారులను సిఎం సంప్రదించనున్నారు. శనివారం మేడారం అభివృద్ధి ప్రణాళికపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. పూజారుల సూచనల మేరకు వారి ఆమోదంతో అభివృద్ధిపై డిజైన్లను ముఖ్యమంత్రి విడుదల చేస్తారు. మేడారం జాతర పనులకు సంబంధించి టెక్నికల్ కమిటీని ఏర్పాటు చేయాలని సిఎం అధికారులను ఆదేశించారు. పూజారులు కోరిన విధంగా ప్రస్తుతం ఉన్న ఆలయ ఆవరణను మరింత విస్తరించాలని ప్రభుత్వం ఆశిస్తోంది. గద్దెలను యథాతథంగా ఉంచి సంప్రదాయాలను తూచా తప్పకుండా గౌరవించాలని సిఎం రేవంత్‌రెడ్డిఆదేశించారు. గిరిజన సంప్రదాయం ఉట్టిపడేలా స్వాగత తోరణం డిజైన్లు ఉండాలని, ఆలయం పరిసర ప్రాంతాల్లో ఆ ప్రాంత సంప్రదాయ వృక్షాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు.23న సీఎంతో పాటు మేడారం కు మంత్రులు, గిరిజన ఎంపీలు, ఎంఎల్సీలు, ఎమ్మెల్యేలు, సంబంధిత అధికారులు వెళ్లనున్నారు. మేడారం జాతర పనులపై 23 న మేడారంలో సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించనున్నారు. ఇప్పటికే స్పెషల్ పార్టీ పోలీసులు, గ్రేహౌండ్స్ దళాలు దట్టమైన అటవీ ప్రాంతం జల్లెడ పడుతుండగా, జిల్లా పోలీస్ యంత్రాంగం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. ఈ నెల 16 న ముఖ్యమంత్రి మేడారంలో పర్యటించాల్సి ఉండగా అనివార్య కారణాలవల్ల సీఎం పర్యటన వాయిదా వేశారు. జాతర సమయం సమీపిస్తుండడంతో దాదాపు రూ. 150 కోట్లతో చేపట్టనున్న పనులను 100 రోజులలో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు త్వరితగతిన పనులు చేపట్టిన పక్షంలో పనులు నాణ్యతతో పూర్తయ్యే అవకాశం ఉందని భావించి ముఖ్యమంత్రి పర్యటన ఖరారు చేసినట్లు సమాచారం.

## కాంగ్రెస్‌లోకి వెళ్లే ఆలోచన లేదు

**-మొదటిపేజీ తరువాయి:** ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడుతూ..ప్రభుత్వం వెళ్లకుంటే జాగృతి తరపున సుప్రీంకోర్టును ఆశ్రయిస్తానని, మహారాష్ట్ర ఇప్పటికే స్పందించి కోర్టును ఆశ్రయిస్తామని ప్రకటించిందని తెలియజేశారు. ఆల్మట్టి ఎత్తు పెంచితే కృష్ణాలో క్రికెట్ ఆడుకోవడం తప్ప ఏమీ ఉండదని రేవంత్ ప్రభుత్వానికి చురకలంటించారు. పదేళ్లలో ఆర్డిఎస్ తుమ్మిళ్ల, పాలమూరు- రంగారెడ్డి పూర్తి చేసుకోలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. సిఎం రేవంత్ రెడ్డి కూడా కృష్ణా -ట్రిబ్యునల్ విచారణకు వెళ్లాలని సూచించారు. బిఆర్ఎస్ పార్టీ, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు, సంతోష్ సోషల్ మీడియా తన పైనే దాడి చేస్తున్నాయని, సోషల్ మీడియాలో తనపై దాడిని ప్రజలు గమనిస్తున్నారని కవిత పేర్కొన్నారు. బిసి రిజర్వేషన్లపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోకపోతే నిరసనలు తెలుపుతామని, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశానని..ఆమోదించాలని ఛైర్మన్ ను కోరానని చెప్పారు. ఫోన్ ద్వారా కూడా తన రాజీనామాను తెలియచేశానని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఎన్ని పార్టీలు ఉంటే అంత మంచిదని, ప్రజాస్వామ్యంలో కొత్త పార్టీలు వస్తే స్వాగతిస్తామని చెప్పారు. తనతండ్రి పార్టీ పెట్టేప్పుడు కూడా అనేకందిని సంప్రదించారని, తానూ అదే చేస్తున్నానని అన్నారు. తండ్రి పార్టీ నుంచి బహిష్కరణకు గురైన కూతురిని తానేనని అన్నారు. ఆదివారం చింతమడకలో జరిగే బతుకమ్మ వేడుకల్లో పాల్గొంటానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ లోకి వెళ్లాలన్న ఆలోచన తనకు లేదని, కాంగ్రెస్ పెద్దలు ఎవరూ నన్ను తనను సంప్రదించలేదని అన్నారు. సిఎంరేవంత్ రెడ్డి ఎందుకలా అంటున్నారో తెలియదని.. భయపడుతున్నా రేమో? నని ఎద్దేవా చేశారు. నిజానికి వెళితేగిలితే రేవంత్ బయటకు వెళతారేమోనని అన్నారు. కాళేశ్వరం అంశంలో తప్ప మాజీ మంత్రి హరీష్ రావుపై తనకు వేరే కోపం లేదని, ఇరిగేషన్ పై 2016 లోనే బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసింట్ కెటిఆర్ కు సూచించానని అన్నారు. నేరుగా సిఎంకే ఫైళ్లు వెళ్తున్నాయని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసింట్ కెటిఆర్ కు చెప్పానని తెలిపారు. కిందిస్థాయి కమిటి పరిశీలన, ఆమోదం లేకుండానే సిఎంకు ఫైళ్లు వెళ్లాయని, జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ నివేదిక చూస్తే అవన్నీ అర్థమవుతాయని అన్నారు. రాజకీయాల్లోఎవరూ స్పేస్ ఇవ్వరు.. తొక్కుకుంటూ వెళ్లాల్సిందేనని కవిత హెచ్చరించారు.

# భారతీయుల నెత్తిన ట్రంప్ మరో పిడుగు

**-మొదటిపేజీ తరువాయి:** ఈ ఉత్తర్వు ప్రకారం ఇకపై అమెరికా వేదికగా పని చేస్తున్న కంపెనీలు విదేశీ నిపుణులను నియమించుకోవాలంటే ఇకపై ఏడాదికి లక్ష డాలర్లు చెల్లించాల్సిఉంటుంది. అమెరికాలో హెచ్1బీ వీసాపై పని చేస్తున్న విదేశీ ఉద్యోగుల్లో దాదాపు 71 శాతం మంది భారతీయులే ఉంటారు. చైనీయులు 11.7 శాతం మంది ఉంటారు. అత్యంత నైపుణ్యం కలిగిన విదేశీ నిపుణులను నియమించుకునే వీలు కల్పిస్తూ 1990లో హెచ్1బీ వీసాను తీసుకొచ్చారు. ఈ వీసాను ఉపయోగించుకుని ఎంతోమంది విదేశీ నిపుణులు అమెరికాలోకి ప్రవేశించారు. హెచ్1బీ వీసాదారులకు లాటరీ విధానం ఉంది. ఈ వీసా కోసం దరఖాస్తు చేసేందుకు ముందుగా సాధారణ ఛార్జీలు చెల్లించాలి. లాటరీలో ఎంపికైతే అదనపు ఛార్జీలు చెల్లించాలి. ఏడాదికి 85 వేల వీసాలను అమెరికా లాటరీ విధానం ద్వారా జారీ చేస్తుంది. సాధారణంగా కంపెనీలే ఉద్యోగుల హెచ్1బీ వీసా ఛార్జీలను చెల్లిస్తుంటాయి. అయితే ప్రస్తుతం ఆ ఫీజును భారీగా పెంచేయడంతో కంపెనీలు పెను భారాన్ని ఎదుర్కోక తప్పదు. అమెరికాలో ఉద్యోగం చేద్దామని కలలు కంటున్న భారతీయులకు నిజంగానే ఇది పిడుగులాంటి వార్త. దీంతో కొత్త హెచ్1బీ వీసా విధానం భారత్‌తో పాటు-, చైనాపై తీవ్ర ప్రభావం చూపనుంది. ప్రతి హెచ్-1బీ వీసాపై ఏటా లక్ష డాలర్లు రుసుం విధించినట్లు- యూఎస్ కామర్స్ సెక్రటరీ హోవార్డ్ లుట్నిక్ ప్రకటనలో పేర్కొన్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే అన్ని పెద్ద కంపెనీలకు వివరించినట్లు- తెలిపారు. మీరు ఎవరికైనా శిక్షణ ఇవ్వదలుచుకుంటే ఇటీవల మన దేశంలోని గొప్ప యూనివర్సిటీల నుంచి పట్టభద్రులైన మన వారికి ఇవ్వండి. అమెరికన్లకు ట్రైనింగ్ ఇవ్వండి. మన ఉద్యోగాలను కొల్లగొడుతున్న వారిని ఇతర దేశాల నుంచి తీసుకురావడం ఆపండని లుట్నిక్ మీడియా సమావేశంలో పేర్కొన్నారు. ఈ నిర్ణయానికి టెక్నాలజీ రంగం మద్దతు ఇస్తుందని ట్రంప్ పేర్కొన్నారు. ఈ నిర్ణయంతో వారు చాలా సంతోషిస్తారని తెలిపారు. ట్రంప్ నిర్ణయంపై దిగ్గజ టెక్ కంపెనీలు అయిన యాపిల్, గూగుల్, మెటా ఇంతవరకు స్పందించలేదు. 1990లో అత్యంత నైపుణ్యం కలిగిన విదేశీ నిపుణుల కోసం హెచ్-1బీ వీసా తీసుకొచ్చారు. హెచ్-1 బి వీసాలను మూడు నుంచి ఆరేళ్ల మధ్య కాలానికి మంజూరు చేస్తారు. దీంతో ఈ వీసాను ఉపయోగించుకొని ఎంతో మంది విదేశీ నిపుణులు అమెరికాలోకి ప్రవేశించి ఉన్నతోద్యోగాల్లో స్థిరపడ్డారు.

## విదేశాలపై ఆధారపడడమే పెద్ద తప్పు

ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. 'మనమంతా కలిసి ఆ శత్రువును జయించాల్సిన అవసరం ఉంది. విదేశాలపై మనం ఎంతగా ఆధారపడితే మన దేశం అంతలా విఫలం అవుతుంది. మనమంతా కలిసి భారత్‌ను ప్రపంచంలోనే బలమైన ఆర్థిక వ్యవస్థలా మార్చాలి. ఇతరులతో కలిసి నడుద్దాం కానీ, ఆత్మాభిమానంతో బతుకుదాం. 140 కోట్ల మంది భవిష్యత్తును ఇతర దేశాల మీద వదిలేయబోం అని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ శనివారం గుజరాత్‌లో పర్యటించారు. ఈసందర్భంగా అక్కడ నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. మనకు ప్రధాన శత్రువులు ఎవరూ లేరని, కానీ.. విదేశాలపై ఆధారపడటమే మన ప్రధాన శత్రువు అని వ్యాఖ్యానించారు. హెచ్-1బీ వీసాల దరఖాస్తు రుసుమును అమెరికా లక్ష డాలర్లకు పెంచుతున్నట్లు- ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో మోదీ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించు కున్నాయి. నేడు భారత్ విశ్వబంధు స్ఫూర్తితో ముందుకుసాగుతోంది. ప్రపంచంలో మనకు ప్రధాన శత్రువులు ఎవరూ లేరు. మన అతిపెద్ద శత్రువు ఇతరదేశాలపై ఆధారపడటమే. దీన్ని మనం ఓడించాలి. విదేశాలపై ఎక్కువగా ఆధారపడితే.. దేశ అభివృద్ధి విఫలమవుతుంది. ప్రపంచ శాంతి, స్థిరత్వం, శ్రేయస్సు కోసం అత్యధిక జనాభా కలిగిన దేశం ఆత్మనిర్భర్‌గా మారాలి. ఇతరులపై ఆధారపడితే మన ఆత్మగౌరవం దెబ్బతింటుంది. భారతదేశ అభివృద్ధిని, భావితరాలను పణంగా పెట్టలేం' అని మోదీ పేర్కొన్నారు. ఈసందర్భంగా దేశం భరించాల్సిన నష్టాల్లో షిప్పింగ్ రంగం ఒకటని మోదీ పేర్కొన్నారు. 50 ఏళ్ల క్రితం మన దేశంలో తయారుచేసిన నౌకలనే మనం ఉపయోగించుకొనేవాళ్లమన్నారు. కానీ, కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన తరువాత ఆ రంగం పూర్తిగా నాశనమైందని ఆరోపించారు. వారి ప్రభుత్వ హయాంలో స్వదేశం లో నౌకల తయారీపై దృష్టిపెట్టకుండా విదేశీ నౌకలకు అద్దెలు చెల్లించేందుకే ప్రాధాన్యం ఇచ్చారని విమర్శించారు. అందువల్లే ఇప్పటికీ మన వాణిజ్యంలో 90 శాతం విదేశీ నౌకల పైనే ఆధారపడుతున్నా మన్నారు. ఇందుకుగాను మనం ఏటా రూ.6 లక్షల కోట్లు చెల్లిస్తున్నామని వెల్లడించారు. ఇది దేశ రక్షణ బడ్జెట్ కంటే ఎక్కువన్నారు. దీనికి ముందు భావ్‌నగర్‌లో రూ.34,200 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులను మోదీ ప్రారంభించారు.

# మండల బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు





**-చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ సతీష్**
**-డిసిపియు సోషల్ వర్కర్ రవికాంత్**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- సెప్టెంబర్ 20 :-

ఇచ్చోడ మండల కేంద్రంలో స్థానిక ఎంపీడీవో ఆఫీసులో మండల బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ బాలల పరిరక్షణ కమిటీ చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ సతీష్ డిసిపియు సోషల్ వర్కర్ రవికాంత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది ఈ బాలల పరిరక్షణ కమిటీకి అంగన్వాడీ సూపర్వైజర్ కన్వీనర్ గా ఉంటూ మండల అధికారులు అయినటువంటి తాసిల్దార్ ఎంపీడీవో ఎంఈఓ ఏపీఓ ఏపీఎం మండల సమాఖ్య ప్రెసిడెంట్ ఎన్జీవో సభ్యులు కిషోర్ బాలికలు కమిటీ సభ్యులుగా ఉంటారు ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ సతీష్ మాట్లాడుతూ పిల్లలందరూ వారి హక్కులను యధావిధిగా పొందేలా చూడాలని గ్రామంలోని బాలల పరిరక్షణ కమిటీ తప్పనిసరిగా ప్రతి నెల సమావేశం ఏర్పాటు చేసి గ్రామాల్లో ఉన్న పిల్లలందరూ వారి హక్కులని పొందే విధంగా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆనంద్ మాట్లాడుతూ గ్రామంలో బాల కార్మికులు బాల్యవివాహాలు జరగకుండా చూడాలని గ్రామం లోని ప్రతి బాల బాలికలందరూ పాఠశాలలో తప్పనిసరిగా చదువుకునే విధంగా చూడాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ పిహెచ్ఎన్ పంచాయతీ సెక్రటరీలు అదే విధంగా ఇతర మండల అధికారులు పాల్గొన్నారు.

# సమన్వయంతో పనిచేసి అటవీ సంపద సంరక్షించాలి

**-జిల్లా అటవీ సంరక్షణ కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లాకలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 20 ( తెలంగాణ పత్రిక )




జిల్లాలోని రెవెన్యూ, పోలీసు, అటవీ శాఖ అధికారులు సమన్వయంతో పని చేస్తూ అటవీ సంపదను సంరక్షించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన జిల్లా అటవీ సంరక్షణ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , అదనపు కలెక్టర్ డి.వేణు, డీసీపీ కరుణాకర్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలో అటవీ నరికివేత జరగడానికి ఎట్టి పరిస్థితుల్లో అనుమతించడానికి వీలు లేదని, అటవి నరికివేతకు పాల్పడే వారి పట్ల అత్యంత కఠినంగా వ్యవహరిస్తూ క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఎక్కడ కొత్త అటవీ ఆక్రమణలు అనుమతించవద్దన్నారు. ఈ సందర్భంగా జిల్లా అటవీ అధికారి శివయ్య ఆటవి యొక్క స్థితిగతులపై ప్రొజెక్టర్ ద్వారా అధికారులకు వివరించారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్, ఏసీపి లు కృష్ణ, రమేష్, అటవీ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

**-ఐసీడిఎస్ సూపర్ వైజర్ కవితారాణి**

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 20



గర్భిణీలు,బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని స్త్రీ,శిశు సంక్షేమ శాఖ సూపర్ వైజర్ కే. కవితా రాణి సూచించారు.జాతీయ పోషణ మాసం సందర్భంగా జగిత్యాల పట్టణంలోని చిలుకవాడ అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలు, బాలింతలు,చిన్నారులతో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ కవిత రాణి మాట్లాడుతూ రోజువారీ ఆహారంలో ఆకుకూరలు, కూరగాయలు,సీజనల్ పండ్లు తీసుకోవాలన్నారు.ప్రతి రోజు భోజనంలో ఒక పూట చిరు ధాన్యాలతో కూడిన భోజనం ఉండేలా చూసుకోవాలని పేర్కొన్నారు.అభా కార్డు,అపార్ కార్డు జనరేట్ చేసి వాటి ప్రాముఖ్యత గురించి కవితరాణి వివరించారు.ఏఎన్ఎం మాదేశి శిరీషా మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వల్ల వ్యాధులు రాకుండా నివారించవచ్చాన్నారు. రక్త హీనత వల్ల జరిగే నష్టాల గురించి ఆమే వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సావిత్రి, ఆశ కార్యకర్త లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు అధికారులు, సిబ్బంది ఆయుధాలపై పరిజ్ఞానం పెంచుకోవాలి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**-ఆయుధాల నైపుణ్యాన్ని పరీక్షించుకున్న జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది.:**
**-క్రమశిక్షణతో విధులు నిర్వర్తించి వనపర్తి జిల్లా పోలీసుకు మంచి పేరు తేవాలి**
**-జిల్లాలో ఉన్న పోలీసు అధికారులకు, సిబ్బందికి వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్**

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20:



జిల్లా పోలీసు అధికారులు సిబ్బందికి జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం ఎర్రవల్లి 10వ పట్టాలియన్ ఫైరింగ్ రేంజ్ లో ఈ ఏడాది ఫైరింగ్ ప్రాక్టీసు 3 రోజులు నిర్వహించారు. ఈ ఫైరింగ్ ప్రాక్టీసులో పోలీసులు వారి విధుల్లో వినియోగించే ఆయుధాలతో ఫైరింగ్ ప్రాక్టీసులో చేయించారు. ఒక్కొక్కరికి పది రౌండ్లు చేసే అవకాశం కల్పించారు. ఈ కార్యక్రమంలో స్వయంగా పాల్గొని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ వనపర్తి జిల్లా సాయిదలాల అదనపు ఎస్పీ జిల్లా పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి ఫైరింగ్ చేసి ఆయుధ నైపుణ్యాన్ని పరీక్షించుకున్నారు. జిల్లా ఎస్పీ ఫైరింగ్ ప్రాక్టీసులో ఉత్తమ ప్రతిభ కనబర్చారు. అదే విధంగా ఫైరింగ్ లో ప్రతిభను కనబర్చిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని పోలీసు అధికారులు, సిబ్బంది, విధినిర్వహణలో వినియోగించే ఆయుధాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆయుధాలను క్రమం తప్పకుండా శు భ్రపరచుకోవాలని ఆదేశించారు. సమయం దొరికినప్పుడు సిబ్బంది, అధికారులు వ్యాయామం చేయడం అనేది చాలా ముఖ్యం అని, మంచి శక్తి సామర్థ్యాలతో ఎలాంటి అనారోగ్యానికి గురికాకుండా విదులు నిర్వహించాలి. చెడు అలవాట్లకు లోను కాకూడదు అన్నారు. పోలీసులు మంచిజీవన విధానాన్ని అవలంబించాలన్నారు. క్రమశిక్షణతో డ్యూటీలను నిర్వర్తించాలని వనపర్తి జిల్లాకు, తెలంగాణ పోలీసుశాఖకి మంచిపేరు తీసుకురావాలన్నారు. ఏదైనా వ్యక్తి గత సమస్యలు ఉన్న, డ్యూటీల వద్ద సమస్య ఉన్న, ఆరోగ్య సమస్య ఉన్న ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావలన్నారు. చెడు వ్యసనాలకు, చెడు స్నేహాలకు అలవాటుపడి, విధులలో నిర్లక్ష్యంతో, పోలీసుశాఖ ప్రతిష్టకి భంగం కలిగించే విధంగా ప్రవర్తించరాదని. రెగ్యులర్ గా హెల్త్ చెక్ అప్ చేయించుకోవాలన్నారు. వ్యాయామాన్ని నిత్య జీవితంలోనూ భాగం చేసుకోవాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, రిజర్వు సబ్ ఇన్స్పెక్టర్లు, వినోద్, జిల్లాలోని ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మిగులు వినాయకుల విగ్రహాల నిమర్జనం పై భారతీయ జనతా పార్టీ బోధన్ సబ్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేత

తెలంగాణ దినపత్రిక: సెప్టెంబర్ 20.




బోధన్ పట్టణంలోని ఆచన్ పల్లి ఆటోనగర్ వద్ద రెండు సం.రాల క్రితం వ్యాపారస్తులు షెడ్డు వేసి అందులో వినాయక విగ్రహాలను తయారుచేసి అమ్మడం జరిగింది , గత సం. నుండి మిగులు వినాయకుల విగ్రహాలను అలాగే వృధాగా వదిలేసి వెళ్ళిపోయారు,ఈ రోజు భారతీయ జనతా పార్టీ బోధన్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆ ప్రదేశాన్ని సందర్శించి వినాయకుల విగ్రహాలను పరిశీలించడం జరిగింది, అనంతరం బోధన్ సబ్ కలెక్టర్ గారికి ఆ వినాయకుల విగ్రహాలను నిమర్జనం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా బిజెపి బోధన్ పట్టణ అధ్యక్షులు పసులోటి గోపీ కిషన్ మాట్లాడుతూ ఆటో నగర్ వద్ద ఏర్పాటు చేసిన షెడ్డులో రెండు సం. రాలుగా మిగిలిపోయి ఉన్న వినాయకుల విగ్రహాలు శిధిలావస్థకు చేరుకుని చాలా దీనస్థితిలో ఉండి, హిందువుల మనోభావాలు దెబ్బతినే విధంగా ఉన్నాయి అన్నారు, వెంటనే ఆ విగ్రహాలను నిమర్జనం చేసే ఏర్పాట్లు చేయాలని,ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా స్థానిక అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు,ఈ కార్యక్రమంలో బిజెపి బోధన్ పట్టణ ప్రధాన కార్యదర్శులు అరవింద్, పవన్ కుమార్, సీనియర్ నాయకులు గొడుగు ధర్మపురి, కందికట్ల వాసు, గాదె సందీప్, గుంత గంగాధర్, BJYM పట్టణ అధ్యక్షులు గౌతం గౌడ్,నాయకులు సాగర్ ,విజయ్, అనిల్, లింగం,దీపక్, పడాల శ్రీను, కిరణ్ , కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్యాయత్నం చేసుకున్న యువతిని కాపాడిన లేక్ పోలీసులు




కరీంనగర్ టౌన్,సెప్టెంబర్20(తెలంగాణ పత్రిక)

కరీంనగర్ లోయర్ మానేరు డ్యామ్ వద్ద ఆత్మహత్యకు ప్రయత్నించిన ఒక యువతిని శుక్రవారం కరీంనగర్ లేక్ పోలీసులు సమయస్ఫూర్తితో కాపాడారు. పెద్దపల్లి జిల్లా, సుల్తానాబాద్ మండలం, కాట్నపల్లికి చెందిన వీరగోని అఖిల (23) కుటుంబ సమస్యల కారణంగా తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకోవడానికి డ్యామ్ వద్దకు వచ్చింది.ఈ విషయాన్ని గమనించిన లేక్ ఔట్ పోస్ట్ లో విధులు నిర్వహిస్తున్న హెూంగార్డు శ్రీనివాస్ వెంటనే అప్రమత్తమై ఆమెను ఆత్మహత్య ప్రయత్నం నుంచి విరమింపజేసి, సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. అనంతరం, ఆమెను లేక్ పోలీస్ ఔట్ పోస్ట్ కు తీసుకువచ్చి, ఆమెకు ధైర్యం చెప్పి, కౌన్సిలింగ్ ఇచ్చారు. వన్ టౌన్ బ్లూ కోల్ట్స్ పోలీసులకు సురక్షితంగా అప్పగించగా ఆమెను వారు ఆమె తండ్రి వీరగోని నర్సయ్యకు అప్పగించారు.సమయానికి స్పందించి ప్రాణాలు కాపాడిన హెూంగార్డు శ్రీనివాస్ ధైర్యసాహసాలను పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ అభినందించారు.

## ఓరుగల్లు ఇలవేల్పు భద్రకాళి అమ్మవారి దర్శనం

తెలంగాణ పత్రిక హనుమకొండ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 20



వరంగల్ శ్రీ భద్రకాళి దేవస్థానంలో శనివారం ఆలయ అర్చకులు ఉదయాన్నే భద్రకాళి అమ్మవారికి ప్రత్యేక అలంకారాలు చేశారు. ప్రాతఃకాల విశేష పూజలు,అమ్మవారు దర్శనమించారు. అనంతరం అమ్మవారికి విశేష పూజలు చేసి హారతి ఇచ్చారూ . భక్తులు ఉదయం నుంచి ఆలయం చేరుకొని అమ్మవారిని దర్శించుకుని అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరిస్తున్నారు. దేవస్థాన అర్చకులు తదితరులు ఉన్నారు.

## పలు కాలనీల్లో అభివృద్ధి పనుల పరిశీలన చేసిన కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్



పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 20 తెలంగాణ పత్రిక

పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా జరుగుతున్న అభివృద్ధి పనులను సమీక్షించారు.జెపి కాలనీలో ఇటీవల ఏర్పాటు చేసిన కొత్త విద్యుత్ స్తంభాలను విద్యుత్ శాఖ అధికారులతో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో DE భాస్కరరావు, AE జగదీష్, ఎలక్ట్రికల్ సిబ్బంది పాల్గొన్నారు. తరువాత శిశు మందిర్ కాలనీలో నిర్మాణంలో ఉన్న సిసి రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, సకాలంలో పనులు పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌కు ఆదేశించారు.

## 15 నుంచి కేయూ సెమిస్టర్ పరీక్షలు




తెలంగాణ పత్రిక హనుమకొండ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 20

కేయూ పరిధిలోని నాన్ సీబీఎస్ మొదటి ఏడాది సప్లమెంటరీ పరీక్షలను అక్టోబర్ 15 నుంచి నిర్వహిస్తామని కేయూ పరీక్షల నియంత్రణాధికారులు ప్రకటించారు. అక్టోబర్ 15,16,17 తేదీల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్షలు జరుగుతాయని వెల్లడించారు. ఇతర వివరాల కోసం కేయూ వెబ్సైట్ లో చూడాలని కోరారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



# లిహనుమకొండ జిల్లా కలెక్టరేట్లోలో లైంగీక వేధింపులు

తెలంగాణ పత్రిక హనుమకొండ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 20



హనుమకొండ కలెక్టరేట్లోలో ని ఓ సెక్షన్ లో విధులు నిర్వహిస్తున్న మహిళ ఉద్యోగినిని అదే సెక్షన్ లో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ తన క్యాబిన్ లోకి పిలిచి అసభ్యకరంగా వ్యవహరిచాడని ఆరోపిస్తుంది బాధిత మహిళ కలెక్టర్ స్నేహ శబరీష్ కు ఫిర్యాదు చేయడం జిల్లా వ్యాప్తంగా కలకలం సృష్టించింది కాగా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన విషయం ఆలస్యంగా వెలుగు చూసింది ఫిర్యాదు అందుకున్న కలెక్టర్ తక్షణమే బదిలీ చేశారంట.

# తెలంగాణ పోలీస్వరంగల్ సోషల్ మీడియాలో అపరిచిత స్నేహాలపై జాగ్రత్త

తెలంగాణ పత్రిక హనుమకొండ స్టాఫ్ రిపోర్ట్ సెప్టెంబర్ 20

సోషల్ మీడియా వేదికల్లో అపరిచిత వ్యక్తులతో స్నేహం చేసేటప్పుడు అపరమత్తంగా ఉండాలని ప్రజలకు వరంగల్ పోలీసులు సూచించారు ప్రొఫైల్ ఫోటోలు లేదా తీయ్యని మాటలు నమ్మి మోసపోవద్దుని హెచ్చరించారు తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫ్రెండ్స్ రిక్వెస్ట్ లను అంగీకరించవద్దని వ్యక్తిగత వివరాలను ఎవరికి చెప్పవద్దని సూచించారు అలాగే మీ ఖాతాలో వ్యక్తిగత సమాచారాన్ని పోస్టు చేయవద్దని కోరారు.

# మాజీ మంత్రి జీవన్ రెడ్డికి దేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ ఆహ్వానం



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 20

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ కి భ్రమరాంబికా దేవిసేవా సమితి జగిత్యాల పట్టణం పుల్లూరి నారాయణ దాసు ఆశ్రమం లో ఏర్పాటు చేయనున్న భ్రమరాంబికా దేవి సేవా సమితి ఆధ్వర్యంలో ద్వితీయ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు ఆహ్వాన పత్రికను మాజీ మంత్రి జీవన్ రెడ్డికి భ్రమరాంబికా దేవి సేవ సమితి సభ్యులు అందజేశారు.

# పరామర్శించిన బి.ఆర్.ఎస్. మాజీ ఎమ్మెల్యే దాసరి

పెద్దపల్లి,ఆర్సి సెప్టెంబర్ 20 (తెలంగాణ పత్రిక)



పెద్దపల్లి పట్టణానికి చెందిన బి. ఆర్.ఎస్.నాయకులు పూదరి చందు( అడ్వకేట్ )తండ్రి జగన్ హైదరాబాదులోని యశోద హాస్పిటల్ హార్ట్ సర్జరీ కాగా వారి నివాసానికి వెళ్లి పరామర్శించిన దాసరి మనోహర్ రెడ్డి వారి వెంట మాజీ కౌన్సిలర్ పూదరి చంద్రశేఖర్,బి.ఆర్.ఎస్. నాయకులు శ్రీనివాస్ ఉన్నారు.

# రేపటి నుంచి దసరా మరియు బతుకమ్మ సెలవులు

తెలంగాణ పత్రిక హనుమకొండ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 20



TG: గురుకులాలతో పాటు ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లకు దసరా సెలవులు రేపటి నుంచి ప్రారంభం కానున్నాయి అక్టోబర్ 3 వరకు సెలవులు ఉండనున్నాయి. అటు జూనియర్ కాలేజీలకు ఈనెల 28 నుంచి అక్టోబర్ 6 వరకు హాలిడేస్ ప్రకటించారు. మరోవైపు గురుకుల సొసైటీ పరిధిలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కాలేజీలకు మాత్రం వారం రోజులు ఆలస్యంగా సెలవులు ఇచ్చారని, వాటికి కూడా రేపటి నుంచే సెలవులు ఇవ్వాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి.

# ఆసరా చేయూత పెన్షన్స్ పెంపుదల అమలు కొరకై విన్నపం

పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 20 ( తెలంగాణ పత్రిక)



పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని పోత్కపల్లి గ్రామంలో పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆసరా చేయుట పెన్షన్లు పెంచి అమలు చేయాలని నిరసన వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని 2000 ఉన్న ఆసరా పెన్షన్ 4000 రూపాయలు వికలాంగుల పెన్షన్ 4000 ఉన్న పెన్షన్ 6000 రూపాయలు,అలాగే డయాలసిస్, కండరాల క్షీణత వ్యాధిగ్రస్తులకు, 15వేల రూపా పెంచి ఇవ్వాలని, అలాగే కొత్తగా దరఖాస్తు చేసుకున్నా అర్హులు అయినవారికి, మంజూరు చేసి, మాట నిలబెట్టుకోవాలని, పెన్షన్ దారుల పక్షాన, ఎం.ఆర్.పి.ఎస్, వి హెచ్ పి ఎస్, సి పి హెచ్ పి ఎస్, ఎం ఎస్ పి, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో, ఎమ్మార్వో లకు, కార్యదర్శులకు వినతి పత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో ఎం.ఆర్.ఇ.ఎస్, విలేజ్ ప్రెసిడెంట్, ఇంచార్జ్ అంబాల పోతాలు, కో యించార్జ్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నే నాణ్యమైన విద్య. కష్టానికి తగ్గ ప్రతిఫలం

-మెడిసిన్ లో సీటు సాధించిన సుల్తానాబాద్ విద్యార్థిని

పెద్దపల్లి, ఆర్సీ సెప్టెంబర్ 20 ( తెలంగాణ పత్రిక )

కష్టపడి చదివి ఒక అమ్మాయి ఎంబీబీఎస్ సీటు సంపాదించుకుంది. పెద్దపల్లి, జిల్లా సుల్తానాబాద్ లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో 2022-2023 లో పదవ తరగతి చదివిన మేరుగు స్వామి - సంతోషాలకు ముగ్గురు అమ్మాయిలు. రెండవ అమ్మాయి అయినా మేరుగు అక్షయ కృషి పట్టుదల ఉంటే దేన్నైనా సాధించొచ్చు అని నిరూపించింది నీట్ లో 2364 మెరిట్ ర్యాంక్ సాధించి నర్సంపేట లోని గవర్నమెంట్ మెడికల్ కాలేజీ లో సీటు సాధించింది. నాన్న రైస్ మిల్లులో ఆపరేటర్ గా పనిచేస్తుండగా తల్లి గృహిణి. అమ్మ నాన్న ఆశయాలకు అనుగుణంగా కష్టపడి అక్షయ చదివి యంబిబిఎస్ లో నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు సాధించడం పట్ల యం ఈ ఓ స్కూల్ హెడమాస్టర్, టీచర్ లు అక్షయను



అభినందించారు. మొట్టమొదటి గా ప్రభుత్వ మెడికల్ సీటు సాధించిన విద్యార్థి గా పేరు తేవడం గర్వ కారణంగా చెప్పుకోవచ్చు అని పెద్దలు అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థి తల్లి దండ్రులు, పలువురు రాజకీయ నాయకులు, గ్రామ కాలనీ వాసులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు

అక్షయ తండ్రి స్వామి మాట్లాడుతూ

కష్టపడి చదివి మా కల నేరవిరచ్చిందని మాకు చాలా సంతోషం గా ఉందని అన్నాడు. అలాగే అదే పాఠశాల లో ఇంగ్లీష్ టీచర్ గా పనిచేస్తున్న మగ్గిడి విజయరావు సార్ అక్షయ విజయం పట్ల ఆనందించి తన విద్యార్థిని అక్షయ ఎంబిబిఎస్ పూర్తి అయ్యేవరకు ఫీజు అంతా తానే చెల్లిస్థానని, స్వచ్ఛందంగా అమ్మాయి ని ఎం బి బి ఎస్ చదివించడానికి ముందుకు వచ్చి మాకు అండగా నిలిచాడని ఉపాధ్యాయులు విజయరావు కు మా కుటుంబం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

# తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను ఆదుకోవాలి

-ఉద్యమకారులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

-జిల్లా కార్యదర్శి ఇరుసడ్ల సదానందం

ఆత్మకూరు సెప్టెంబరు 20, (తెలంగాణ పత్రిక):

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం హనుమకొండ జిల్లా కార్యదర్శి ఇర్సడ్ల సదానందం డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులు , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారుల హామీల డిమాండ్ సాధనకై పోరాడుతామని పేర్కొన్నారు. 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన మెనిపేస్టోలో పెట్టిన దాన్ని ప్రెస్ మీట్ లో ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం , నెలకు రూపాయలు 25 వేల పెన్షన్ హామీ ఇచ్చింది ప్రస్తుతం



అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఎన్నికల హామీలను విశ్వసించడమే కాకుండా తెలంగాణ ఉద్యమకారులకు యోగక్షేమాలను పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వల్ల ఉద్యమకారులో తీవ్రమైన అసంతృప్తి నెలకొని ఉంది ఈ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వానికి తెలియజేయడం కోసం తెలంగాణ ఉద్యమకారుల పోరమ్ ఆధ్వర్యంలో ఇప్పటికే పలు మార్లు మెమోరాండం లు సమర్పించడం జరిగిందని ప్రతి జిల్లాలో నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని. అయినా ప్రభుత్వం నుంచి తగిన స్పందన లేకపోవడంతో ఉద్యమకారులు మరింత బలంగా తమ హక్కుల కోసం పోరాడే నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 21న ఆదివారం బస్సు యాత్రలో భాగంగా 584 మండలాలు తిరుగుటకు నిర్ణయించారు. అందులో భాగంగా బస్సు యాత్రలో తెలంగాణ ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని మన గలాన్ని మన నినాదాన్ని ప్రభుత్వం వరకు తీసుకెళ్లాలని మన హక్కుల కోసం సమైక్యంగా నిలవాలని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంకోసం పోరాడినఉద్యమ కారులందరూ రావాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎండి బాబు మియా (చిరు) జిల్లా నాయకులు రాయరాకుల రవీందర్, తెలంగాణ ఉద్యమకారులు ఆత్మకూరు మాజీ సర్పంచ్ నాగేలు సామెల్, జల్లెల రాజు, జిల్లపెల్లి చిన్న సారయ్య, వంగేటి ప్రభాకర్ లక్కర్సు లింగమూర్తి ,తోట గణపతి, నాగేల్లి స్వామి, జన్నారపు బిక్షపతి పులి చేరి పైడి, పెరుమళ్ళ స్వామి, తనుగుల ప్రభాకర్, తనుగుల సాంబయ్య. తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రపంచ శాంతి దినోత్సవం

-లెక్చరర్ ఉమాశేషారావు వైద్య

కామారెడ్డి ,సెప్టెంబర్ 20,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ప్రపంచంలో మాన వాళి కలిసిజీవించేం దుకు పరస్పర సహ కారం సోదర భావం పెంపొందించుకోవడానికిప్రతిసంవత్సరం సెప్టెంబర్ 21న ప్రపంచశాంతి దినోత్సవంజరుపుకుంటారు ఈదినోత్స వాన్ని1981లోఐక్యరాజ్యసమితి సాధన సభ తీర్మానాన్ని అధికారికంగాగుర్తించింది .శాంతిలేకుండా మానవ జీవనం సుఖసంతోషాలతో ఉండదు యుద్ధాలు తీవ్రవాదం హింస అసమానతలుద్వేషంమనిషిఅభివృద్ధికి ప్రధాన అడ్డం కాదు శాంతి ఉంటే చోట అభ్యాసం సాంకేతికతఆర్థికస్థిరత్వం సాంస్కృతిక విలువలు అభివృద్ధి చెందుతాయి. ఈ దినోత్సవం ద్వారా ప్రపంచ ప్రజలకు శాంతి ప్రాముఖ్యత తెలియజేయడం ఘర్షణలను నివారించడంలోప్రభుత్వాలు సంస్థలువ్యక్తులు భాగస్వాములు కావాలని ప్రోత్స హించడం ప్రధాన ఉద్దేశం ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయంలో శాంతి గడియారం మోగించడం సాంప్రదాయంగాకొనసాగుతుంది శాంతి సాధన మార్గాలు విద్య ద్వారా సహనాన్ని పెంపొందించడం మతజాతి వర్గ వివక్షలను తగ్గించడం పేదరిక నిర్మూలన సమాన అవకాశాలు కల్పించడం




హింసకు బదులుగా సంభాష ణ చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించడం ప్రపంచ శాంతి దినోత్సవం మనకు ఒక గుర్తు శాంతి అనేది కేవలం యుద్ధం లేకపోవడం మాత్రమే కాదు న్యాయం సమానత్వం గౌరవం మానవ హక్కులు ఉండే స్థితి ప్రతి వ్యక్తి తన కుటుంబం సమాజం దేశంలో శాంతి స్థాపనకు కృషి చేస్తేనే ఏమైనా ప్రపంచశాంతిసాధ్యమవుతుంది. కానీ నేటి ప్రపంచ పరిస్థి తులు ఏ ఒక్క దేశం ఇంకో దేశం పట్ల నమ్మకంగా లేవు దాదాపు మూడో ప్రపంచ యుద్ధ పరిస్థితిలే కనిపిస్తు న్నాయి అమాస్ పై ఇజ్రాయిల్ దాడులు పాలిస్తాన్ దాడులు, అక్రమంగా ఇండియా పై పాకిస్తాన్ దాడులు ప్రతిగా భారత్ ఆపరేషన్స్ హిందూ పేరుతో తిప్పి కొట్టడం ఇది మరో యుద్ధం దారి తీసే పరిస్థితి ఏర్పడినట్టుగా భావించాం చాలా



దేశాలు మానవాళి మనగల కన్నా ముఖ్యం తమఅస్తిత్వప్రయోజ నాల కోసం ఐక్యరాజ్యసమితి నియమాలను కూడా తుంగలో తొక్కుతున్నాయి అగ్ర రాజ్యా లు వర్తమాన దేశాల అంతరం గిక పోరును పరోక్షంగా ప్రోత్స హిస్తూఆయుధాలనుఅమ్ముకుం టూ అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నాయి. ఈరోజు పెరిగిన సాంకేతిక ప్రభావం వల్ల మనిషి విశ్వ మానవుడిగా వర్ధిల్లుతున్నాడు పక్క దేశంలో మనకే జరుగుతే మనకేంటి అనే పరిస్థితి పూర్తిగా పోయింది అది ప్రపంచాన్ని ప్రభావం చేస్తుంది దీర్ఘంగా సాగినఉక్రెయిన్,రష్యా యుద్ధం వల్ల ఆయిల్ ధరల్లో ప్రపంచవ్యాప్తంగా ఇబ్బందులు కలుగుతున్నాయి. కొన్ని తరాలు కోలుకోలేని పరిస్థితి ఏర్పడుతుంది అందువల్ల ప్రపంచ ప్రజలంతా శాంతిని కాపాడి అభివృద్ధి ద్వారా పడితే ప్రపంచ ఒక నిజమైన మానవ కుటుంబంగా నిలుస్తుంది.

# అడేగామా బి గ్రామం లో మెడికల్ హెల్త్ క్యాంప్

-డెంగ్యూ వ్యాధి రావడంతో ఇంటిల్లిపాది వైద్యం పరీక్షలు...

-ఇంటి చుట్టూ పక్క ఇళ్ళలో పెరిమైత్రిన్.. స్ప్రే

- సుజనల్ వ్యాధుల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి....

-పీహెచ్ వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-సెప్టెంబర్ 20 :-

ఇచ్చోడ మండలం లోని స్థానిక పీహెచ్ వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం రోజున అదేగామా బి గ్రామం యందు స్వస్తి నారి సశక్త్ పరివార్ (మెడికల్.. హెల్త్)క్యాంపు నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా అడిగామా,బి గ్రామంలో 1 డెంగ్యూ వ్యాధి రావడం తో వాళ్ళ ఇంట్లో వాళ్లకి ఆరోగ్య పరీక్షలుచేసి ఇంటి చుట్టూ పక్క ఇళ్ళలో పెరిమైత్రిన్ స్ప్రే చేశారు



వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు జలుబు దగ్గు జ్వరములను గుర్తించి మందులు పంపిణీ చేయడం జరిగింది మరియు రక్తపోటు (బీపీ) మధుమేహం(షుగర్) వ్యాధులను గుర్తించి మందులు ఇవ్వడం జరిగింది గర్భిణీ స్త్రీలు సక్రమంగా మందులు వాడాలని చెప్పడం జరిగింది మరియు వర్షాకాల నేపథ్యంలో ఇంటి చుట్టూ నీళ్లు,ట్యాంకులు, కొబ్బరి చిప్పలు పూల కుండీలలో నిల్వ ఉన్న నీటిలలో దోమల లార్వా లను గుర్తించి పారబోశారు అలాగే దోమల ద్వారా వచ్చే వ్యాధులు డెంగ్యూ,మలేరియా



,చికెన్ గునియా, లాంటి సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు మన ఇంటి చుట్టూ పరిసరాలుపరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు ఈ ఆయుష్ డా. అవినాష్ రాథోడ్ బ్రహ్మానందరెడ్డి( సి హెచ్ ఓ ) పవార్ రవీందర్ ( ఎస్ యు ఓ) హరిత (ఎమ్మెలప్పా)రాజుబాయి(పీహెన్) రాథోడ్ కైలాష్, సుభాష్ (హెల్త్ అసిస్టెంట్)వసంత్ సుభాష్ (బ్రీడింగ్ చక్కర్స్ ,మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిట్టింగ్ లు బెల్ట్ షాపులపై ఎక్సైజ్ సి ఐ కి ఫిర్యాదు

-నిబంధనలకు విరుద్ధంగా పర్మిట్ రూములు
-అంగన్వాడి కోడిగుడ్లు పర్మిట్ రూంలో ప్రత్యక్షం అవడం దారుణం.
-వైన్ షాపులు సిండికేట్ గా ఏర్పడి బెల్ట్ షాపులకు అధిక ధరలకు మద్యం విక్రయం
-గ్రామాలలో ఏరులై పారుతున్న మద్యం సామాన్యుడి నడ్డి విరుస్తున్న బెల్ట్ షాపులు
-తక్షణమే లిక్కర్ మాఫియా పై చర్యలు తీసుకోవాలి.
-ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ మెంబర్ కొలుగూరి సూర్య కిరణ్..

హుజురాబాద్ సెప్టెంబర్ 20 (తెలంగాణ పత్రిక)





హుజురాబాద్ మండలం వ్యాప్తంగా వైన్ షాపులు సిండికేట్ గా ఏర్పడి విచ్చలవిడిగా బెల్టు షాపులకు అధిక ధరలకు మద్యం విక్రయిస్తూ లిక్కర్ మాఫియా బరితెగించింది అని ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ మెంబర్ కొలుగూరి సూర్యకిరణ్ ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే అక్రమ సిట్టింగ్ లపై మరియు బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలని హుజురాబాద్ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిఐ కి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ లోని మద్యం షాపులు సిండికేట్ గా ఏర్పడి బెల్ట్ షాపులను విచ్చలవిడిగా తమ కనుసైగలలో నడిపిస్తూ ఒక ప్రత్యేకమైన స్టిక్కర్ వేసి అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారని అదేవిధంగా ఎటువంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ నిబంధనలకు పూర్తి విరుద్ధంగా పర్మిట్ రూములలో సిట్టింగ్ ఏర్పాటు చేసి ఎటువంటి నాణ్యత ప్రమాణాలు లేని కల్తీ ఆహార పదార్థాలను విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఇటీవల పర్మిట్ రూములలో అంగన్వాడి గుడ్లు విక్రయించడం విస్మయానికి గురిచేసిందని గ్రామాలలో మద్యం ఏరులై పారుతుందని 24 గంటలు గ్రామాలలో బెల్ట్ షాపుల ద్వారా మద్యం విక్రయించడం వల్ల యువత మద్యానికి బానిసై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తక్షణమే లిక్కర్ మాఫియా పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు ఇట్టి విషయమై ఉన్నతాధికారులకు సైతం ఫిర్యాదు చేస్తానని తప్పకుండా సదరు సిట్టింగ్ బెల్ షాప్ లపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఈ విషయమై ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# కల్లుపల్లెలో కథనరంగాన్ని తలపించిన కార్డన్ సర్చ్

-మూడు ట్రాక్టర్లు సీజ్.. 22 ట్రాక్టర్లు, 18 బైకులు పట్టివేత..
-శాంతి భద్రతల పరిరక్షణ కోసమే కార్డన్ సెర్చ్..
-హుజురాబాద్ ఏసిపి మాధవి..

వీణవంక ప్రతినిధి, సెప్టెంబర్ 20 ( తెలంగాణ పత్రిక).





వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి( కల్లు పల్లె) గ్రామంలో శనివారం ఉదయం 5 గంటలకు కార్డన్ అండ్ సెర్చ్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ ప్రోగ్రాం లో భాగంగా 22 ట్రాక్టర్లు,18 ద్విచక్ర వాహనాలను సరియగు డాక్యుమెంట్స్ లేనందున వాటి యొక్క వినియోగదారులకు జరిమాన విధించడం జరిగినది. 3 ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగింది.రానున్న స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని శాంతిభద్రతలను పరిరక్షించుటకై, మాదకద్రవ్యాలు ప్రస్తుతం వయసుతో సంబంధం లేకుండా వినియోగించడంపై తల్లిదండ్రులు తమ యొక్క పిల్లలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రస్తుత ఆధునిక కాలంలో అధికంగా సైబర్ నేరాలు జరుగుతున్నాయని వాటిపట్ల జాగ్రత్తగా ఉండాలని ఏదైనా సైబర్ సమస్య తలెత్తినట్లయితే,1930కు కాల్ చేయాలని ఎసిపి ప్రజలకు సూచనలు చేశారు.ఇట్టి కార్యక్రమానికి హుజురాబాద్ ఏసిపి మాధవి, జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీనారాయణ, వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి, ఇల్లంతకుంట ఎస్సై క్రాంతి కుమార్, సైదాపూర్ ఎస్సై తిరుపతి, జమ్మికుంట ఎస్సై సతీష్, హుజురాబాద్ ఎస్సై రాధాకృష్ణ, తెలంగాణ స్పెషల్ పోలీసు నుండి 20 మంది సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

-జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి స్వప్నరాణి..

పెద్దపల్లి,ఆర్సి సెప్టెంబర్ 20 (తెలంగాణ పత్రిక)





విద్యార్థులు భారత చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి స్వప్నరాణి అన్నారు. శనివారం పెద్దపల్లి మండలం హనుమంతునిపేట గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టారు.ఎన్ఎస్ఎస్ శిబిరాన్ని సదర్శించి కాసేపు వారితో ముచ్చటించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ,పరిసరాలని పరిశుభ్రంగా వుంచుకొని, ఆరోగ్యంగా వుండాలని సూచించారు.చిన్నతనం నుండే సేవాభావం అలవాటు చేసుకోవాలని తెలిపారు. విద్యార్థులు గంజాయి వంటి మత్తుపదార్థలకు దూరంగా ఉండలని,పోక్సో తదితర చట్టాలపై సమగ్రమైన విషయం పరిజ్ఞానం కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అశోక్,న్యాయవాదులు మామిడిపల్లి శరత్ కుమార్, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

# ముత్తంగి చెరువు అలుగు - కాలనీలు ముంపులో

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 20 తెలంగాణ పత్రిక





సంగారెడ్డి జిల్లా ముత్తంగి చెరువు మళ్లీ అలుగు పారడంతో ముత్తంగి, చిట్కుల్ పరిధిలోని పలు కాలనీలు ముంపుకు గురయ్యాయి. పార్థసారథి నగర్, రాధమ్మ కాలనీ, నాగార్జున కాలనీ, బాలాజీ నగర్, బాలాజీ హైట్స్ ప్రాంతాల్లో ఇళ్లు నీటంలో మునిగాయి. రైస్ మిల్ రోడ్డుపై నీరు ఉధృతంగా ప్రవహించడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. గతేడాది ఇదే సమస్య ఎదురైనప్పటికీ, అధికారులు వరద నీరు వెళ్లే మార్గాలను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చినా, పనులు ఇప్పటివరకు ప్రారంభ కాలేదు. ప్రధాన కాలువలు కబ్జా అవ్వడాన్ని చూసి స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాలనీవాసులు మాట్లాడుతూ: "కాలువలను ఖాళీ చేసి ఉంటే మేము ఇంత ఇబ్బందులు పడేవాళ్లం కాదు. ఇప్పుడు చెరువు నీటిని మళ్లించి మా కాలనీల్లోకి వదలడం ఏంటి?" జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించకపోతే, ముంపు నీటిలో నిరసనలు చేపడతామని స్థానికులు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం ముత్తంగి చెరువు నిండిపోవడం వలన పొంగిపొర్లుతున్న అలుగులు చిట్కుల్ గ్రామం, నాగార్జున, రాధమ్మ మరియు ఇతర కాలనీలలోకి చేరడంతో ఇబ్బంది కలిగిస్తోంది. జాతీయ రహదారి పక్కన ఉన్న వ్యాపార సముదాయాలు, నాళాలు, కాలువలను కబ్జా చేసి మూసివేశారని, ప్రతి సంవత్సరం ఇలాంటి సమస్యలు రాబడుతున్నాయని అధికారులు ఆలోచించాల్సిన అవసరం ఉందని ప్రజలు పేర్కొన్నారు.

# ఆదినారాయణ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా అడిషనల్ కలెక్టర్

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 20 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా, జిన్నారం మండలం, కొడకంచి గ్రామంలోని శ్రీ ఆదినారాయణ స్వామి ఆలయంలో సంగారెడ్డి అడిషనల్ కలెక్టర్ మాధురి గారు ప్రత్యేక దర్శనానికి వచ్చారు. ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలిచి, ప్రత్యేక పూజలు నిర్వహించి వేద ఆశీర్వచనం అందించారు. కార్యక్రమంలో జిన్నారం మండల తహసిల్దార్ దేవదాస్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ జయప్రకాష్ నారాయణ, కొడకంచి గ్రామ సెక్రటరీ ఉమామహేశ్వర్, ఆలయ కమిటీ చైర్మన్ రామోజీ రావు, జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ మరియు కొడకంచి గ్రామ ప్రజలు హాజరయ్యారు.



# ప్రగతి హై స్కూల్‌లో ముందస్తు మహా బతుకమ్మ సంబరాలు



రాయికల్ సెప్టెంబర్ 20(తెలంగాణ ప్రతిక):

జగిత్యాల జిల్లా రాయికల్‌లోని ప్రగతి హై స్కూల్ ప్రాంగణం బతుకమ్మ పండుగ శోభతో అలరారింది. విద్యార్థినులు సంప్రదాయ వేషధారణలో, తలపై బతుకమ్మలతో పాల్గొని వేడుకలను వైభవంగా జరిపారు. రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలు, రామలీలలోని రావణాసురుడు, మహాకాళి రూపాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ "బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక ప్రతిబింబం. పిల్లలకు సంప్రదాయ విలువలు, ఆచారాలను పరిచయం చేయడం మా పాఠశాల ప్రధాన ఉద్దేశ్యం. విద్యార్థులు చిన్న వయస్సులోనే తమ సంస్కృతి, సంప్రదాయాలపై గౌరవభావం పెంపొందించుకోవాలి" అని తెలిపారు.విద్యార్థులు పాటలు, నృత్యాలతో వేడుకలను మరింత అందంగా తీర్చిదిద్దగా, "ప్రగతిలో ముందస్తు మహా బతుకమ్మ సంబరాలు" అన్న నినాదంతో పాఠశాల ప్రాంగణం పూలదండెలు, రంగోలిలతో ముస్తాబై ఆహ్లాదకర వాతావరణాన్ని సృష్టించింది. అనంతరం కొమురవెల్లి చిరంజీవి మాస్టర్ ఆధ్వర్యంలో దాండియా నృత్యాలతో ఆహ్లాదకర వాతావరణన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ బాలె నిఖిల్ కుమార్, ఉపాధ్యాయ బృందం, మహిళా పోషకులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 21 నుంచి అక్టోబర్ 3 వరకు దసరా సెలవులు

-జిల్లా విద్యాశాఖ అధికారి డీ.మాధవి

పెద్దపల్లి,ప్రతినిధి సెప్టెంబర్ 20 ( తెలంగాణ పత్రిక)

ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు సెప్టెంబర్ 21 నుంచి అక్టోబర్ 3 వరకు ప్రభుత్వం దసరా సెలవులు ప్రకటించడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు విధిగా సెలవులు ప్రకటించాలని , ఏదైనా పాఠశాలలు నడిపిస్తున్నట్లు దృష్టికి వచ్చినట్లయితే లేదా ఉపాధ్యాయులు పాఠశాలలకు రమ్మని ఒత్తిడి చేసిన అట్టి పాఠశాలల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ అధికారి పేర్కొన్నారు.

## ఎస్ వి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో బతుకమ్మ సంబరాలు



తెలంగాణ పత్రిక /కొమరం భీమ్ ఆసిఫాబాదు జిల్లా

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలంలోని ఎస్ వి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో బతుకమ్మ పండుగను ఎంతో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బతుకమ్మను సాంప్రదాయబద్ధంగా పూజలు చేసి ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు బతుకమ్మ పండుగను జరుపుకున్నారు ఆటపాటల మధ్య ఎంతో సంతోషంగా బతుకమ్మ పండుగను పాఠశాలలో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తల్లిదండ్రుల విద్యార్థులు అన్నారు పాఠశాలలో ఇలాంటి సంబరాలు జరుపుకోవడం మొట్టమొదటిసారి అని విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు ముందుగా పాఠశాల కరస్పాండెంట్ సంజీవ్ కుమార్ సతీమణి విజయ కుమారులు బతుకమ్మ పండుగ ప్రారంభిస్తూ బతుకమ్మను వారి ఉపాధ్యాయులకు ఇవ్వడం ఎంతో సాంప్రదాయంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ దీకొండ సంజీవ్ కుమార్ ప్రిన్సిపాల్ రవీందర్ ఉపాధ్యాయులు దిగుండ విజయ కుమారి మౌనిక లిల్లికుట్టి మంజు హిమబిందు నవ్య లక్ష్మి రాజేశం తో పాటు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సంక్షేమ వసతి గృహాలకు సరుకులు సరఫరాదారుల బిల్లులు చెల్లించాలి

పెద్దపల్లి,ఆర్సి సెప్టెంబర్ 20 (తెలంగాణ పత్రిక)



రాష్ట్రంలో సంక్షేమ వసతి గృహాల్లో పరిస్థితి ఏమిటి క్యాటరింగ్,నాన్ వెజ్, కూరగాయలు సరఫరాదారులకు 5 నెలలుగా పెండింగ్ లో ఉన్న బకాయిలు తక్షణమే చెల్లించాలని ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ పెద్దపల్లి జిల్లా మాజీ కమిటీ సభ్యుడు,నాన్ వెజ్ సరఫరా దారుడు కొంకటి లింగమూర్తి డిమాండ్ చేశారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ,వసతి గృహాల్లో సామాన్లు సరఫరా చేయడానికి కొందరు కాంట్రాక్టర్లు అప్పులు తెచ్చి భార్యా పిల్లలపై ఉన్న బంగారాన్ని కుదువబెట్టి పిల్లల కడుపు నింపుతున్నారని వాపోయారు.సరుకులు సరఫరా చేయడానికి బిల్లులు రాక చేసిన అప్పులు తీర్చలేక నానా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వంలోని అనేక మంది మంత్రులు,అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందించడం లేదని అన్నారు. దసరా పండుగ పూట సరఫరా చేసే కాంట్రాక్టర్ల కుటుంబాలు పస్తులుండే పరిస్థితి నుండి ప్రభుత్వం కాపాడాలని కోరారు. తక్షణమే పెండింగ్ బిల్లులు ఇవ్వకపోతే దసరా సెలవుల తరవాత సరుకుల సరఫరా నిలిపివేస్తామని ప్రకటించారు.

## సంగారెడ్డి నూతన అదనపు ఎస్పీగా రఘునందన్ రావు బాధ్యతలు స్వీకరణ



సంగారెడ్డి సెప్టెంబర్ 20 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా నూతన అదనపు ఎస్పీ (అడ్మిన్) గా సిహెచ్ రఘునందన్ రావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన గతంలో తెలంగాణ పోలీస్ అకాడమీలో డిఎస్పీగా విధులు నిర్వహించారు. ఇటీవల అదనపు ఎస్పీగా పోతున్నది పొంది సంగారెడ్డి జిల్లాకు బదిలీ అయ్యారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన జిల్లా ఎస్పీ పరతోష్ పంపాను కలిసి పుష్పగుచ్చం అందించ డం జరిగినది. ఆయన సంగారెడ్డికి వచ్చిన సందర్భంగా నా యొక్క వృత్తిపరమైన చర్యలు వృత్తిపరమైన బాధ్యతలు నేను స్వీకరిస్తానని ఎల్లవేళలా ప్రజల్లో కలిసి ప్రజలతో ఉంటానని తెలిపారు. ప్రతివారు పోలీసులతో సహకరించి మంచి పనులు చేయించుకోవాలని ఆయన సూచించారు. ఏ విధమైన క్రైమ్ గాని దొంగతనాలు గాని నేరాలకు పాడినటువంటి వారిని వదిలిపెట్టేది లేదని ఆయన తెలిసి చెప్పారు. మరియాద పూర్వకంగా అందరితో సహకరించి పనిచేస్తానని ఆయన తెలపడం జరిగినది.

## హైకోర్టు న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 20



శనివారం జగిత్యాల జిల్లా సీనియర్ సివిల్ జడ్జి న్యాయస్థానంలో జిల్లా న్యాయమూర్తులు,అధికారులతో సమావేశం నిర్వహించుటకు జిల్లాకు విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రేణుక యారను ఆర్ అండ్ బి విశ్రాంత గృహములో మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్.వీరితో పాటు జిల్లా ప్రధాన న్యాయమూర్తి రత్న పద్మావతి, జిల్లా ఎస్పి అశోక్ కుమార్, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, డిఎస్పి రఘుచందర్ తదితరులు ఉన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారం కోసం ముందుంటా

-తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



ముధోల్,సెప్టెంబర్20(తెలంగాణ పత్రిక)

ప్రజల సమస్యల పరిష్కారం కోసం ముందుంటానని తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు.ముధోల్ మండలంలోని కారేగాం గ్రామానికి చెందిన పిల్లికర్ సాగర్ కుటుంబానికి మంజూరైన సీఎం సహాయనిధి చెక్కును ఆయన చేతుల మీదుగా శనివారం హైదరాబాద్ పట్టణంలో అందజేశారు. ఈ సందర్భంగా మల్లన్న మాట్లాడుతూ కష్టకాలంలో ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయాన్ని ప్రతి అర్హులైన వారికి చేరవేసేల కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా నాయకులు గైని సాయి మోహన్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## పోతంగల్ లో స్వస్త నారి సశక్తి పరివార్ ఆరోగ్య శిబిరం

-ఉచితంగా 105 మందికి వైద్య సేవలు

పోతంగల్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 20:



పోతంగల్ మండల కేంద్రంలోని స్వస్థ నారి సశక్తి పరివార్ కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో వివిధ వ్యాధులకు సంబంధించిన డాక్టర్లు పిల్లలకు పరీక్షలను నిర్వహించి ఉచితంగా వైద్య సేవలను అందించారు. యోగ శిక్షకుడు సతీష్ గౌడ్ పిల్లలకు ధ్యానం పై అవగాహన కల్పిస్తూ ప్రాణాయామ, యోగ ఆసనాలను నేర్పించారు. 105 మందికి వైద్య శిబిరం నందు ఉచితంగా పరీక్షలు నిర్వహించి ఔషధాలు పంపిణీ ఇతర ఆరోగ్య పరీక్షలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ లు పిల్లల వైద్య నిపుణులు డా. ప్రవీణ్,శ్వాసకోశ నిపుణులు డా. సాయికునార్, మెడికల్ ఆఫీసర్లు డా. అలీమ్, డా. కరణ్, ఆయుష్ వైద్యుడు డా. జయప్రకాశ్ ఆరోగ్య పర్యవేక్షకులు సుజాత, సావిత్రి పీహెచ్ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

# అమీన్పూర్‌లో ఘనంగా విజయదశమి ఆయుధ పూజా ఉత్సవం

పటాన్చెరువు నియోజకవర్గం సెప్టెంబర్ 20 తెలంగాణ పత్రిక

అమీన్పూర్ మండలంలోని పటేల్ గూడా, కిష్టారెడ్డిపేట్ గ్రామాల్లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (RSS) ఆధ్వర్యంలో విజయదశమి విజయోత్సవం, ఆయుధ పూజా కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. పటేల్ గూడా బిహెచ్ఎల్ మెట్రో కాలనీలోని పంచముఖి హనుమాన్ దేవాలయ ఆవరణలో, కిష్టారెడ్డిపేట్ దుర్గానగర్ కాలనీలోని ఎలైట్ అపార్ట్మెంట్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ



వేడుకల్లో హిందూ బంధువులు, మహిళలు, ఆర్ఎస్ఎస్ స్వయంసేవకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవానికి వైభవం చేకూర్చారు. ఈ సందర్భంలో అమీన్పూర్ బిజెపి మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ పాల్గొని స్వయంగా ఆయుధ పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ – “విజయదశమి పండుగ మన సమాజానికి ఐక్యత, ధర్మపాలనకు ప్రతీక. సమాజంలో మంచి విలువలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. యువతలో దేశభక్తి, సేవాభావం పెంపొందించుకోవడం అత్యంత ముఖ్యం” అని తెలిపారు. వివిధ కాలనీల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయదశమి ఉత్సవాన్ని విజయవంతం చేశారు.

# న్యూ మిలీనియం స్కూల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు

హుజురాబాద్ సెప్టెంబర్ 20 (తెలంగాణ పత్రిక)

జమ్మికుంట పట్టణంలోని న్యూ మిలియన్ స్కూల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలను నిర్వహించడం జరిగింది.బతుకమ్మ తెలంగాణ రాష్ట్రంలో మహిళలు జరుపుకునే ఒక ముఖ్యమైన పూల పండుగ.గౌరీ దేవి ఆరాధనతో పాటు, ప్రకృతికి, స్త్రీత్వానికి ప్రతీకగా ఉండే ఈ పండుగలో తొమ్మిది రోజుల పాటు వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి, పాటలు పాడుతూ, ఆటలాడుతూ చివరి రోజున నిమజ్జనం చేస్తారు.బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక. ఇది ప్రకృతిని, ముఖ్యంగా పూలను ఆరాధించే ఒక




పండుగ అని తెలిపారు.ఈ కార్యక్రమంలో న్యూ మిలీనియం స్కూల్ కరస్పాండెంట్ ముసి పట్ల తిరుపతి



రెడ్డి. ప్రిన్సిపల్ వరుణ్ రెడ్డి మరియు ఉపాధ్యాయ బృందం పిల్లలు కలిసి నిర్వహించడం జరిగింది..

# విజయవాడ కనకదుర్గమ్మకు పూజలు చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి సెప్టెంబర్ 20 (తెలంగాణ పత్రిక)

విజయవాడలోని శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆర్.సతీష్ అరోరాతో కలిసి ఉదయం ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే కృష్ణారావు దేవి దర్శనం చేసుకుని నియోజకవర్గం అభివృద్ధి, ప్రజల శ్రేయస్సు కోసం దుర్గామాతను ప్రార్థించారు. దేవాలయ అధికారులు



ఎమ్మెల్యే కృష్ణారావుకు సతీష్ అరోరాకు సాంప్రదాయ పూర్వక స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. దర్శనం అనంతరం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ, కనకదుర్గమ్మ అమ్మవారి దర్శనం ఎప్పుడూ ప్రత్యేకమైన అనుభూతిని ఇస్తుందని, అమ్మ ఆశీస్సులతో ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం రావాలని అమ్మవారిని వేడుకున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మద్దతుదారులు పాల్గొన్నారు.

# చెప్యాల గ్రామంలో పోషకాహారంపై అవగాహన కార్యక్రమం

-ఐసిడీఎస్ సూపర్‌వైజర్ ఎన్. సుధారాణి

కొడిమ్యాల, సెప్టెంబర్ 20: తెలంగాణ పత్రిక.

కొడిమ్యాల మండలంలోని చెప్యాల గ్రామంలో గురువారం పోషణ మాసాన్ని పురస్కరించుకుని పోషకాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం కిశోర బాలికలు, గర్భిణీలు, తల్లులను లక్ష్యంగా చేసుకుని చేపట్టారు.ఈ సందర్భంగా మాట్లాడిన నిర్వాహకులు, ప్రజల్లో పోషకాహారంపై అవగాహన పెంపొందించడమే కాక, సాంస్కృతిక విలువలను కూడా ప్రోత్సహించడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు



బాలికలతో ప్రత్యేకంగా ప్రతిజ్ఞ చేపించబడి, వారి ఆరోగ్యంపై దృష్టి పెట్టేలా చైతన్యం కలిగించారు.కార్యక్రమంలో ఐసిడీఎస్ సూపర్‌వైజర్ ఎన్. సుధారాణి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు మునీశ్వరి, అంగన్వాడీ టీచర్లు జ్యోతి, ఉమా, అంజలి, సుజాత తదితరులు



పాల్గొన్నారు.ఈ సందర్భంగా బతుకమ్మ పండుగను ఆనందంగా నిర్వహించారు. సంప్రదాయ దుస్తుల్లో మహిళలు బతుకమ్మలను అలంకరించి, పాటలతో,నృత్యాలతో ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

# సీనియర్ అడ్వకేట్ గంగాధర్ ను పరామర్శించిన

-రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 20 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచకు చెందిన సీనియర్ అడ్వకేట్,కాంగ్రెస్ నాయకులు అయిత గంగాధర్, ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. చికిత్స అనంతరం పాల్వంచ ఇందిరానగర్ కాలనీలోని గంగాధర్ నివాసానికి,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్,పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు తో పాటు



కాంగ్రెస్ నాయకులు శనివారం వెళ్లి పరామర్శించారు. ఆయన అనారోగ్య విషయాన్ని చికిత్స అనంతరం ఆరోగ్యం కుదుటపడిన విషయాలను తెలుసుకున్నారు. గంగాధర్ సంపూర్ణ ఆరోగ్యవంతుడు కావాలని,కొత్వాల,ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు ఎర్రం శెట్టి ముత్తయ్య,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న,పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్,వై వెంకటేశ్వర్లు సందు ప్రభాకర్,ఎస్కే చాంద్ పాషా, భూక్య గిరిప్రసాద్,ధర్మసోత్ ఉపేందర్ నాయక్,డిష్ నాగేశ్వరరావు,ఎస్ కే భాష జగన్నాథం అజిత్,చింతలచెరువు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# టీబీ ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా పౌష్టికాహారం కిట్ల పంపిణీ





-పౌష్టికాహర కిట్లను పంపిని చేసిన డి సి సి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ

లక్షెట్టిపేట, సెప్టెంబర్ 20,తెలంగాణ పత్రిక:

టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా శనివారం నాడు లక్షెట్టిపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో క్షయ వ్యాధిగ్రస్తులకు 10 మందికి పౌష్టికాహారం కిట్లను మంచిర్యాల ఎమ్మెల్యే గారి సతీమణి, డీసీసి అధ్యక్షులు కొక్కిరాల సురేఖ మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అనిత గారి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సీహెచ్ సీ సూపరింటెండెంట్ ఆకుల శ్రీనివాస్ మాట్లాడుతూ. శనివారం నాడు లక్షెట్టిపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో ప్రారంభించిన స్వస్త్ నారీ స్వశక్త్ పరివార్ ఆభియాన్ కార్యక్రమంలో బ్రౌస్ అనే స్వచ్ఛంద సంస్థ విరాళంగా అందజేసిన 70 పౌష్టికాహారం కిట్ల ను ఈ రోజు 10మందికి అందజేశామని మరో 60 కిట్ల ను ఎంపిక చేసినవారికి అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సుధాకర్ నాయక్ , డీసీహెచ్ కోటేశ్వర్ , డిపిసి సురేందర్ , టీబీ సూపర్ వైజర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ ఎక్స్ లెన్సీ అవార్డు అందుకున్న

**-టి పి సి సి జనరల్ సెక్రెటరీ, నాగా సీతా రాములు**

కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 20 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు కు ప్రతిష్టాత్మక గ్రేటర్ ఎక్సలెన్సీ అవార్డు-2025 వరించింది. 3తరాల నుండి కాంగ్రెస్ పార్టీ నేపథ్యమున్న కుటుంబంలో జన్మించిన నాగా సీతారాములు 1989లోనే ఎన్.ఎస్.యు.ఐ ఖమ్మం జిల్లా జనరల్ సెక్రటరీగా తన రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన నాగా సీతారాములు యువజన కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్, ఓబీసీ జిల్లా కన్వీనర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్, టీపీసీసీ సభ్యులు, వంటి పదవులు నిర్వర్తించి నేడు టీపీసీసీ జనరల్ సెక్రటరీగా, యాదవ విద్యావంతుల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, శ్రీ గోకుల కృష్ణ ట్రస్ట్ చైర్మన్, బీసీ సంఘం రాష్ట్ర జనరల్ సెక్రటరీ గా సేవలందిస్తున్నారు. కోవిడ్ 19 సమయంలో లో తమ ఎన్ఎస్సార్ ట్రస్ట్ ద్వారా భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా ఏన్నో సేవలను అందించి, పార్టీలకు



అతీతంగా ప్రజల మన్ననలు పొందారు. కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదుతో పాటు, పార్టీ పిలుపు మేరకు రచ్చబండ, గడప గడప ప్రోగ్రామ్స్ ద్వారా పార్టీ అధికారంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేశారు. 10 సంవత్సరాల బిఆర్ఎస్, బీజేపీ పాలనలో పార్టీ పిలుపు మేరకు పెట్రోల్, డిజిల్, నిత్యవసరాల వస్తువు ధరల పెరుగుదలపై ఎన్నో ధర్నాలు, నిరసనల చేసిన నాగా సీతారాములు రాహుల్ గాంధీతో పాటుగా భారత్ జోడో యాత్రలో భాగంగా మక్తల్ నుండి మహారాష్ట్ర శివాజీ టెంపుల్ వరకు 13 రోజులు 385 కిమీ, రెవంత్ రెడ్డి పాదయాత్ర, మల్లు భట్టి పాదయాత్రలో, సైకిల్ యాత్ర , ప్రజాస్వామ్య పరిరక్షణ యాత్రల్లో పాల్గొన్నారు. తన సామాజిక సేవల ద్వారా అందరివాడుగా ఉమ్మడి జిల్లా వాసులకు సుపరిచితుడిగా పేరు తెచ్చుకున్నారు. మరోవైపు కాంగ్రెస్ నాయకుడిగా ప్రజాసేవ చేస్తున్నాడు. ఎల్లలు దాటిన ఆయన సేవలను గుర్తించిన ఫిల్మ్ అండ్ టెలివిజన్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌టీపీసీ ఇండియా) సంస్థ నాగా సీతారాములు ను గ్రేటర్ ఎక్స్ లెన్సీ అవార్డుకు చైర్మన్ చైతన్య జంగా ఎంపిక చేశారు. శుక్రవారం హైదరాబాద్లోని కంట్రీ క్లబ్ లో జరిగిన కార్యక్రమంలో ఎఫ్‌టీపీసీ ఇండియా సంస్థ చైర్మన్ చైతన్య జంగా తోపాటు సెక్రెటరీ వీఎస్ వర్మ, మీడియా చైర్మన్ కిరణ్ బేజాడీ, డైరెక్టర్ చంద్రశేఖర్, కంట్రీ క్లబ్ అధినేత రాజీవ్ రెడ్డి, అనుప్రసాద్ ల చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. కాగా, ప్రతిష్టాత్మక గ్రేటర్ ఎక్స్ లెన్సీ అవార్డు అందుకున్న టీపీసీసీ జనరల్ సెక్రెటరీ నాగా సీతారాములు ను పలువురు రాజకీయ నాయకులు, కొత్తగూడెం పట్టణ ప్రముఖులు అభినందించారు.

# గ్రామ గ్రామాన ముందస్తు బతుకమ్మ వేడుకలు

**-తీరొక్కపూలతో బతుకమ్మను పేర్చిన విద్యార్థులు..**

**-బతుకమ్మను ఆడి పాడిన ఉపాధ్యాయులు, విద్యార్థులు..**

వీణవంక ప్రతినిధి, సెప్టెంబర్ 20 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలలో , అంగన్వాడీ కేంద్రాలలో, ప్రవేట్ పాఠశాలలలో శనివారం ముందస్తుగా బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సెప్టెంబర్ 21 నుండి అక్టోబర్ 3 వరకు బతుకమ్మ,దసరా, గాంధీ జయంతి సెలవులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించగా, సెలవులకు ముందు రోజు శనివారం బతుకమ్మ వేడుకలను పాఠశాలల్లో విద్యార్థులు తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి, బతుకమ్మ పాటలకు డాన్సులు చేస్తూ, ఉపాధ్యాయులు, విద్యార్థులు ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.వీణవంక కేజీబీవీ లో, మోడల్ స్కూల్లో బతుకమ్మ ఉత్సవాలను ఘనంగాజరుపుకున్నారు.అలాగే అంగన్వాడి కేంద్రాలలో ప్రీ స్కూల్ పిల్లల సైతం రకరకాల పూలతో, నూతన వస్త్రాలు ధరించి, అంగన్వాడి టీచర్ల సహకారంతో బతుకమ్మలను పేర్చి, బతుకమ్మ






పాటలు పాడుతూ, ముందస్తు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. వీణవంక కేరళ మోడల్ హైస్కూల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తూ, తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు అద్దం పట్టేలా, బతుకమ్మ వేడుకలను, తెలంగాణ ఆచార, వ్యవహారాలను తెలియజేసే సంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ముందస్తు బతుకమ్మ వేడుకలలో భాగంగా హిమ్మత్ నగర్ ఎంపియుపీఎస్ లో నిర్వహించగా, ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారిణి శోభారాణి హాజరై, బతుకమ్మ వేడుకలలో పాల్గొని సంతోషాన్ని వ్యక్తపరిచారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తెలంగాణ ఆచార, సంస్కృతి సంప్రదాయాలను అద్దం పట్టేది బతుకమ్మ పండుగని, తెలంగాణలో అక్క చెల్లెలు ఎంతో భక్తి, శ్రద్ధలతో తొమ్మిది రోజులుగా పువ్వులను పేర్చి, జరుపుకునేదే బతుకమ్మ పండుగ అని, తెలంగాణ పల్లెలలో బతుకమ్మ పండుగకు విశేష ఆదరణ ఉంటుందని, తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి, సంతోష సంబరాలతో బతుకమ్మ పాటలు పాడుతారని, ఆనాటి కాలం నుండి ఈనాటి వరకు పల్లెల్లో, పట్టణాలలో బతుకమ్మ పండుగతో, దసరా పండుగ కూడా విశిష్ట వైభవంగా కొనసాగుతుందని, ఊరు ఊరంతా సంతోష సంబరాలతో గడిపే రోజులని, పండుగ పర్వదినాన కుటుంబమంతా సంతోష సంబరాలతో గడుపుతాన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 20:

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 2వ డివిజన్ శ్రీ విజయ దుర్గ నగర్ కాలనీ (జీ పీ ఆర్ లేఔట్) పాత సీసీ రోడ్డు పూర్తిగా పాడవటంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకురాగా, ఆయన వెంటనే స్పందించి, కార్పొరేషన్ ఫండ్స్ ద్వారా రూ. 38 లక్షల సీసీ రోడ్ నిర్మాణానికి మంజూరు చేశారు. అనంతరం కాలనీ వాసులు హన్మంత్ రెడ్డిని శాలువాతో



సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ జీవన్ రెడ్డి 2వ డివిజన్ అధ్యక్షులు సురగాని వీరబాబు గౌడ్, కమిటీ అధ్యక్షులు అంబారెడ్డి వంగల, రాకేష్ రెడ్డి సంకెపల్లి, మురళి, రవీందర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మద్ది నారాయణరెడ్డి, రవీందర్ రెడ్డి, మెడ వెంకట్, ప్రశాంత్ రెడ్డి, ఆదిరెడ్డి, AV రెడ్డి, విజయ్ కుమార్, సందీప్ రెడ్డి, హరీష్, జెగ్గా మధుసూదన్ రెడ్డి, సురేందర్ కుమార్, గూడూరు మురళి కృష్ణ, సుబ్రహ్మణ్యం (సుబ్బు), యుగంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

**-క్రీడలతోనే శరీరక దృఢత్వం**

**-జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 20

జిల్లా కేంద్రంలోని వివేకానంద మిని స్టేడియంలో జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో జాతీయ క్రీడ దినోత్సవంలో భాగంగా నిర్వహించిన క్రీడోత్సవాలను జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉరుకుల పరుగుల జీవన విధానంలో ప్రతిఒక్కరు క్రీడలపై దృష్టి పెట్టాలన్నారు.క్రీడల ద్వారా పని ఒత్తిడిని తగ్గించుకుని మానసికంగా దృడంగా ఉండాలన్నారు.ఆటల్లో గెలుపోటములు సహజమని ఓడినవారు అనుభవంగా మలుచుకొని విజయం సాధించే దిశగా





పట్టుదలతో కృషిచేయాలన్నారు.విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని,జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్ర, జాతీయ స్థాయి పోటిల్లో పాల్గొనాలని కోరారు. క్రీడల పోటీలలో క్రికెట్ 8 జట్లు, వాలీబాల్ బాలురు 9 జట్లు, బాలికలు 3 జట్లు పాల్గొనగా బ్యాడ్మింటన్ లో 32 మంది పాల్గొన్నారు.దీంతోపాటు మహిళా ఉద్యోగులకు ప్రత్యేకంగా లెమన్ స్పూన్ మరియు మ్యూజికల్ చైర్ క్రీడలు నిర్వహించడం జరిగిందని జిల్లా యువజన, క్రీడల అధికారి డాక్టర్ కోరుకంటి రవికుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రాజా గౌడ్ ,డిఆర్డిఓ పిడి రఘువరన్ జిల్లా అధ్యక్షులు పడాల విశ్వప్రసాద్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలని మాట్లాడే నైతికత కేటిఆర్ కు లేదు : డాక్టర్ సత్యంశ్రీరంగం

కూకట్‌పల్లి సెప్టెంబర్ 20 (తెలంగాణ పత్రిక)




ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలని మాట్లాడే నైతికత మాజీ మంత్రి కేటిఆర్ కు లేదని టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ సత్యంశ్రీరంగం అన్నారు. నగరంలో శనివారం ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో సత్యంశ్రీరంగం మాట్లాడుతూ, కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదమని, ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలని మాట్లాడే నైతికత కేటిఆర్ కు లేదన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించే నైతిక హక్కు కేటిఆర్ కు ఉందా? అని నిలదీశారు. ప్రజాస్వామ్యాన్ని ఖూని చేసి భ్రష్టు పట్టించిన దుర్మార్గులు కేటిఆర్ అని సత్యంశ్రీరంగం ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఊరు వెళ్తున్నారా? బంగారం, నగదు భద్రతపై సంగారెడ్డి జిల్లా ఎస్పీ సూచనలు



సంగారెడ్డి సెప్టెంబర్ 20 (తెలంగాణ పత్రిక)

సంగారెడ్డి జిల్లాలో దసరా సెలవులకు వివిధ ప్రాంతాల వారు సొంత ఊర్లకు వెళ్లేవారు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ పరతుప్పం శనివారం సూచించారు. ఎవరైనా ఊరు వెళ్లేవారు సమీప పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని, లేదా బంగారం, నగదును లాకర్లలో భద్రపరుచుకోవాలని, ఇంటి డబుల్ లాకర్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన తెలిపారు. ప్రయాణాల్లో జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. బస్సులో ప్రయాణం చేసేటప్పుడు కూడా వారి యొక్క బంగారు నగలను చెక్ చేసుకుని కూర్చోవాలని ఆయన సూచించారు. వివిధ ప్రాంతాలకు వెళ్లే వారికి సూచనలు తప్పకుండా పాటించాలని వారి యొక్క ఇంటి నెంబర్ తో సహా పోలీస్ అధికారులకు అందజేసి వెళ్లాలని ఆయన సూచించారు.

## సంకల్ప్ వ్యాలీ పాఠశాలలో బతుకమ్మ పండగ



ముధోల్:సెప్టెంబర్20(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముధోల్ లోని సంకల్ప్ వ్యాలీ పాఠశాలలో శనివారం ముందస్తు బతుకమ్మ పండగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ శేషారావు మాట్లాడుతూ చిన్నతనం నుంచే విద్యార్థులకు సాంప్రదాయ పద్ధతులను అలవర్చి, పండగ పట్ల గౌరవాన్ని పెంచేందుకే ఈ వేడుకలను నిర్వహించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు వివిధ రకాల పూలను సేకరించి పాఠశాల ఆవరణలో అందమైన బతుకమ్మలను తయారు చేసి సంప్రదాయ దుస్తులను ధరించి మది నిండుగా... బతుకమ్మ పూల పండుగను నిర్వహించడం జరిగింది.అనంతరం స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మహేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యం



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 20:

కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం తమ వినతులు, ఆహ్వానాలను ఎమ్మెల్యే కి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ, “ప్రజల సంక్షేమం మా ప్రధాన ధ్యేయమణి, నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, సమస్యలను పరిష్కరించడానికి ముందడుగు వేస్తామన్నారు. రాబోయే రోజుల్లో కూడా ప్రజల సంక్షేమమే పరమావధిగా పనిచేస్తామని తెలిపారు. కాలనీ వాసులు మాట్లాడుతూ ఎమ్మెల్యే వివేకానంద్ సేవాభావం ఉన్న వ్యక్తి అని ఎల్లప్పుడూ ప్రజల సమస్యలకోసం పోరాడతారన్నారు.

## పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు



ముధోల్,సెప్టెంబర్20(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముధోల్ లోని రబింద్ర, అక్షర, లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో శనివారం తెలంగాణ రాష్ట్ర పండుగ అయిన బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రంగుల రంగుల పూలను పేర్చి బతుకమ్మను తయారు చేశారు. చిన్న పెద్ద అనే తేడా లేకుండా విద్యార్థినులు అందరూ బతుకమ్మ చుట్టూ చేరి ఉత్సాహంతో కోలాటాలు వేశారు. అనంతరం బతుకమ్మను చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో రబింద్ర, అక్షర, లిటిల్ ఫ్లవర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయినాథ్, సుభాష్, నజీబ్, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ థెరిస్సా పాఠశాలలో బతుకమ్మ వేడుక



ఆత్మకూర్ సెప్టెంబర్ 20, (తెలంగాణ పత్రిక):

పూలతో ఆరాధించే అరుదైన పండగ బతుకమ్మను శనివారం సెయింట్ థెరిస్సా పాఠశాలలో విద్యార్థులు జరుపుకున్నారు. ఈనెల 21 నుండి పాఠశాలలకు ప్రభుత్వం దసరా సెలవులు ప్రకటించడంతో పాఠశాలలోనే వివిధ రకాలైన పూలతో బతుకమ్మలను పేర్చి విద్యార్థినీ బాలికలు మహిళా ఉపాధ్యాయుల నేతృత్వంలో నృత్యాలు, కోలాటాలతో బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ జాయిస్, కరస్పాండెంట్స్ రోసీమేరీ, వైస్ ప్రిన్సిపాల్ రోస్మి, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## విశ్రాంతి ఉద్యోగుల సంఘం నూతన మండల అధ్యక్షులు గా. బాస్నపల్లి మల్లయ్య

నూతనకల్ సెప్టెంబర్ 20 (తెలంగాణ పత్రిక )



రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎన్ సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. నూతనకల్ మండల శాఖ అధ్యక్షునిగా బాసినపల్లి మల్లయ్య (పెదనేమిల ), కార్యదర్శిగా ఏ సత్యనారాయణ,కోశాధికారిగా ఎండి ఇమామ్ అలి,గౌరవ కార్యదర్శిగా ఎం లక్ష్మయ్య, ఉపాధ్యక్షుడిగా ఏ రంగారావు,ఉపాధ్యక్షురాలుగా జీ పద్మ, సంయుక్త కార్యదర్శి జగన్మోహన్ రావు,ఆర్గనైజింగ్ కార్యదర్శి యాదయ్య, ప్రచార కార్యదర్శిగా ఐ మల్లయ్య, జిల్లా కౌన్సిల్ మెంబర్ గా ఏ నారాయణరెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కె రవీందర్ రెడ్డి,అమిద్ ఖాన్, నారాయణరెడ్డి, బందు కృష్ణయ్య పాల్గొన్నారు.

## గొల్లపల్లి పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు

దేవరుప్పుల, సెప్టెంబర్ 20 (తెలంగాణ పత్రిక):



మండలంలోని గొల్లపల్లి ప్రాథమిక పాఠశాలలో శనివారం ముందస్తు బతుకమ్మ వేడుకలు విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు రంగు రంగుల పూలను తీసుకువచ్చి బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఆ తర్వాత గ్రామంలోని చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు, ఉపాధ్యాయులు కాజా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు



దేవరుప్పుల, సెప్టెంబర్ 20 తెలంగాణ పత్రిక):

మండల కేంద్రంలోని శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్ పాఠశాలలో శనివారం విద్యార్థులు ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తంగేడు, బంతి, చామంతి తదితర తీరొక్క పువ్వులను పాఠశాలకు తీసుకువచ్చి పాఠశాలల్లో అందంగా బతుకమ్మలను పేర్చారు. ఆ తర్వాత పాఠశాల ఆవరణలో బతుకమ్మలను పెట్టి ఆటపాటలతో హోరెత్తించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ తోటకూరి పాండు కృష్ణ, ప్రిన్సిపాల్ తోటకూరి స్వప్న ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## లక్షెట్టిపేట లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

-ఎం ఎల్ ఏ ప్రేమ్ సాగర్ రావు గారి జన్మదినం పురస్కరించుకొని రక్తదాన శిబిరం

లక్షెట్టిపేట, సెప్టెంబర్ 20,తెలంగాణ పత్రిక :

మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం ఎస్విఆర్ ఫంక్షన్ హాల్లో లో లక్షెట్టిపేట్, దండేపల్లి మండలాల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు ప్రారంభించి రక్తదాతలకు ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డిసిసి జిల్లా అధ్యక్షురాలు సురేఖమ్మ



మాట్లాడుతూ...ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పుట్టిన రోజు సందర్భంగా రక్తదాన చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. రక్తదానం చేసి



ప్రాణదాతలుగా నిలవాలని అన్నారు. రక్తదానంతో ఎన్నో ప్రాణాలను కాపాడవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సెస్ పంపిణీ చేసిన లైన్స్ క్లబ్

దేవరుప్పుల, సెప్టెంబర్ 20 (తెలంగాణ పత్రిక):

దేవరుప్పుల జడ్పీహెచ్ఎస్ లో శనివారం విద్యార్థులకు దేవరుప్పుల లయన్స్ క్లబ్ ప్రతినిధులు స్పోర్ట్స్ డ్రెస్సెస్ పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మద్రి పాపిరెడ్డి జ్ఞాపకార్థం శ్రీ మద్రి పట్టాభి రామ్ రెడ్డి గారి సహకారంతో విద్యార్థులకు రూపాయలు 40,000 విలువ గల స్పోర్ట్స్ డ్రెస్సెస్ అందజేశారు. కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి అధ్యక్షత వహించగా పలువురు వక్తలు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా లయన్స్ ప్రతినిధి మరియు పట్టాభి రామ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదవకుండా ఇష్టపడి చదివి మంచిర్యాంకులు సాధించాలన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని పాఠశాలకు, తల్లిదండ్రులకు అని పేరు సంపాదించి పెట్టాలన్నారు. ఇందుకోసం విద్యార్థులను చక్కగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు.



అందుకు ఉపాధ్యాయులు విద్యార్థులకు చక్కటి బోధనా అందించాలన్నారు. మద్రి రాఘవరెడ్డి ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన కాలంలో తాము ఇక్కడ విద్యను అభ్యసించి పాఠశాలకు మంచి పేరు సంపాదించి పెట్టామన్నారు. అట్టి పేరును నిలబెట్టే విధంగా ఉపాధ్యాయుల తోడ్పాటు ఎంతో అవసరమన్నారు. అనంతరం మద్రి పట్టాభి రామిరెడ్డిని పాఠశాల పక్షాన హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు



ఘనంగా శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు గోలి చిన్న ఉప్పల్ రెడ్డి, ప్రతినిధులు బూత్కూర్ అశోక్ రెడ్డి, ఈదునూరి నరసింహారెడ్డి, గోలి పెద్ద ఉప్పల్ రెడ్డి, ఆకవరం నరసింహారెడ్డి, ఈదునూరి రామచంద్ర రెడ్డి, గడ్డం సత్యనారాయణరెడ్డి, కారు పోతుల సందీప్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలి

-పనులు సకాలంలో పూర్తిచేసి బిల్లులు పొందాలి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 20

జగిత్యాల పట్టణంలోని 5వ వార్డు, 11వ వార్డు ఇందిరమ్మ ఇండ్లను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి విడతలో మంజూరైన ఇండ్ల పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు గ్రౌండింగ్ చేసి పనులు వెంటనే చేపట్టేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.నిరుపేదలైన లబ్ధిదారులకు అవసరమైతే మహిళా సంఘాల మెప్మా ద్వారా రుణాలు అందజేసే విధంగా చూడాలని తెలిపారు.ఇండ్ల నిర్మాణాలకు ఏవైనా సమస్యలు ఉన్నాయా అని లబ్ధిదారులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన 400చదరపు అడుగులకు తగ్గకుండా 600 చదరపు అడుగులకు



మించకుండా ఇళ్ల నిర్మాణం చేపట్టాలని తెలియజేశారు.పనులు సకాలంలో పూర్తిచేసి బిల్లులు త్వరగా పొందాలని లబ్ధిదారులకు తెలిపారు.అదేవిధంగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక ఉచితంగా అందిస్తుందని,రవాణా ఖర్చులు కూలీల ఖర్చులు లబ్ధిదారులే చెల్లించాలని తెలిపారు.జగిత్యాల పట్టణంలో ఇసుక బజార్ ను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని లబ్ధిదారులు వినియోగించుకోవాలని తెలిపారు.నాణ్యత లోపించకుండా సకాలంలో పనులు పూర్తిచేయాలనీ తెలిపారు.లబ్దిదారులతో మాట్లాడి పనులు త్వరగా పూర్తిచేసి బిల్లులు పొందాలని,నాణ్యత ప్రమాణాలను పాటించాలని ఆదేశించారు.ప్రతి ఇంటి బేస్మెంట్ లెవెల్ పూర్తయిన ఇండ్ల ప్రగతిని ఎప్పటికప్పుడు పంపాలన్నారు.అలాగే పూర్తయిన ఇండ్ల ఫినిషింగ్ వారం వారం రిపోర్టు అందించాలన్నారు.టార్గెట్ ప్రకారం ఇంటి నిర్మాణాలు పూర్తి చేయాలని అన్ని యూనిట్స్ ఫాలో కావాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన,వార్డు ఆఫీసర్,క్లస్టర్ ఆఫీసర్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## డి.ఎస్.పి కృష్ణకిషోర్ పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చెయ్యాలి

-మాల మహానాడు తొర్రుర్ మండల అధ్యక్షులు అనపర్తి నగేష్

తొర్రూర్(తెలంగాణ పత్రిక) :

మహబూబాబాద్ జిల్లలో సంవత్సరాలుగా దళిత విద్యార్థి సంఘల నాయకులుగా పనిచేసిన వ్యక్తులపై డిఎస్పి కృష్ణ కిషోర్, పోలీసులు అక్రమ కేసులు బనాయించి మాల మాదిగల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారని తక్షణమే డి.ఎస్.పిపై ఎస్సీ ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చెయ్యాలని మలమహానాడు



నుంచి డిమాండ్ చేశారు.పోలీస్ స్టేషన్లో కులాల పేరుతో దూషిస్తూ మీకెందుకురా ఉద్యమాలు అని హింసించడం జరిగినది ఈ సంఘటనపై కలెక్టర్, ఎస్పీ పూర్తిస్థాయిలో విచారణ జరిపి డీఎస్పీపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డిఎస్పి పై చట్టపర చర్యలు తీసుకొని ఎడల మాల మహానాడు సంఘం నుండి దశల వారి ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు ధర్మయ్య మనోజ్ లక్ష్మిప్రసన్నకుమార్ రవి వెంకటేశ్వర్లు దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ దారులను మోసం చేసిన రేవంత్ రెడ్డి



-వీహెచ్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ స్వామి నాయక్

దేవరుప్పుల, సెప్టెంబర్ 20 (తెలంగాణ పత్రిక):

ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే పెన్షన్ పెంచుతానని పెన్షన్ దారులకు హామీ ఇచ్చి మోసం చేశాడని విహెచ్పిఎస్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ స్వామి నాయక్ అన్నారు. శనివారం మండలం లోని ధరావత్ తండా, పెద్ద తండాలలో గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద పెన్షన్ దారులు వేరువేరుగా నిర్వహించిన మహా ధర్నా, నిరసన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తోందని ఇంతవరకు వికలాంగుల కు, చేయూత పెన్షన్ దారులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేకపోయారన్నారు. పెన్షన్ దారులను మోసం చేసిన రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన ప్రకారం వికలాంగులకు రూపాయలు 6000, చేయూత పెన్షన్ దారులకు 4000 వెంటనే పెన్షన్ పెంచాలన్నారు. వృద్ధులకు,వితంతువులకు,ఒంటరి మహిళలకు,



చేనేత, బీడీ, గీత కార్మికులకు కండరాల క్షీణత వారికి15000 పెన్షన్ పెంచాలని డిమాండ్ చేశారు. పెన్షన్ దారుల పట్ల సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరి పట్ల రానున్న స్థానిక సంస్థల్లో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ధరావత్ తండా గ్రామపంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. ధరావత్ తండా కార్యక్రమంలో ధరావత్ రాజు, రాణి, భూక్య మేయి, బాలమ్మ, పూలమ్మ, పెద్ద తండా కార్యక్రమంలో శ్రీను, తిరుపతి, అతి, లింగన్న, బాలీ, సక్రు, హాచియా,శంకర్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలి

- ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్,
- బిజెపి మాజీ మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం
- అఖిలపక్షం ఆధ్వర్యంలో లబ్ధిదారులను ఎంపిక చేయాలి
- సానుకూలంగా స్పందించిన ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి





ఆత్మకూర్ సెప్టెంబర్ 20, (తెలంగాణ పత్రిక):

ప్రభుత్వ సంక్షేమ పథకాలను అన్ని వర్గాల నిరుపేద అర్హులైన ప్రజలకు అందించాలని ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్,భారతీయ జనతా పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం అన్నారు. శనివారం మండలంలోని నాగయ్యపల్లికి చెందిన ఇందిరమ్మ ఇండ్లు,ఎస్సీ కార్పొరేషన్ రుణాలతో పాటు రాజీవ్ యువ వికాసం , సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకున్న ప్రజలు లబ్ధిదారుల ఎంపికలో తమకు అన్యాయం జరుగుతుందని అఖిలపక్షం ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడించి ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి అర్హులకు న్యాయం చేయాలని ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు.విషయం తెలుసుకున్న ఎస్సై తిరుపతి సంఘటన స్థలానికి వచ్చి ఆందోళనకారులను శాంతింప చేశారు.ఈ సందర్భంగా మాదాసి సురేష్,ఇర్సడ్ల సదానందం మాట్లాడుతూ లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా,గ్రామసభల ద్వారా మాత్రమే జరగాలని,అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అనంతరం అర్హులైన నిరుపేదలకు న్యాయం చేయాలని ఎంపిడిఓ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు.సానుకూలంగా స్పందించిన ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అవకతవకలపై సమగ్ర విచారణ జరుపుతామని అర్హులందరికీ న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ పార్టీ మండల అధ్యక్షుడు బాగాజీ రజనీకాంత్,గ్రామ అధ్యక్షుడు మాదాసి సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు

తెలంగాణ పత్రిక /సెప్టెంబర్ 20 /అడవిదేవులపల్లి :



మండల కేంద్రంలోని రైతు వేదిక దగ్గర మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు దేశంలో రాష్ట్రంలో ఏ ఎమ్మెల్యే చేయని త్యాగాన్ని మన ప్రియతమ నేత మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి చేశారని,నేటి సమాజంలో హంగు ఆర్భాటాలతో నిర్వహించే,వివాహ విందులు వద్దనుకొని వారి కుమారుడి వివాహం తరువాత జరిగే అట్టి రిసెప్షన్ కార్యక్రమాన్ని రద్దు చేసుకొని,నియోజకవర్గ రైతుల అవసరాలను అర్థం చేసుకొని, లక్షమంది రైతులకు ఉచిత యూరియా అందించాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి రెండు కోట్లరూపాయలు చెక్కు ఇవ్వడం పట్ల హర్షం ఇవ్వడంవ్యక్తం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బండి హనుమంతు నాగేశ్వర రావు,లాలు నాయక్ హనుమంతు, కొర్ర అశోక్ నాయక్, గుండాశ్రీను, చిరంజీవి, లచ్చు, వీరంజనేయులు ,హరీష్, మల్లి, ఇట్టేకోటేశ్వరరావు, కాశయ్య, శ్రీను, రామాంజి,పిల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ఎం స్కూల్ లో ముందస్తుగా ఘనంగా బతకమ్మ సంబరాలు

కోదాడ : సెప్టెంబర్ 20 ( తెలంగాణపత్రిక )





ఘనంగా బతుకమ్మ సంబరాలు శనివారం కోదాడ పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని బాలాజీనగర్ లో గల ఎస్ఆర్ఎం స్కూల్ నందు దసరా బొమ్మల కొలువును స్కూల్ ఛైర్మెన్ కేశనేని శ్రీదేవి ప్రారంభించి విద్యార్థులతో బతుకమ్మ పాటలతో కోలాటలాడుతూ సంబరాలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.హిందూ సంప్రదాయాలను, ఆచారాలను ప్రతిబింబించేలాగ, పల్లెటూరి వాతావరణం ఉట్టిపడేలాగా, నాటి తరానికి నేటి తరానికి గల వ్యత్యాసాలను చూపిస్తూ నెలకొండ వారిచే చెక్కతో తయారుచేసిన బొమ్మల కొలువును ప్రదర్శించామని వారన్నారు. అలాగే విద్యార్థులు చేత బతుకమ్మలను తయారు చేపించి ఆటపాటలతో దసరా ఉత్సవాలను ప్రారంభించామని. అలాగే ప్రకృతి నుంచి వచ్చే బతుకమ్మ పువ్వులు ఆకులలో ఉండే ఔషధ గుణాలను సైతం విద్యార్థులకు తెలియపరిచామన్నారు. ఈ స్కూల్1600 మంది విద్యార్థులతో అత్యున్నతమైన విద్యతోపాటు విద్యార్థులలో మానసిక ఉల్లాసాన్ని కలిగే విధంగా ఎస్ఆర్ఎం స్కూల్ ముందుకు వెళుతుందని ఈ సందర్భంగా తెలిపారు. స్కూల్ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు మరియు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సిద్దార్థ విద్యాలయంలో బతుకమ్మ సంబరాలు

-సంస్కృతి సాంప్రదాయాలలో ముందున్న పాఠశాల

భిక్నూర్, సెప్టెంబర్ 20 ( తెలంగాణ పత్రిక )



సిద్దార్థ స్కూల్‌లో బతుకమ్మ సందడి తెలంగాణ సంప్రదాయ పండుగ బతుకమ్మను సిద్దార్థ స్కూల్‌లో ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్న ఈ వేడుకలో పాఠశాల ఆవరణ పూలతోని రంగుల కాంతులా మెరిసిపోయింది. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో బాలికలు, బాలురు బతుకమ్మలను అందంగా అలంకరించారు. చిన్నారులు తమకు నచ్చిన పూలతో బతుకమ్మలు తయారు చేసి, వాటికి ప్రత్యేకంగా రంగులు వేశారు. ఆ తరువాత ఆడపిల్లలు అందరూ కలిసి బతుకమ్మ చుట్టూ తిరుగుతూ పాటలు పాడి ఆడిపాడారు. ఈ సందర్భంగా కరెంస్పాండంట్ సుధాకర్ మాట్లాడుతూ, "బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించే ప్రత్యేక ఆచారం. ఈ ఉత్సవాల ద్వారా పిల్లల్లో ఐక్యత, ఆనందం, సాంస్కృతిక విలువలు పెంపొందుతాయి" అని అన్నారు. పాఠశాల విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో పాల్గొని వేడుకను మరింత అందంగా మార్చారు. కొందరు విద్యార్థులు బతుకమ్మ పాటలు, జానపద నృత్యాలు ప్రదర్శించారు. చివరగా అందరికి పండ్లూ, స్వీట్లు పంచిపెట్టారు. బతుకమ్మ పండుగ స్కూల్‌లో ఉత్సవమయ వాతావరణాన్ని సృష్టించగా, విద్యార్థులు, ఉపాధ్యాయులు మరపురాని జ్ఞాపకాలతో వేడుకను ముగించారు.

# ప్రభుత్వ పాఠశాల లలో మౌళిక వసతులు కల్పించాలి

-పెండింగ్ డిఎ లను విడుదల చేసి, పి.అర్.సి ని వెంటనే ప్రకటించాలి

-టి.పి.టి.యఫ్. డిమాండ్.

కొడిమ్యాల: సెప్టెంబర్ 20 ( తెలంగాణ పత్రిక )




కొడిమ్యాల మండలం రామకిష్టాపూర్ గ్రామంలోనీ మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పలు పాఠశాలలను.తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్( టిపిటిఎఫ్.)సభ్యత నమోదులో భాగంగా శుక్రవారం సందర్శిస్తూ, సమస్యలను సేకరించడం జరిగింది.ఈ కార్యక్రమం లో జగిత్యాల జిల్లా అధ్యక్షులు కొక్కుల రామచంద్రం మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెరగడం మంచి పరిణామం అని, దానికి తగ్గట్టుగా మౌళిక వసతులు కల్పించాలని, అవసరమైన చోట విద్యార్థులు ఉపాధ్యాయ నిష్పత్తి కి అనుగుణంగా ఉపాధ్యాయులను నియమించాలని, ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్ లో ఉన్న.డి ఏ లను విడుదల చేస్తూ, పిఆర్సిని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ప్రమోషన్లలో ఖాళీలు ఏర్పడిన పాఠశాలలో విద్యా వాలంటీర్లను నియమించి విద్యార్థుల భవిష్యత్తు కాపాడాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల గోవర్ధన్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి ప్రాథమిక పాఠశాలకు,తరగతికి ఒక ఉపాధ్యాయుని నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జిల్లా ఉపాధ్యక్షులు సత్యం మాట్లాడుతూ అన్ని ప్రాథమిక పాఠశాలలకు పి.ఎస్.హెచ్.ఎం. పోస్టులను మంజూరు చేసి, డీఈడీతో పాటు బీఈడీ అర్హత కలిగిన ఎస్జీటీ ఉపాధ్యాయులకు కూడా పదోన్నతులు కల్పించాలని కోరారు. ఆర్థిక శాఖ వద్ద పెండింగ్లో ఉన్న అన్ని బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ విధానం రద్దు చేసి వెంటనే ఓ పి ఎస్ ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. మాడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 ద్వారా వేతనాలు చెల్లించాలి.కేజీబీవీ. యూఆర్ఎస్ ఉపాధ్యాయులు. సిబ్బందికి కనీసం మూలవేతనం చెల్లించాలని,మహిళా ఉపాధ్యాయుల మాదిరిగా 27 సెలవులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను అందరిని రెగ్యులర్ చేసి అందరికీ మినిమం టైం స్కేల్ ను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎయిడెడ్ పాఠశాల లను స్వాధీనం చేసుకొని జీరో వన్ జీరో ద్వారా వేతనాలు చెల్లించాలని కోరారు. 317 జీవోలో స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు. పెండింగ్ లో ఉన్న స్పౌజ్ కేటగిరి ఉపాధ్యాయులకు వెంటనే న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇట్టి కార్యక్రమంలో మండల బాధ్యులు డానియల్ మాట్లాడుతూ పాఠశాలలో పనిచేయుచున్న స్కావెంజర్ వేతనాలు వెంటనే చెల్లించాలని కోరారు .ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రాజేష్ ,మండల కార్యవర్గ సభ్యులు ఉమేష్, రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## బీరప్ప ఆలయాన్ని ధ్వంసం చేసిన దుండగులు





నిర్మల్ జిల్లా లోకేశ్వరం సెప్టెంబర్ 20 (తెలంగాణ పత్రిక):

గుర్తుతెలియని దుండగులు బీరప్ప ఆలయాన్ని ధ్వంసం చేసిన ఘటన శుక్రవారం లోకేశ్వరం మండలంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని రాయపూర్ కాండ్లీ గ్రామంలో రెండేళ్ల క్రితం బీరప్ప ఆలయాన్ని నిర్మించడం జరిగింది. అయితే శుక్రవారం రాత్రి గుర్తు తెలియని కొందరు దుండగులు బీరప్ప ఆలయం పైకి ఎక్కి గోపురం తో పాటు అక్కడక్కడ ఆలయాన్ని ధ్వంసం చేశారు. శనివారం అటుగా వెళ్లే రైతులు ధ్వంసం అయినా ఆలయాన్ని గమనించి గ్రామస్తులకు తెలియజేయడంతో ఆలయాన్ని పరిశీలించిన గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలాన్ని పరిశీలించిన లోకేశ్వరం ఎస్ఐ అశోక్ గ్రామస్తుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. దుండగులను త్వరలోనే పట్టుకుని చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.ద

## ఈనెల 22న పెద్దపల్లిలో జిల్లా స్థాయి చదరంగ పోటీలు

పెద్దపల్లి,ఆర్సి సెప్టెంబర్ 20 (తెలంగాణ పత్రిక)



పెద్దపల్లి జిల్లా చదరంగ సమైక్య పడాల నాగరాజు ఆధ్వర్యంలో ఈ నెల 22 సోమవారం రోజున పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని అమర్చంద్ కళ్యాణమండపం (రిక్రియేషన్ క్లబ్) కీర్తిశేషులు పడాల చిన్న మల్లయ్య గౌడ్ జ్ఞాపకార్థం జిల్లా స్థాయి చదరంగం పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎలిగేడు మండల చదరంగం సమైక్య ప్రధాన కార్యదర్శి తాటిపల్లి సతీష్ బాబు తెలిపారు. చదరంగం క్రీడాకారులు సోమవారం ఉదయం 9 గంటలకు 100 రూపాయలు ఎంట్రీ తో నమోదు చేసుకోవాలని అన్నారు. క్రీడాకారులకు మధ్యాహ్న భోజన వసతి కల్పించినట్లు వారు తెలిపారు.క్రీడాకారులు పాల్గొని తమ తమ ప్రతిభ కనబరచుకోవాలని ఆయన కోరారు.గెలుపొందిన మొదటి ఎనిమిది మంది క్రీడాకారులకు 6,000/- వేలు నగదు బహుమతి తో పాటు పాల్గొన్న ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్ అందజేయడం జరుగుతుందని అన్నారు. వివరాలకు సతీష్ బాబును 9494364360 సంప్రదించాలని వారు కోరారు.

## గుంతల రోడ్డు బాగు చేసిన గ్రామ ప్రజలు

భిక్నూర్, సెప్టెంబర్ 20 ( తెలంగాణ పత్రిక )



భిక్నూర్ పట్టణ కేంద్రంలో భారీ వర్షాల కారణంగా రోడ్డులో గుంతలు పడి ప్రమాదకరంగా మారింది. చాలా పత్రికలలో వచ్చినప్పటికి ఏ అధికారులు నివారణ చర్యలు చేపట్టలేదు. కొందరు ప్రజలు ఎవరో వస్తారు ఎదో చేస్తారు అని ఎదురు చూడలేదు భాద్యతగా ముందుకు వచ్చి రోడ్డు గుంతలు పూడ్చి ఆదర్శంగా నిలిచారు.గడ్డమీది సత్య నారాయణ, మ్యాదరి కిషన్, నరేష్, సురేష్ మ్యాదరి ప్రవీణ్, రాము కలిసి ఈ పని చేసి అందరికి ఆదర్శంగా నిలిచారు.

## ఫోటో ఎక్స్పో కి తరలిన భిక్నూర్ మండల ఫోటో గ్రాఫర్స్



భిక్నూర్, సెప్టెంబర్ 20 ( తెలంగాణ పత్రిక )

హైదరాబాద్ లో నార్సింగి లో ఓం కన్వెన్షన్ హాల్ లో జరిగిన ఫోటో ఎక్స్పో కి భిక్నూర్ మండల యూనియన్ తరపున ఫోటో గ్రాఫర్స్ తరలి వెళ్లడం జరిగింది. ఇట్టి ఎక్స్పో కి రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 4000 మంది సందర్శకులు వచ్చారు. భిక్నూర్ నుండి తరలి వెళ్లిన మండల నాయకులలో అధ్యక్షులు శమీర్ ప్రత్యేకంగా స్టేట్ అధ్యక్షులు హుస్సేన్ తో మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా లో జరుగుతున్న కార్యక్రమాలు వివరించారు అలాగే రాష్ట్ర వ్యాప్తంగా అమలవుతున్న కుటుంబ భరోసా పథకంలో కామారెడ్డి జిల్లా ముందుంది అని అలాగే చాలా బాగా అమలవుతుంది అని తెలియజేసారు. ఇట్టి కార్యక్రమం లో భిక్నూర్ మండల0 నుండి శ్రావణ్, శ్రీనివాస్, అసం సిద్దరాములు, మాచారెడ్డి మండలం నుండి సంతోష్ పాల్గొన్నారు.

## సైదాబాద్ పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులకు ఘన సన్మానం



హుజురాబాద్ సెప్టెంబర్ 20 (తెలంగాణ పత్రిక)

జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జమ్మికుంట మండల ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపిక కాబడిన బి స్వప్న ను మండల్ టి ఎల్ ఏం మేళాలో ఉత్తమ ప్రదర్శన కనబర్చిన అనూష ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం, పిల్లలు పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయులు చాలా చక్కగా పనిచేస్తున్నారని కొనియాడడం జరిగింది. పాఠశాల బృందం తరపున సన్మానం పొందిన ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. ప్రధాన ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలియజేస్తూ ఉపాధ్యాయులకు స్వేచ్ఛ వాతావరణం లో పిల్లలకు తరగతులను బోధించే వెసులుబాటు కల్పిస్తున్న ప్రధానోపాధ్యాయులకు మరొకసారి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగయ్య ఉపాధ్యాయ బృందం రామ్ రెడ్డి ,జయ ,స్వప్న ,అనూష మరియు పిల్లలు పాల్గొన్నారు.

## పీఎం శ్రీ బాలుర పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు




కోదాడ : సెప్టెంబర్ 20 ( తెలంగాణ పత్రిక ).

పిఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏక్ బారత్, శ్రేష్ట భారత్ కార్యక్రమంలో భాగంగా శనివారం దసరా ఉత్సవాలు, బతుకమ్మ పండగ సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీను ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థినీలు ఉపాధ్యాయురాలు బతుకమ్మలు పేర్చి, గౌరీ పూజ చేసి,తెలంగాణ బతుకమ్మ పాటలతో ఉత్సాహంగా, కోలాటాలు సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోదాడ మండల విద్యాధికారి ఎండి సలీం షరీఫ్ పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి మార్కండేయ ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ నిర్వాహకురాలు పద్మావతి పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## బొల్లారం రైల్వే స్టేషన్ దగ్గర పట్టాలపై వెళ్తుండగా విషాదం

-ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి...

-మరో యువకుడి పరిస్థితి విషమం..



సికింద్రాబాద్/కంటోన్మెంట్ సెప్టెంబర్20 తెలంగాణ పత్రిక :

పట్టాలపై నడుచుకుంటూ వెళ్తున్న ముగ్గురు యువకులను ఢీకొట్టిన రైలు ఢీకొనడంతో ఇద్దరు యువకులు అక్కడి కక్కడే మృతి చెందారు.మరొకరి పరిస్థితి విషమం ఉంది. మృతులు కారా?నా,మచ్చ బొల్లారం వాసులు గా గుర్తింపు.రైలుపట్టాలపై నడుచుకుంటూ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్టు స్థానికులు తెలియజేశారు.రైల్వే పోలీసులు సమాచారం అందుకున్న వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈఘటనపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు..

## విజ్డం హై స్కూల్ లో ఘనంగాముందస్తు దసరా, బతుకమ్మ సంబరాలు

రాయికల్ సెప్టెంబర్ 20(తెలంగాణ ప్రతిక):



జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని విజ్డం హై స్కూల్ లో ముందస్తు దసరా, బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు అందరూ రంగు రంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి,కోలాటం,ఆటపాటలతో పట్టణంలో ఊరేగింపు నిర్వహించి ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి మాట్లాడుతూ పండుగ అంటే దేవుళ్లను పూలతో పూజిస్తారు కానీ పూలనే పూజించే పండుగ మన బతుకమ్మ పండుగ అని,బతుకమ్మ" అంటే "జీవితాన్ని ఆహ్వానించు" అని అర్థం అన్నారు. ఇది తెలంగాణకు ప్రత్యేకమైన పండుగ, ముఖ్యంగా స్త్రీలచే జరుపుకోబడుతుందని ఈ పండుగలో పార్వతి దేవి (గౌరీదేవి)ని పూజిస్తారు, ప్రకృతిని గౌరవిస్తారు మరియు భూమి, నీటితో మానవులకున్న సంబంధాన్ని జరుపుకుంటారన్నారు.బతుకమ్మ తెలంగాణ ప్రజల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో పాఠశాల డైరెక్టర్ నివేదిత రెడ్డి, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# శ్రీ విద్యానికేతన్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు

నల్లబెల్లి సెప్టెంబర్ తెలంగాణ పత్రిక





శ్రీ ఆదర్శవాణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ నల్లబెల్లి బ్రాంచ్ శ్రీ విద్యానికేతన్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ దసరా వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ ఆదర్శవాణి విద్యా సంస్థల చైర్మన్ నాగనబోయిన రవి మాట్లాడుతూ భాద్రపద మాసంలోని అమావాస్య రోజు ప్రారంభమయ్యే బతుకమ్మ వేడుకలు దుర్గాష్టమి వరకు కొనసాగుతాయి ఇప్పుడు బతుకమ్మ పండుగ దేశవ్యాప్తంగా ప్రతి ఆడపడుచు తిరొక్క పువ్వులతో చేసుకునే పండుగ గతంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆడపడుచులు బతుకమ్మ పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించుకునేవారు ఈ సందర్భంగా ప్రకృతిలోని ఆరాధించే అందమైన పండుగ బతుకమ్మ, ఈ పండుగ సందర్భంగా ఆడబిడ్డలు పూలను పూజించడం గొప్ప సాంప్రదాయం ఇది ఒక తెలంగాణకు మాత్రమే సొంతం. తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని సూచించే పూల వేడుక బతుకమ్మ పండుగ, ఈ సందర్భంగా మీకు మీ కుటుంబ సభ్యులకు బతుకమ్మ మరియు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. అంతేకాకుండా పిల్లలకు సాంప్రదాయాల పట్ల అవగాహన ఏర్పాటు కొరకు పాఠశాలలో రావణాసుర వద రాక్షస వధ ను నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ బత్తిని కవితా బిక్షపతి ప్రిన్సిపాల్ మాడిశెట్టి సుధాకర్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణలో సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీక

-భాష్యం విద్యా మందిర్ లో ముందస్తు బతుకమ్మ పండుగ సంబరాలు

వెల్దుర్తిమండలప్రతిని సెప్టెంబర్,20(తెలంగాణ పత్రిక):





తెలంగాణలో సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని. ఆడపిల్లలు ఆడపడుచులు మహిళలు బతుకమ్మ పండుగను తొమ్మిది రోజుల పాటు ఘనంగా జరుపుకుంటారు. ఈ క్రమంలో శనివారం వెల్దుర్తి మండల కేంద్రంలో భాష్యం విద్యా మందిర్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. చిన్నారులు వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి ఉపాధ్యాయులతో కలిసి బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. తెలంగాణలో జిల్లాలోని ప్రతి పట్టణం పల్లెల్లో జరగనున్న బతుకమ్మ సంబరాలను పురస్కరించుకొని ఉత్సవాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడానికి ముందస్తు సంబరాలు నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ గోవర్ధన్ రెడ్డి తెలిపారు. తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే బతుకమ్మ సంబరాల వేడుకల నిర్వహణపై స్థానికులు విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఆటపాటలు అలరించాయి ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిన్నారులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు బతుకమ్మ పండగ శుభాకాంక్షలు

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 20 (తెలంగాణ పత్రిక):



తెలంగాణ సంస్కృతి , సాంప్రదాయలకు ఆడపడుచులు ఔన్నత్యానికి ప్రతీకైనా బతుకమ్మ పండుగను జిల్లా ప్రజలందరు సంతోషంగా జరుపుకోవాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరిశ్ రావు అన్నారు. బతుకమ్మ పండుగా ప్రారంభోత్సవం సందర్భంగా ప్రజలకు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు గారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమావాస్య నుండి తొమ్మిది రోజుల పాటు అడపచులు అందరూ కలిసి ఆడుకునే గోప్ప పండగ బతుకమ్మ అని.. దేశంలోనే పూలను పూజించి, ప్రకృతిని ప్రేమించే గొప్ప పండుగ బతుకమ్మ అని అలాంటి సంస్కృతి మన తెలంగాణ రాష్ట్రంలో ఉందన్నారు.. మహిళలను గౌరవిస్తూ వారి ఔన్నత్యాన్ని చాటి చెప్పే గొప్ప పండుగ బతుకమ్మ అన్నారు. తెలంగాణ తొలి సిఎం కేసీఆర్ హాయంలో బిఆర్ఎస్ ప్రభుత్వం బతుకమ్మ పండుగను అధికారికంగా నిర్వహించిందని రాష్ట్ర పండుగగా గుర్తించిందన్నారు. ప్రతి ఏటా తెలంగాణ ప్రభుత్వ బతుకమ్మ కానుకగా కెసిఆర్ ఆడపడుచులకు చీరల పంపిణీ చేశామని గుర్తు చేశారు. ఈ పండుగను ప్రజలందరు వేడుకగా, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరారు.

## తంగేడు పువ్వు కేవలం ఒక పూవు మాత్రమే కాదు, ఇది తెలంగాణ సంస్కృతి, సంప్రదాయం

-తంగేడుపువ్వు ప్రత్యేకతలు

వెల్దుర్తిమండలప్రతిని సెప్టెంబర్,20(తెలంగాణ పత్రిక):



బతుకమ్మ పండుగలో బతుకమ్మను అలంకరించడానికి తంగేడు పువ్వులను ప్రధానంగా ఉపయోగిస్తారు. ఈ పండుగలో దీనికి ప్రత్యేకమైన స్థానం ఉంది. ఇది ప్రకృతిని, జీవవైవిధ్యాన్ని సూచిస్తుంది. ఆయుర్వేదం:-తంగేడు పువ్వు ఆయుర్వేదంలో కూడా చాలా ఉపయోగపడుతుంది. దీనిని డయాబెటిస్, చర్మ వ్యాధులు, మూత్రపిండాల సమస్యల చికిత్సకు వాడతారు. ఔషధ గుణాలు:- ఈ పువ్వులో యాంటీఆక్సిడెంట్, యాంటీ-ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. ఇది శరీరంలోని విషపదార్థాలను తొలగించడంలో సహాయపడుతుంది. పర్యావరణ ప్రాముఖ్యత:- తంగేడు మొక్క కరువును తట్టుకొని పెరుగుతుంది. ఇది నేల క్షీణతను నివారిస్తుంది. ఇది పర్యావరణ సమతుల్యతకు సహాయపడుతుంది. బతుకమ్మ పండుగలో తంగేడు పువ్వు: బతుకమ్మ పండుగ సమయంలో, తంగేడు పువ్వులు గ్రామాల్లో, పొలాల్లో, అడవుల్లో విరివిగా లభిస్తాయి. మహిళలు ఈ పువ్వులను సేకరించి వాటితో బతుకమ్మను అందంగా అలంకరిస్తారు. ఈ పువ్వులు లేకపోతే బతుకమ్మ పండుగ అసంపూర్ణంగా భావిస్తారు. తంగేడు పువ్వు కేవలం ఒక పూవు మాత్రమే కాదు, ఇది తెలంగాణ సంస్కృతి, సంప్రదాయం, ప్రజల జీవన విధానంలో ఒక భాగం. ఇది పవిత్రత, అందం, ఆరోగ్యానికి ప్రతీక

# ఆలయ ధ్వంసానికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలి

- మాజీ జెడ్పీ చైర్మన్ లోలం శ్యాంసుందర్

నిర్మల్ జిల్లా లోకేశ్వరం సెప్టెంబర్ 20 (తెలంగాణ పత్రిక):



మండలంలోని రాయపూర్ కాండ్లీ గ్రామంలో శుక్రవారం బీరప్ప ఆలయ గోపురాన్ని గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేసిన విషయాన్ని తెలుసుకున్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ జెడ్పి చైర్మన్, భారత రాష్ట్ర సమితి ముధోల్ నియోజకవర్గ సమన్వయ కర్త లోలం శ్యామ్ సుందర్ శనివారం రాయపూర్ కాండ్లీ గ్రామానికి చేరుకొని బీరప్ప ఆలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దసరా నవరాత్రి ఉత్సవాల ముందర దుండగులు ఇలాంటి ఆలయ ధ్వంసానికి పాల్పడడం దురదృష్టకరమన్నారు. ఇలాంటి దుశ్చర్యకు సాహసించిన దుండగులను పోలీసులు పట్టుకొని కఠినంగా శిక్షించాలని కోరారు. ఆయన వెంట పిఎసిఎస్ చైర్మన్ రత్నాకర్ రావు, డైరెక్టర్ సోమ సుధీర్ రెడ్డి, నాయకులు బోడ్కె సాయన్న,నాలం గంగయ్య, సందీప్ మరియు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## పుల్లెల పవన్ కుమార్ సొల్లు అజయ్ వర్మలకు సన్మానం

కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 19:



కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండల కేంద్రంలో శనివారం మున్నూరు కాపు సంఘము అధ్యక్షుడు బొడ్డు బాలయ్య ఆధ్వర్యంలో మానేరు వాగు పై వంతెన కోసం 77 కోట్ల నిధులు మంజూరు చేయడానికి కరీంనగర్ ఎంపీ, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు పలుమార్లు విజ్ఞప్తి చేసి చర్చలు జరిపిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పుల్లెల పవన్ కుమార్ రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మలకు శాలువాతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్బంగా జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి చిట్కూరి అనంతరెడ్డి బ్రిడ్జి కొరకు కృషి చేసిన బండి సంజయ్ కవ్వంపల్లి సత్యనారాయణలకు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పుల్లెల నందయ్య గొల్లపల్లి రవి పుల్లెల మల్లయ్య కొట్టే భూమయ్య పుల్లెల మీనయ్య బోడ మాధవ రెడ్డి పుల్లెల తిరుపతి తోట శ్రీధర్ పుల్లెల రాము పుల్లెల జగన్ మోహన్ శంకర్ గ్రామ ప్రజలు, వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# భారతదేశ సంస్కృతిక ఏకతను ప్రతిబింబించేదే "ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్"








**-ప్రధానోపాధ్యాయులు: నటరాజు**

వాంకిడి, సెప్టెంబర్ 20 (తెలంగాణ పత్రిక):

వాంకిడి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్" కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు నటరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలన చేసి సరస్వతి చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇది భారతదేశ సంస్కృతిక ఏకతను ప్రతిబింబించే కార్యక్రమమని ప్రధానోపాధ్యాయులు చెప్పారు. వివిధ రాష్ట్రాల సంస్కృతుల మధ్య అవగాహన పెంచటమే దీని ముఖ్య ఉద్దేశమని తెలిపారు. విద్యార్థులలో చిన్నతనం నుంచే దేశభక్తి, ఐక్యతా భావాలను పెంపొందించడానికి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సాంస్కృతి కార్యక్రమంలో విద్యార్థులు ఉపన్యాసాలు, పాటలు, నృత్యాలతో తమ ప్రతిభను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య సాగింది. అనంతరం నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ లో విద్యార్థులు వండిన వంటకాలు ఉపాధ్యాయులు ఆస్వాదించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా చేశారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వ లక్ష్యం







**-నియోజకవర్గ ప్రజల కోసం నిరంతం పని చేస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం**

**-ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులు పంపిణీలో రాష్ట్రంలో పెద్దపల్లి ప్రత్యేక స్థానం.**

**-ప్రజలందరూ ప్రభుత్వ ఆసుపత్రి లోని సేవలను సద్వినియోగం చేసుకోవాలి..**

**-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 20 ( తెలంగాణ పత్రిక )

పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని నందన గార్డెన్స్ లో పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలోని 820 మంది సీ.ఎం.ఆర్.ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయనిది) లబ్ధిదారులకు రూ.2,64,06,900/- (రెండు కోట్ల అరవై నాలుగు లక్షల ఆరు వేల తొమ్మిది వందలు) విలువ గల చెక్కులను పెద్దపల్లి మండల పట్టణానికి సంబంధించిన 133 మంది కళ్యాణ లక్ష్మి - షాది ముబారక్ లబ్ధిదారులకు రూ.1,33,15,428/- (ఒక కోటి ముప్పై మూడు వేల పదిహేను వేల నాలుగు వందల ఇరవై ఎనిమిది) విలువ గల చెక్కులనుఎమ్మెల్యే స్థానిక తహసీల్దార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పంపిణీ చేశారు అనంతరం ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ. పెద్దపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 820 మంది లబ్ధిదారులకు రూ.2.64 కోట్ల రూపాయల విలువ గల చెక్కులను మరియు పెద్దపల్లి మండలం, పట్టణానికి సంబంధించిన 133 మంది లబ్ధిదారులకు రూ.1.33 కోట్ల విలువ గల చెక్కులను స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేయడం జరిగిందని పేద ప్రజల ఆనందమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పెద్దపల్లి నియోజకవర్గాన్ని అగ్రగామిగా నింపేందుకు అహర్నిశలు కష్టపడుతున్నామని తెలిపారు. ప్రవేటు ఆసుపత్రులకు ధీటుగా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యసేవలను అందిస్తుందని ప్రభుత్వ ఆసుపత్రి సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రిని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తూ ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో జిల్లా కలెక్టర్ మేము నిరంతరం పని చేస్తున్నామని గుర్తు చేశారు. కోట్ల రూపాయలను వెచ్చించి అధునాతన హంగులతో ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకలకు ఆధునీకరణ చేస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకునే వారికి అన్ని రకాల సౌకర్యాలను తమ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేశామని ప్రజలందరూ స్వేచ్ఛగా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఆసుపత్రులపై దృషి సారించి వాటిని అభివృద్ధి పరుస్తున్నారని ప్రజలందరూ ప్రభుత్వ ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పెద్దపల్లి నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి తహసీల్దార్ రాజయ్య, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు ఈర్ల స్వరూప, మినుపాల ప్రకాష్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్య కళశాలలో సీటు సాధించిన సింగూరు ముప్ప గ్రామానికి చెందిన ఓ నిరుపేద విద్యార్థి

సంగారెడ్డి సెప్టెంబర్ 20 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లారాయికోడ్ మండలంసెప్టెంబర్ ఎన్ని కష్టాలు చుట్టుముట్టినా సరే మనం అనుకున్నది ఎప్పటికైనా సాధించాలి అన్న సంకల్పం ఉంటే ఎంతటి కష్టాన్నైనా దాటి గమ్యాన్ని చేరగలం అని ఈ విద్యార్థిని నిరూపించింది. నిట్లో టాప్ ర్యాంకు సాధించిన ఈ విద్యార్థిని విజయం గురించి తెలుసుకుందాం. సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం పిపడ్ పల్లి గ్రామం లో నిరుపేద కుటుంబానికి చెందిన పన్నిగారి సిమోహన్ సంగీత దంపతులకు కూతురు నిహారిక, కొడుకు ఆకాష్ వంశీ లకు జన్మించారు. తండ్రి బహుజనల కొరకు పోరాటం కొనగిస్తూ తల్లి గృహిణి కాగా నిహారికను రామక్కపెట్ లోని గురుకుల విద్యాలయంలో 6వ తరగతి 10వతరగతి వరకు చదివించారు.ఇంటర్ వికారాబాద్ లోని కొత్తగాడి గురుకుల కళాశాలో చదివించారు. అనంతరం NEET UG పరీక్ష క్రాక్ చేసి కుటుంబంలో అవధులు లేని



ఆనందాన్ని నింపింది. నిహారిక నీట్ పరీక్షలో 720 మార్కులకు 419 స్కోర్తో విజయం సాధించింది. సెంట్రల్ ర్యాంక్ 1,79,700 రాగా స్టేట్ ర్యాంక్ 3,549 సాధించింది. ఈ విషయం తెలియగానే రాయికోడ్ మండలంలోని ప్రజలందరూ ఆమెను అభినందనలతో ముంచెత్తుతున్నారు.నిహారిక ఇంటి ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రమే. తండ్రి పన్నిగారి మోహన్ బహుజనుల ఏకం కొరకు నిరంతరం పోరాటం సాగిస్తున్నారు.ఒకవైపు ప్రజలకు సేవాలందిస్తూ కుటుంబ భారాన్ని మోస్తూన్నారు. తన ఇంటి పరిస్థితులు బాగులేకపోయిన తనకుమార్తె మొదటి ప్రయత్నం లోనే నీట్ పరీక్షలో ఉత్తీర్ణత సాదించిందన్నారు.ఇప్పుడు తన కుమార్తె ఎంబీబీఎస్ చేయాలనే కలను సాకారం చేసుకుంటున్నాదన్నారు. నీట్ పరీక్షలో తన కుమార్తె విజయం సాధించడంతో ఆ తల్లిదండ్రుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. పన్నిగారి నిహారిక మీడియాతో మాట్లాడుతూ... ఇంటిలోని పరిస్థితులు ఘోరంగా ఉన్నాయి.అయిన పగలనక రాత్రనక కష్టపడి చదివాను.ఓటమిని ఎప్పుడు ఒప్పుకోలేదు. ఎంబీబీఎస్ డాక్టర్ గా పేదలకు వైద్య సేవలు అందిస్తాను అని తెలిపింది.

# పాతులోతు దస్సి మృతికి ప్రభుత్వమే నైతిక బాధ్యత వహించాలి

**-మాజీ ఎంపీపీ బాలాజీ నాయక్**

తెలంగాణ పత్రిక/ సెప్టెంబర్ 20/ అడవిదేవులపల్లి :

యూరియా తొక్కిసలాటలో మహిళ రైతు గాయాల పాలై మృతి చెందిన పాతలోత్ దస్సి కుటుంబానికి తక్షణమే ప్రభుత్వం 50 లక్షల నష్టపరిహారం మరియు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని అడవిదేవులపల్లి మాజీ ఎంపీపీ ధనావత్ బాలాజీ నాయక్, స్థానిక మాజీ సర్పంచ్ కొత్త మర్రెడ్డి, మరియు బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను నాయక్, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు... శనివారం అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని స్థానిక మాజీ సర్పంచ్ కొత్త మర్రెడ్డి నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ బాలాజీ నాయక్ మాట్లాడుతూ యూరియా కోసం ప్రతిరోజు రైతులు గంటల తరబడి తమతమ వ్యవసాయ పనులు వదులుకొని వచ్చి పంటలను బతికించుకోవాలని ఆరాటంతో యూరియా కేంద్రాల వద్ద క్యూలో నిలబడుతుంటే రైతుల గోస ప్రభుత్వానికి కనబడటం లేదా అని అన్నారు అలాగే ఒక మహిళ రైతు యూరియా కట్టల కోసం వెళ్లి తొక్కిసలాటలో మృతి చెందితే ఆ మహిళ కుటుంబాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు పరామర్శించకుండా స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



చిత్రపటానికి పాలాభిషేకం చేయడం తగదు అన్నారు గత మా పదేళ్ల పాలనలో ముందస్తుగా ఏ రైతుకి యూరియా కొరత లేకుండా ప్రతి రైతుకు అందజేశామని అన్నారు. ఇప్పటికైనా తక్షణమే ప్రభుత్వం స్పందించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా,మండల కేంద్రంలోనే కాకుండా ప్రతి గ్రామాలలో కూడా యూరియా సరఫరా కౌంటర్లను ఏర్పాటు చేయాలని అన్నారు. అధికార పార్టీ నాయకులే రైతులా మిగతావారు రైతులు కాదా.. ఇందుకు నిరూపిస్తూ గురువారం బాల్నేపల్లిగ్రామంలో అర్ధరాత్రి సమయంలో ఒక లారీ యూరియా ను తమ తమ నివాసాలకు తరలింపు చేసుకున్నారని. ఆరోపించారు .ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కుర్ర సేవ నాయక్ మాజీ సర్పంచులు కుర్ర బీమా నాయక్ మరియు పెరుమాళ్ళ శ్రీనివాస్ బండి వెంకటేశ్వర్లు కేశ బోయిన కొండలు, Anav జాన్, నాగరాజు, పచ్చిపాల లింగయ్య,పుల్లారావు, స్వామి నాయక్ తదితరులు పాల్గొన్నారు

# చార్ల మాణయ్య ఐదో వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి



నర్సాపూర్ ప్రతినిధి సెప్టెంబర్ :20(తెలంగాణ దిన పత్రిక)

చార్ల మాణయ్య ఐదో వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి నీవాళ్లు అర్పించిన మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి హత్నూర మండలం లింగాపూర్ గ్రామంలో విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి వారిని గుర్తు చేసుకున్న మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి అదేవిధంగా వారు కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు ఎంతో గొప్పవని నర్సాపూర్ నియోజకవర్గంలో గొప్ప నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకులు బీసీ నాయకులు బండారి గంగాధర్ , శివంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ , లింగాపూర్ గ్రామ సర్పంచ్ లక్ష్మీ , శ్రీనివాస్ రెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకులు చర్ల సందీప్, చర్ల మణిదీప్, సోహెల్ భాయ్,రవి యాదవ్, సాయి శరన్ గౌడ్, చిరంజీవి బెస్త,చర్ల ఆంజనేయులు, లొంక చందు, శ్రీశైలం తదితరులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మండలంలోని పాఠశాలల్లో శనివారం బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిపారు



వాంకిడి, సెప్టెంబర్ 20 (తెలంగాణ పత్రిక):-

దసరా సెలవుల నేపథ్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ముందుగానే ఉత్సవాలను నిర్వహించారు. పూలతో అందంగా బతుకమ్మలు సిద్ధం చేసి,



తెలంగాణ సంప్రదాయాలు ప్రతిబింబించారు. బతుకమ్మను పూజించి, చుట్టూ కోలాటాలు ఆడి, పాటలు పాడారు. ఈ సంబరాల్లో విద్యార్థినులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం చిక్లి వాగులో బతుకమ్మను నిమజ్జనం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నటరాజు, సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు.

## బస్టాండ్ పరిసరాలను పరిశీలించిన ఎమ్మెల్యే మాధవ రెడ్డి

నర్సంపేట సెప్టెంబర్ తెలంగాణ పత్రిక :

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట బస్టాండ్ ని వరంగల్ రీజినల్ మేనేజర్ విజయబాను తో కలసి పరిసరాలను పరిశీలించి ప్రయాణికులకు మెరుగైన



సౌకర్యం కొరకు బస్టాండ్ అభివృద్ధి కొరకు పలు సూచనలు, సలహాలు సూచించడం జరిగింది. వీటితో పాటు జల్లి, నెక్కొండ బస్టాండ్ లను కూడా పరిశీలించి వాటి అభివృద్ధికి పలు సూచనలు చేయడం జరిగింది.

# పిల్లలకు ప్రత్యేక వైద్య శిబిరం




మంగపేట,సెప్టెంబరు,20(తెలంగాణ పత్రిక):

మండలంలోని చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం డాక్టర్ యమున ఆధ్వర్యంలో పిల్లలకు ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ మధ్య శిబిరానికి పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ వంశీకృష్ణ పిల్లలకు పరీక్షలు నిర్వహించి పిల్లలకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఉద్దేశించి డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ చిన్న పిల్లలు రోగాల బారిన పడకుండా కాపాడుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులది పిల్లల ఆహారపు అలవాట్లు మారుస్తూ పోషకపు ఆహారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యమున డాక్టర్ వంశీకృష్ణ పద్మ ఆశలు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా నిజన్



## ఇందూరు హై స్కూల్లో అంబురాన్నంటిన బతుకమ్మ విజయదశమి సంబరాలు



తెలంగాణ పత్రిక బోధన్ సెప్టెంబర్.20.



నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని ఇందూర్ హైస్కూల్లో తెలంగాణ బతుకమ్మ సంబరాలు చాలా ఘనంగా నిర్వహించారు ఇట్టి బతుకమ్మ తెలంగాణ ఆడపడుచులకు పెద్ద పండగ కాబట్టి మహిళా ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు కోలాటం ఆడుతూ బతుకమ్మ పాటలు పాడుకుంటూ బతుకమ్మ పండుగను చాలా ఘనంగా నిర్వహించుకున్నారు అనంతరం నిజాంబాద్ నుండి జోయాలుకాస్ వారు లక్కీ డ్రా ప్రోగ్రాం కూడా నిర్వహించారు ఇందులో కొంతమంది మహిళలకు ఒక ప్రేస్ రిపోర్టర్ కు లాటరీలో. బహుమతి గెలుపొందడం జరిగింది ఈరోజు నిర్వహించిన బతుకమ్మ ప్రోగ్రాం లో ముఖ్యఅతిథిగా ఇందూర్ హై స్కూల్ కరస్పాండెంట్ కిషోర్ కుమార్ గారి ఆధ్వర్యంలో నిర్వహించారు.

## గ్రామ పంచాయతీ రికార్డులను తనిఖీ చేసిన ఎంపీఈఓ




నిర్మల్ జిల్లా లోకేశ్వరం సెప్టెంబర్ 20 (తెలంగాణ పత్రిక):

మండలంలోని పిప్రి, నగర్,గడ్చందా గ్రామ పంచాయతీ రికార్డులను శనివారం మండల పంచాయతీ అధికారి సురేష్ చందర్ గౌడ్ తనిఖీ చేశారు. ప్రస్తుత వర్షాకాలంలో గ్రామపంచాయతీ పరిధిలో ఎక్కడ కూడా నీటి నిల్వలు ఉండకుండా తగిన చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. అలాగే పంచాయతీ పరిధిలో పారిశుద్ధ్యం, మురికి కాలువలలో బ్లీచింగ్ పౌడర్ వేసి అంటువ్యాధులు ప్రబలకుండా అవసరమైన చర్యలు తీసుకొని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. గ్రామపంచాయతీ రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. అదేవిదంగా గడ్చంద గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మరియు సెగ్రిగేషన్ షెడ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## మాదాపురం పిఎస్ లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

దేవరుప్పుల, సెప్టెంబర్ 20 (తెలంగాణ పత్రిక):



మండలంలోని మాదాపురం ప్రాథమిక పాఠశాలలో శనివారం ముందస్తుగా బతుకమ్మ పండుగ వేడుకలను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మలు అలంకరించి, సాంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. బతుకమ్మ సంబరాన్ని ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు నల్ల లలిత బతుకమ్మ పండుగ ప్రాధాన్యత గురించి వివరించారు. ప్రకృతి, పూలు, మహిళా శక్తికి ప్రతీక అని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ విద్యార్థుల్లో సాంస్కృతిక విలువలు పెంపొందించే దిశగా పాఠశాలలో చేస్తున్న కృషిని అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఎన్ లలిత, ఉపాధ్యాయులు సుర్జిత్, జీవన్, నరసయ్య, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, తల్లిదండ్రులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు బతుకమ్మ సంబరాలు

సోన్ మండల రిపోర్టర్ సెప్టెంబర్ 20( తెలంగాణ పత్రిక)



మండలంలోని సాకేర గ్రామంలో శనివారం రోజున ముందస్తు బతకమ్మ సంబరాలను నిర్వహించారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగుల నర్మద ఆధ్వర్యంలో పాఠశాల ప్రాంగణంలో ఈ వేడుకలలో ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు నూతనంగా గ్రామ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన ధోడ భాగ్యలక్ష్మి,, ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు అనంతుల లింగన్న, అంగన్వాడి ఉపాధ్యాయురాలు చిట్టి మల్ల దయాసాగరి, నవనీత తల్లిదండ్రులు పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 250 దేవిమాత మండపాలకు పట్టుచీరల పంపిణీ

-11 ఏళ్లుగా అమ్మ సేవలో ఎమ్మెల్యే దన్ పాల్ సూర్యనారాయణ గుప్తా

నిజామాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 20, (తెలంగాణ పత్రిక)





ధన్ పాల్ లక్ష్మీబాయ్ విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇందూరులో అర్బన్ ఎమ్మెల్యే ట్రస్ట్ చైర్మన్ ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా దేవిమాత మండపాలకు పట్టుచీరలు పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో ఏసీపీ రాజావెంకట్ రెడ్డి, ధన్ పాల్ లక్ష్మీబాయి విఠల్ గుప్త ట్రస్ట్ సభ్యులు ఉదయ్ కుమార్, ప్రణయ్ కుమార్, బిజెపి నాయకులు, కార్పొరేటర్లు పాల్గొని చీరలు పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దన్ పాల్ సూర్యనారాయణ గుప్తా మాట్లాడుతు దేవి నవరాత్రుల సందర్భంగా ఇందూర్ నగరంలోని దాదాపు 250 మండపాలకు పట్టుచీరలు పంపిణీ చేయడం జరిగిందన్నారు.. గత 11 ఏళ్ల నుండి తన ట్రస్ట్ ద్వారా ఈ సేవ కార్యక్రమాలతో పాటు హిందూ పండుగలకు తమ వంతు సహకారం అందించడం జరుగుతుందన్నారు.. హిందూ ధర్మంలో శరన్నవరాత్రి పండుగకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉందన్నారు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి ఈ పండుగను జరుపుకుంటారని చెప్పారు.. దుర్గా దేవి, మహిషాసురుడనే రాక్షసునితో 9 రాత్రులు యుద్ధము చేసి అతనిని వధించిన సందర్భంగా ఈ పండుగను దుర్గాదేవికి అంకితం చేయబడిందని గుర్తు చేశారు. హిందూ బంధువులు ఆడపడుచులు అంత ఐక్యతతో భక్తి శ్రద్దలతో జరుపుకునే దేవి నవరాత్రులకు తమ వంతు సహకారం అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు.. హిందూ ధర్మరక్షణకు, హిందూ సంస్కృతి, సంప్రదాయాలను పెంపొందించడానికి ప్రతి కార్యానికి తన ట్రస్ట్ ద్వారా సేవాలందించడానికి ముందుంటామన్నారు, అమ్మ ఆశీర్వాదం ఉంటే అన్ని ఉన్నట్లే అని రాష్ట్ర ప్రజలందరు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని సకాలంలో వర్షాలు కురిసి రైతులు అధిక పంటలు పండించి సుభిక్షంగా ఉండాలని దన్ పాల్ సూర్యనారాయణ గుప్తా ఆకాంక్షించారు...

# వేములవాడలో హత్య కేసు నమోదు

వేములవాడ, సెప్టెంబర్,20,తెలంగాణ పత్రిక.



ఈరోజు అంబేద్కర్ నగర్ సిరిసిల్ల పట్టణానికి చెందిన సిరిగిరి అనిలా అను ఆమె పిఎస్ కు వచ్చి దరఖాస్తు ఇచ్చింది తన భర్త అయిన సిరిగిరి రమేష్ వృత్తి రియల్ ఎస్టేట్ వ్యాపారం అను అతడిని నిన్న తేదీ 19- 9 -25 రోజున ఉదయం సుమారు పది గంటలకు ప్రాంతంలో ఫ్లాట్ విషయం గురించి మాట్లాడుకునేది ఉంది అని వేములవాడ పట్టణానికి చెందిన ఎద్దండి వెంకటేష్ అను అతడు ఇంటి నుండి తీసుకొని వెళ్ళినాడు. రాత్రి కూడా తన భర్త ఇంటికి రాలేదు ఈరోజు ఉదయం 9 గంటల ప్రాంతంలో తనకు వరుసకు తమ్ముడు అయిన బత్తుల కృష్ణ అను అతడు ఫోన్ చేసి నా భర్తను నంది కమాన్ దగ్గరలోని నందీశ్వర వెంచర్ లో ఎవరో హత్య చేసినారు అని తెలుపగా తాను వచ్చి చూసేసరికి తన భర్త చనిపోయి ఉన్నాడు.తన భర్త మరణం విషయంలో నాకు ఎద్దండి వెంకటేష్, సిరిగిరి మురళి, రాధాకృష్ణ, శేషగిరిరావు, రాము, పాస్టర్ వేణు, కుంటయ్య, గంగయ్య, మరికొంతమందిపై అనుమానం కలదు అని దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వేములవాడ ఏ ఎస్ పి శేషాద్రిని రెడ్డి తెలిపారు.

# వాణికేతన్ హైస్కూల్లో బతుకమ్మ సంబరాలు

ఇల్లంతకుంట, సెప్టెంబర్ 20 తెలంగాణ పత్రిక



ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వాణి నికేతన్ హైస్కూల్లో బతుకమ్మ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.పాఠశాల ఆవరణలో బతుకమ్మలను ఏర్పాటు చేసి, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాటలు పాడుతూ, సాంప్రదాయ నృత్యాలతో ఉత్సాహంగా వేడుకను జరుపుకున్నారు. అనంతరం గ్రామ సమీపంలోని బిక్క వాగులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనిధి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జగిత్యాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే వర్సెస్ మాజీ మంత్రి

-బీ ఫామ్స్ ఎవరికి ఇస్తారోనని డైలామోలో నాయకులు, కార్యకర్తలు

తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 20 జగిత్యాల జిల్లా ప్రతినిధి



జగిత్యాల నియోజకవర్గంలో గత కొద్ది కాలంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్,మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఇరువర్గాల పోరు నడుస్తున్న విషయం జగిత్యాల నియోజకవర్గ ప్రజలకే కాకుండా రాష్ట్ర మొత్తం తెలిసిన విషయమే,సంజయ్ కుమార్ టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లో చేరినప్పుడు పదేళ్లపాటు బీఆర్ఎస్ హయాంలో అధికారం చెలాయించి,ఇప్పుడు మళ్లీ నియోజకవర్గంలో పెత్తనం చేసేందుకే కాంగ్రెస్‌లో చేరారంటూ ఎమ్మెల్యే సంజయ్?పై, మాజీ మంత్రి జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం నియోజకవర్గ ప్రజలకు తెలియనిది కాదు, ఇక ఈ విషయం పక్కకు పెడితే బీఫామ్ లు ఎవరికి ఇస్తారు అనే దాంట్లో జగిత్యాల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అయోమయంలో పడ్డారు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వైపా ఉండాలా మాజీమంత్రి జీవన్ రెడ్డి వైపు ఉండాలా అనే విషయాన్ని ఎటు తేల్చుకోలేక అయోమయంలో నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.ఇకపోతే డాక్టర్ సంజయ్ కుమార్ జగిత్యాల అభివృద్ధి కోసం మాత్రమే కాంగ్రెస్ లో చేరాను అని ఇదివరకే చాలాసార్లు చెప్పడం జరిగింది.ఎమ్మెల్యే కాంగ్రెస్ లో ఉన్నట్టా బిఆర్ఎస్ లో ఉన్నట్టా అనే విషయం అర్థం కాక అయోమయంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు. బి ఫామ్స్ ఎవరి చేతికి వస్తాయోనని తెలియాలంటే స్థానిక సంస్థల నోటిఫికేషన్ వచ్చేవరకు నాయకులు,కార్యకర్తలు వెయిట్ చేయాల్సిందేనని కొంతమంది లీడర్లు గుసగుసలాడుతున్నారు.

# తెలంగాణ సంస్కృతి కి పట్టు కొమ్మ బతుకమ్మ

-కరెస్పాండెంట్ మిట్టపల్లి మహేష్ రెడ్డి

రాయికల్ సెప్టెంబర్ 20 (తెలంగాణ ప్రతిక):





జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రంలోని శ్రీ గ్రీన్ వుడ్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు గణాంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ మిట్టపల్లి మహేష్ రెడ్డి మాట్లాడుతూ రంగు రంగుల పూలను పేర్చి అలంకరించిన బతుకమ్మల చుట్టూ చప్పట్లు కొడుతూ ఒక లయతో అడుగులు వేస్తూ వలయంగా తిరుగుతూ బతుకమ్మ పాటలను పాడతారు. బొడ్డెమ్మతో మొదలు ఎంగిలిపువ్వ బతుకమ్మ, సద్దుల బతుకమ్మ.. ఇలా దేని ప్రత్యేకత దానిదే.. తొమ్మిది రోజుల పాటు కొనసాగే బతుకమ్మలను బావిలో లేదా నీటి ప్రవాహంలో నిమజ్జనం చేస్తారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అని సాగే ఈ పాటల్లో మహిళల తమ కష్ట సుఖాలు, ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయతలు, భక్తి, భయం మొదలైనవి ఈ పాటల్లో ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ఈ పండుగ ఎంతో ప్రాచుర్యంలోకి వచ్చింది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,వనిత, యజ్ఞశ్రీ, హెడ్మాస్టర్ రాజేష్, ఉపాధ్యాయులు, టీచర్స్, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# అత్యాధునిక యంత్రాలతో ఆయిల్ పామ్ కర్మాగారం







**-త్వరలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభం**
**-మంత్రిగా తాను మొదట చేసిన సంతకం ఈ కర్మాగారానిదే**
**- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

నంగునూరు, సెప్టెంబరు 20(తెలంగాణ పత్రిక): ప్రపంచంలోని అత్యాధునిక యంత్రాలతో దేశంలోనే మొదటి స్థానంలో నిలిచేలా నర్మెటలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని నిర్మించామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని నర్మెట గ్రామంలో నిర్మించిన ఆయిల్ పామ్ కర్మాగారాన్ని శనివారం రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, తెలంగాణ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా డ్రై రన్ ద్వారా ఉత్పత్తి అవుతున్న ముడి పామాయిల్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల పామ్ ఆయిల్ కర్మాగారాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. కర్మాగారం వద్ద రాష్ట్రంలోని లక్షమంది ఆయిల్ ఫామ్ రైతులతో సభ నిర్వహిస్తామని చెప్పారు. తాను రాష్ట్ర మంత్రిగా మొదటి సంతకం నర్మెటలోని ఆయిల్ ఫామ్ కర్మాగారం నిర్మాణానికి సంబంధించినది చేశానని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపి నిధులకు ఎక్కడ సమస్య రాకుండా చూశారని అన్నారు. జిల్లా అధికార యంత్రాంగం, ఆయిల్ ఫెడ్ అధికారులు సమన్వయంతో కర్మాగారం నిర్మాణ పనులు వేగంగా జరిగేలా చూశారని అభినందించారు. అధిక వర్షాల వల్ల నిర్మాణం మధ్యలో కొంత అంతరాయం కలిగిందన్నారు. అయినప్పటికీ పనులు వేగంగా జరిగాయని చెప్పారు. మన దేశం ప్రతి సంవత్సరం వంట నూనె కోసం రూ.లక్ష కోట్లను ఇతర దేశాలకు చెల్లిస్తోందన్నారు. కేవలం మూడు శాతం నూనె మాత్రమే మన దేశంలో తయారవుతోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఇక్కడ ఆయిల్ రిఫైనరీ కూడా నిర్మించినట్లు చెప్పారు. కల్తీ లేని స్వచ్ఛమైన వంట నూనె ఇక్కడ ఉత్పత్తి అవుతుందని పేర్కొన్నారు. ఎలాంటి కాలుష్యం ఏర్పడకుండా పామాయిల్ గింజల పిప్పితో నాలుగు మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నట్లు తెలిపారు. దీనివల్ల విద్యుత్ ఇబ్బంది కర్మాగారానికి ఉండదన్నారు. గింజల నుంచి కూడా ఆయిల్ ను ఉత్పత్తి చేస్తున్నామని దీంతో రైతులకు మరింత ఆదాయం సమకూరుతుందని చెప్పారు. ఈ కర్మాగారంలో ఓ.ఇ.ఆర్ కూడా అధికంగా ఉండడంతో భవిష్యత్తులో ఇక్కడ ధరను నిర్ణయించి దేశంలోని ఆయిల్ ఫామ్ రైతులకు చెల్లిస్తారని తెలిపారు. సిద్దిపేట జిల్లా పీఠభూమిలో ఎత్తైన స్థానంలో ఉందన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు కేంద్ర స్థానంలో ఉందని, ఎక్కడి నుండైనా సులభంగా ఆయిల్ ఫామ్ గెలలను రవాణా చేయవవచ్చునని తెలిపారు. పామ్ ఆయిల్ రైతులకు మూడు రోజుల్లోనే డబ్బులు చెల్లిస్తున్నామన్నారు. దేశంలో 13 లక్షల ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగవుతోందని దానిలో సుమారు పది లక్షల ఎకరాలు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ లోనే రైతులు సాగు చేస్తున్నారని తెలిపారు. మానవ జన్మ ఉన్నంతవరకు వంటనూనె వాడుతూనే ఉంటారని, దీనివల్ల పామాయిల్ రైతులకు ఢోకా లేదన్నారు. రైతులు భయపడకుండా ఆయిల్ ఫామ్ సాగు చేయాలని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో 2.79 లక్షల ఎకరాలలో ఆయిల్ ఫామ్ పంట వస్తోందని తెలిపారు. ఈ సంవత్సరంలో మరో లక్ష ఎకరాలు అదనంగా వస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రతి ఉమ్మడి జిల్లాకు ఒక లక్ష ఎకరాల పామాయిల్ సాగు కావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో 20 లక్షల ఎకరాల భూమి ఆయిల్ ఫామ్ సాగుకు అనుకూలంగా ఉందన్నారు. 10 లక్షల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు చేస్తే మనమే దేశంలో మొదటి స్థానంలో ఉంటామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 40 సంవత్సరాల కిందట ఆయిల్ ఫామ్ మొక్కలనను నాటడం ప్రారంభించారని తెలిపారు. ఇప్పుడు అక్కడ ఐదు, ఆరు లక్షల ఎకరాల్లో సాగు అవుతోందని చెప్పారు. మరో రెండు, మూడు సంవత్సరాల్లో ఆరు లక్షల ఎకరాల్లో సాగు చేసి దేశంలోనే నెంబర్ వన్ గా తెలంగాణని నిలపాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సిద్దిపేట జిల్లా మొదటి స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. ఉద్యాన వన శాఖ రాష్ట్ర డైరెక్టర్ జిల్లా కలెక్టర్లు, జిల్లా అధికారులతో సమన్వయం చేస్తూ మండలాల వారీగా ఆయిల్ ఫామ్ తోటల పెంపకం లక్ష్యాన్ని నిర్దేశించి దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయిల్ పామ్ తోటల్లో అంతర పంటలుగా కోకో, జాజి లాంటి పంటలు వేసుకోవాలని చెప్పారు. పామాయిల్ పంటలలో దిగుబడి తగ్గకుండా వ్యవసాయ శాస్త్రవేత్తలు, ఉద్యానవన అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. దిగుబడి పెంచేలా రైతులకు సూచనలు సలహాలు అందించాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం టన్నుకు రూ.25 వేల ధర చెల్లించాలని కోరారు. రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని సమయానికి సమకూర్చేలా మంత్రి తుమ్మల నాగేశ్వర్రావు ప్రయత్నిస్తున్నారని చెప్పారు. రైతులకు యూరియా అందించేలా కేంద్రంతో ఎప్పుడూ మాట్లాడుతూనే ఉన్నారని తెలిపారు. ఆయిల్ ఫామ్ కర్మాగారం పూర్తయి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చే ప్రారంభించేందుకు సిద్ధంగా ఉందన్నారు. జిల్లా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా రైతుల అదృష్టవంతులని తెలిపారు. ఆయిల్ ఫామ్ పంటను అమ్మకానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా స్థానికంగానే కర్మాగారం సిద్ధం అయిందన్నారు. ప్రభుత్వ ఆదేశాలతో ఆయిల్ ఫామ్ కర్మాగారం నిర్మాణం పూర్తి చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ రఘునందన్ రావు, ఉద్యానవన శాఖ రాష్ట్ర డైరెక్టర్ షేక్ యాస్మిన్ భాషా, జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగ్రవాల్, అయిల్ ఫెడ్ ఎండి. శంకరయ్య, జిల్లా ఉద్యాన వన అధికారి సువర్ణ, ఆయిల్ ఫెడ్, ఉద్యానవన వ్యవసాయ తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల భద్రత ఆస్తిరక్షణకు కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం అత్యంత అవసరం కీలక సూచనలు చేసిన ఎస్పీ

**-బంగారు నగలు, నగదు వంటి విలువైన వస్తువులను బ్యాంకు లాకర్లో భద్రపరచడం మంచిది**
**-మెదక్ జిల్లా ఎస్పీ టీవీ శ్రీనివాసరావు**



వెల్దుర్తిమండలప్రతిని సెప్టెంబర్,20(తెలంగాణ పత్రిక): దసరా పండగ సందర్భంగా పాఠశాలలు, కళాశాలలకు సెలవులు రావడం వలన అనేక మంది తమ ఊర్లకు లేదా ఇతర ప్రాంతాలకు ప్రయాణిస్తున్నారు. ఈ సందర్భంలో ప్రజల భద్రత, ఆస్తి రక్షణ కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం అత్యంత అవసరం. అందుకు జిల్లా ఎస్పీ కీలక సూచనలు చేశారు. బంగారు నగలు, నగదు వంటి విలువైన వస్తువులను బ్యాంకు లాకర్లో భద్రపరచడం మంచిది. ఊర్లకు బయలుదేరేముందు పక్కింటి వారు లేదా నమ్మదగిన వ్యక్తులకు సమాచారం ఇవ్వాలి. రాత్రి సమయంలో ఇంటి లోపల మరియు బయట లైట్లు వెలిగించి ఉంచడం భద్రతకు సహాయపడుతుంది. ఇంట్లో సెంట్రల్ లాకింగ్ సిస్టమ్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం మంచిది. సీసీ కెమెరాలను ఇంటర్నెట్‌కు అనుసంధానం చేస్తే, మొబైల్ ద్వారా ఎక్కడినుండైనా ఇంటిని పర్యవేక్షించవచ్చు. ద్విచక్ర వాహనాలు, కార్లను రోడ్లపై కాకుండా ఇంటి ఆవరణలోనే పార్క్ చేయాలి. వాహనాలకు హ్యాండిల్ లాక్, వీల్ లాక్ తప్పనిసరిగా ఉపయోగించాలి. తమ పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాల కదలికలు గమనించిన వెంటనే 100 డయల్ చేయాలి లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలి. సుదూర ప్రాంతాలకు ప్రయాణించే వారు తమ ఫోన్ నంబర్లు, చిరునామా వివరాలు సమీప పోలీస్ స్టేషన్‌లో నమోదు చేయాలి. తమ ప్రాంతంలో గస్తీ ఏర్పాటులో ప్రజలు సహకరించాలి. పోలీసుల మరియు సంబంధిత అధికారుల ఫోన్ నంబర్లు మొబైల్‌లో సేవ్ చేసుకోవాలి. "ప్రతి ఒక్కరు భద్రతా నియమాలు పాటించి, అప్రమత్తంగా ఉండి, సురక్షితంగా మరియు ఆనందంగా పండగను జరుపుకోవాలని కోరుకుంటున్నాము" అని అన్నారు.

## పీఎం.శ్రీ.మం.ప.ప్రా.పాఠశాలలో విద్యార్థుల ఆనందోత్సాహాల నడుమ ముందస్తు తెలంగాణ పూల పండుగ బతుకమ్మ వేడుకలు





కథలాపూర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 20
ఆదివారం రోజున జగిత్యాల జిల్లా,కథలాపూర్ మండలం,పోతారం గ్రామంలోని పీఎం.శ్రీ.మం.ప.ప్రా.పాఠశాలలో తెలంగాణ పూల పండుగ బతుకమ్మ సంబరాలను విద్యార్థుల ఆనందోత్సాహాల నడుమ ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు సాంప్రదాయ దుస్తులలో వచ్చి పాఠశాల ఆవరణలో బతుకమ్మలను భక్తిశ్రద్ధలతో పేర్చారు.అనంతరం విద్యార్థులంతా కలిసి దాండియా ఆటలు ఆడుతూ.. బతుకమ్మ పాటలకు కోలాటాలు ఆడుతూ.. ఆనందోత్సాహాల మధ్య సంబరాలను జరుపుకున్నారు.అలాగే తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను,బతుకమ్మ పండుగ విశిష్టతను ప్రకృతి సంపద గురించి,మనం వాటికి ఇవ్వాల్సిన విలువ గురించి భావిభారత పౌరులైన విద్యార్థినీవిద్యార్థులకు ఉపాధ్యాయులు చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొదాది శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయులు ఆటపాటలతో పిల్లలతో మమేకమై బడి బతుకమ్మను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో విద్యార్థుల తల్లిదండ్రులు,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ శ్రీమతి లావణ్య , ఏఎంసి వైస్ చైర్ పర్సన్ శ్రీమతి పులి శిరీష హరిప్రసాద్ మరియు గ్రామస్తులు పాల్గొని చిన్నారులను ఆనందింపజేశారు..

## సిపిఐ జాతీయ మహాసభలకు బయలుదేరిన కరీంనగర్ జిల్లా సిపిఐ ప్రతినిధులు.



కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 20: ఈ నెల 21 నుండి 25వరకు చండీఘర్ (పంజాబ్)లో జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 25వ జాతీయ మహాసభలకు కరీంనగర్ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, అందె స్వామి తో పాటు జిల్లాకు చెందిన ఏ.ఐ.ఎస్.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి శనివారం బయలుదేరి వెళ్లారు . సిపిఐ జాతీయ మహాసభలు చండీఘర్ లో ఐదు రోజుల పాటు జరగనున్నాయని,ఆ మహాసభల్లో గత మూడు సంవత్సరాలుగా దేశ వ్యాప్తంగా పార్టీ నిర్వహించిన కార్యక్రమాలు,నిర్మాణంపై చర్చించనున్నామని,కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్య బద్ధంగా పరిపాలన కొనసాగించడం లేదని, రాజ్యాంగాన్ని రూపుమాపాలని చూస్తుందని రానున్న కాలంలో బిజెపికి తగిన గుణపాఠం చెప్పుతూ వచ్చే మూడు సంవత్సరాలకు సంబంధించి పార్టీ నిర్మాణం,ప్రజా సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి ఉద్యమ కార్యాచరణను రూపొందించుకోవడం జరుగుతుందని శ్రీనివాస్ తెలిపారు.

## సీఎం సహాయనిది పథకం పేద ప్రజలకు వరం

**-అబ్దుల్లాపూర్ మెట్ మండల మాజీ జడ్పిటిసి బింగి దేవదాసు గౌడ్**



అబ్దుల్లాపూర్ మెట్ సెప్టెంబర్ 20 (తెలంగాణ పత్రిక):- పేద ప్రజలకు సీఎం సహాయనిధి పథకం వరం లాంటిదని అబ్దుల్లాపూర్ మెట్ మండల మాజీ జడ్పిటిసి బింగి దేవదాసు గౌడ్ అన్నారు.శనివారం మండల పరిధిలోని లష్కర్ గూడ గ్రామానికి చెందిన మునుకుంట్ల యాదగిరి కి మంజూరైన 30 వేల రూపాయల సీఎం సహాయ నిధి చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా దేవదాసు గౌడ్ మాట్లాడుతూ సీఎం సహాయ నిధి పథకం వల్ల పేదలకు ఎంతో ఆర్థిక మేలు జరుగుతుందన్నారు.అనారోగ్యంతో వివిధ ఆసుపత్రిలో చికిత్స పొందుదు ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్న వారికి సీఎం సహాయ నిధి ఆర్థిక సాయం ఎంతో సహాయపడుతుందని అన్నారు.ఆపద సమయంలో ఆర్థిక సహాయం అందించి ఆదుకున్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి,సీఎం రేవంత్ రెడ్డికి లబ్ధిదారుడు కృతజ్ఞతలు తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు సుర్వి సుదర్శన్,మాజీ వార్డు సభ్యులు మెండు సుదర్శన్ రెడ్డి,మునుకుంట్ల శ్రీధర్,గుండె నరసింహ,నాతి రమేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి ఆసిఫ్,సూరి శివరామకృష్ణ,ఫణిందర్ రెడ్డి,నితిన్,కరిమల రాజు,లింగం,అఖిల్ పాల్గొన్నారు.

## బోధన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు నిర్వహించిన. ప్రిన్సిపల్ సురేష్





తెలంగాణ పత్రిక బోధన్ సెప్టెంబర్ 20
ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ బతుకమ్మ సంబరాలు నిర్వహించుకున్న మహిళ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఈ యొక్క బతుకమ్మ పండుగను చాలా ఘనంగా నిర్వహించుకున్నారు కళాశాల విద్యార్థులు కోలాటం ఆడుతూ మరియు పాటలు పాడు కుంటూ చాలా సంతోషంగా ఈ యొక్క బతుకమ్మ పండుగను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమం నిర్వహించడానికి ముఖ్య అతిథి కళాశాల ప్రిన్సిపాల్ సురేష్ మరియు టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక

GENERAL NEWS

## జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ సదాశివపేటలో ఘనంగా బతుకమ్మ పండగ సంబరాలు



సదాశివపేట, సెప్టెంబర్ 20, (తెలంగాణ పత్రిక )

స్థానిక జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ లో రాష్ట్ర పండుగ అయినటువంటి బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించినారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐ సి డి ఎస్ -సిడిపిఓ శ్రీమతి చంద్రకళ విచ్చేసి బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను మరియు పూల యొక్క ఔషధ గుణాలను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు చేసిన దాండియా నృత్యాలు మరియు బతుకమ్మ పాటలు అందర్నీ అలరించారు. ఈ కార్యక్రమంలో స్కూలు వైస్ చైర్మన్ కూచి శ్రీనివాస్, కరస్పాండెంట్ రఘువర్ధన్ రెడ్డి, డైరెక్టర్ అమరేందర్ రెడ్డి ప్రిన్సిపాల్ శ్రీమతి ప్రీతి ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మల్లికార్జున్ నగర్ లండన్ ప్రీ స్కూల్లో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు



పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 20 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం డివిజన్ పరిధిలోని మల్లికార్జున్ నగర్ కాలనీలో గల లండన్ ప్రీ స్కూల్లో బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఆడబిడ్డల పండుగగా పేరుగాంచిన బతుకమ్మను చిన్నారులు రంగురంగుల పూలతో అందంగా అలంకరించి ఆడిపాడారు. విద్యార్థులు జానపద గీతాలకు తాళం వేసి చిందులు వేయగా, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆహ్లాదంగా వీక్షించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ జ్ఞానేశ్వరి, ఉపాధ్యాయులు రమ్యశ్రీ, గౌరీ, అనూష, సాయి లక్ష్మి పాల్గొని పిల్లలకు బతుకమ్మ పండుగ యొక్క సాంప్రదాయ ప్రాముఖ్యతను వివరించారు. బతుకమ్మ ఆడడం ద్వారా ఐక్యత, ఆనందం, పూల పరిమళాలతో నిండిన సాంస్కృతిక విలువలను చిన్నారులకు పరిచయం చేయడం ముఖ్య ఉద్దేశమని వారు తెలిపారు.

## 15 రోజుల తర్వాత ఇంటికి చేరిన మృతదేహం

**-కన్నీరు మున్నీరుగా విలపించిన కుటుంబ సభ్యులు**

గొల్లపల్లి సెప్టెంబర్ 20తెలంగాణ పత్రిక



ఉన్న ఊరిలో ఉపాధి కరువై గల్ఫ్ బాట బట్టి 18 సంవత్సరాలు అవుతుంది. ఉన్న ఊరిని కన్నవారిని పిల్లలను వదిలి వెళ్లి విగత జీవిగా రావడంతో వారి కుటుంబం కన్నీరు మున్నీరయింది. రేక్కాడితే గాని డొక్కాడని కుటుంబం వారిది. కూలీ పని చేసుకుని జీవనం కొనసాగిస్తున్నారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం బొంకూరు గ్రామానికి చెందిన సాంబారీ స్వామి సం (51) గత 15 రోజుల క్రితం దుబాయిలో గుండెపోటుతో మరణించాడు ఉన్న ఊరును వదిలి దుబాయ్ కి వలస వెళ్లి 18 సంవత్సరాలు అవుతుంది. గత 15 రోజుల క్రితం దుబాయిలో గుండెపోటు రావడంతో స్వామి అక్కడికక్కడే మృతి చెందాడు. ఎన్నారై అడ్వైజరీ కమిటీ వైస్ చైర్మన్ మంద భీమిరెడ్డికి సమాచారం తెలపడంతో వారి సహాయంతో మృతదేహాన్ని ఇండియాకు రప్పించే విధంగా ఏర్పాటు చేశారు. స్వామికి ఇద్దరు ఆడపిల్లలు, ఒక కుమారుడు ఉన్నారు. ప్రభుత్వం సహాయం చేసి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు .

## ఆర్టిఐ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

ముధోల్,సెప్టెంబర్20(తెలంగాణ పత్రిక)



విద్యార్థి దశ నుండే చట్టాల పైన పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని ఆర్టిఐ సామాజిక కార్యకర్తల ఫోరం తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ సయ్యద్ సలీం అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమాచార హక్కు చట్టం 2005 పై విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి భారతీయుడు సమాచార హక్కు చట్టాన్ని వినియోగించి అవినీతి అక్రమాలను అరికట్టడమే కాకుండా సామాజిక మార్పునకు యువత నాంది పలకాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మహాలక్ష్మి, జమీఅత్ ఉల్ ఉలేమా ముధోల్ అధ్యక్షులు హాఫీజ్ అబ్దుల్ కవి,జనరల్ సెక్రెటరీ ముఫ్తీ రైస్, ముధోల్ మండల మాజీ వైస్ ఎంపీపీ ఎజాజ్ ఉద్దీన్, మొహమ్మద్ సలీం, నవీన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు

# శ్రీవాణి పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 20 (తెలంగాణ పత్రిక):

సిద్ది పేట పట్టణంలోని శ్రీవాణి స్కూల్ భారత్ నగర్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు శనివారం ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిద్దిపేట మున్సిపల్ చైర్ పర్సన్ కడవేర్గు మంజుల రాజనర్సు పాల్గొని మాట్లాడారు. మన తెలంగాణ రాష్ట్రంలో జరుపుకునే పండుగ... తెలంగాణ ఉనికిని సంప్రదాయాన్ని తెలియజేసే పండుగగా... మన తెలుగింటి ఆడపడుచులు పూలనే గోపురంగా పేర్చి తమ శ్రావణమైన గొంతుతో లయబద్ధంగా పాడే పాటలను చేసే నృత్యాలు చూసే వారికి కనుల పండుగ ఉంటుంది తొమ్మిది రోజులు తొమ్మిది తీరులు 1 వ రోజు ఎంగిలిపూల బతుకమ్మ , 2 వరోజు అటుకుల బతుకమ్మ , 3వరోజు ముద్దపప్పు బతుకమ్మ , 4వ రోజు నాన బియ్యం బతుకమ్మ , 5వ రోజు అట్ల బతుకమ్మ, 6వరోజు అలిగిన (అర్రెం) బతుకమ్మ, 7 వరోజు వేపకాయ బతుకమ్మ, 8 వెన్న ముద్ద బతుకమ్మ 9వరోజు



సద్దుల బతుకమ్మ , ఈ బతుకమ్మ పండుగను ముందస్తుగా విద్యార్థిని , ఉపాధ్యాయినీలు తీరొక్కపూలతో బతుకమ్మను పేర్చి మరియు పసుపు ముద్దలతో కొలిచే గౌరమ్మ ఆడపడుచులకు పసుపు కుంకుమలతో సౌభాగంగా ఉండాలని ఆశీర్వదిస్తుందని అన్నారు. విద్యార్థినిలతో బతుకమ్మ ఆటపాటలతో ఆటలాడుతూ ఎంతో మురిసిపోయారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ సిహెచ్ సత్యం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరుపుకునే గొప్ప పండుగని విద్యార్థులు చదువుతోపాటు పండుగ విశిష్టత గురించి తెలియజేస్తూ ఈ పండుగను గత



12 సంవత్సరాల నుంచి మా పాఠశాలలో బతుకమ్మ పండుగను జరుపుతున్నామని ముందస్తుగా తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కోమటి చెరువుకు వెళ్లి బతుకమ్మలను గంగమ్మ ఒడిలోకి చేర్చి తమ వెంట తీసుకువచ్చిన సద్దులను ఒకరికొకరు పంచుకొని తమ ఆనందాన్ని ఒకరికొకరు పంచుకున్నారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలోని పంట చేళ్లను సందర్శించిన శాస్త్రవేత్తల బృందం

నర్సంపేట సెప్టెంబర్ తెలంగాణ పత్రిక

తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, వరంగల్ శాస్త్రవేత్తల బృందం దుగ్గొండి మండలంలోని తొగ్గరై నాచినపల్లి గ్రామాలలో పత్తి పసుపు పంటలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ శాస్త్రవేత్త కోఆర్డినేటర్ డాక్టర్. ఎ. విజయ భాస్కర్ మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో పత్తి పంటలో వడలు తెగులు నివారణకు కాపర్ ఆక్సి క్లోరైడ్ 3గ్రా. లీ నీటిలో కలిపి మొక్క మొదలు తడిచేలా పిచికారి చేసుకోవాలనీ సూచించారు. కాయ కుళ్ళు నివారణకు కాపర్ ఆక్సి క్లోరైడ్ 30 గ్రా. 1 గ్రాము స్ట్రెప్టో సైక్లిన్ పది లీటరు నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలనీ సూచించారు.

**పత్తిలో గులాబీ రంగు పురుగు నివారణకు**

ఎకరానికి ఆరు నుండి ఎనిమిది లింగాకర్షణ బుట్టలను ఏర్పాటు చేసుకోవాలని సూచించడం జరిగింది.

అలాగే రసం పీల్చేచే పురుగుల నివారణకై వేప నూనె (1500 PPM) ఎకరాకు లీటర్ మందు చొప్పున



లేదా అసిఫేట్ ఎకరాకు 300 గ్రాములు చొప్పున లేదా ఫ్లనికామైడ్ 50 మీ. లీ. చొప్పున 200 లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు.

**పసుపు పంట లో**

అధిక వర్షాల సమయంలో దుంప కుళ్ళు దుంప పుచ్చు ఆశించే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు తెలియజేశారు. దుంపకుళ్ళు నివారణకు మొక్క మొదట్లో వర్షపు నీరు నిలవకుండా జాగ్రత్తలు తీసుకొని, మెటల్ ఆక్సిల్ మా0కోజెబ్ కలిగిన మందును 2.5 గ్రాములు లీటర్ నీటికి కలుపుకొని మొదలు తడిచేలా పిచికారి చేసుకోవాలి. దుంప



పుచ్చు ఆశించకుండా దుంప ఈగ నివారణకు కార్బోఫ్యూరాన్ 3 సిజి గుళికలను ఎకరానా 8 నుంచి 10 కిలోలు ఇసుకలో కలుపుకొని పొలమంతటా జల్లుకోవాలి. సూక్ష్మ పోషకాల లోపాల సవరణకు సూక్ష్మ పోషకాల మిశ్రమం 10 గ్రా లీటరు నీటికి కలుపుకొని ఆకుల పై పిచికారీ చేసుకోవాలి.అలాగే పొటాష్ లోపం నివారణకు (13- 0- 45) 5 గ్రా లీటరు నీటికి కలుపుకొని ఆకుల పై పిచికారీ చేసుకోవాలి.ఈ బృందంలో శాస్త్రవేత్తలు డా/ రాజ్ కుమార్, డా/ వీరన్న, మాధవి తో పాటు మాధవి (మండల వ్యవసాయ అధికారిని), ఏ ఈ ఓ . విజయ్ రైతులు పాల్గొన్నారు.

## యువ నేతాజీ ఫౌండేషన్ఆధ్వర్యం లో 417వ రోజు అన్నదాన కార్యక్రమం

వరంగల్,మంగపేట,సెప్టెంబర్20 (తెలంగాణ పత్రిక)

యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లాకు చెందిన వద్ది రాజేందర్ పుట్టినరోజు సందర్భంగా భార్య వద్ది దేవిక, కుమార్తె వద్ది కనీస పటేల్, కుమారుడు వద్ది హర్షిత్ పటేల్ ల సహకారంతో స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమం ములుగు రోడ్డు, హనుమకొండలో ఉన్న వృద్ధులకు 417వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వద్ది రాజేందర్, వద్ది దేవిక, వద్ది కనీస పటేల్, వద్ది హర్షిత్, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) , కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ , కోలా రాజేష్ , ప్రభుత్వ



ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , అలువల పృథ్వి , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , మునిగాల రాంప్రసాద్ , సృజన , జ్యోతి , భావన , బిటుకూరి యాకయ్య , పాలకుర్తి విష్ణు , ఎస్.కె ముస్తఫా , లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ ( హైకోర్ట్ అడ్వకేట్ ) , ఊరటి రవికుమార్ , యాద రవికుమార్ , చెలిమల్ల అశోక్ కుమార్ , తూనం రాము , సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్ , మోడెం రాజశేఖర్ గౌడ్ , నాగవెల్లి కార్తిక్ పాల్గొనడం జరిగింది.

## బ్లూబెల్స్ అట్టహాసంగా బతుకమ్మ సంబరాలు

కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 18:

కరీంనగర్ లోని హనుమాన్ నగర్ బ్లూబెల్స్ ఇన్నోవేటివ్ స్కూల్ ప్రాంగణంలో శనివారం ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణను బంతి, మామిడి తోరణాలతో, పూలదండలతో అందంగా అలంకరించి పండుగ వాతావరణాన్ని సృష్టించారు. తెలంగాణ సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ మహిళల ఆరాధన, ఆనందోత్సాహాలకు నిలువెత్తు నిదర్శనం. ఈ పండుగలో ప్రకృతిని పూజిస్తూ బంధాలను, అనుబంధాలను గుర్తుచేసుకుంటారు. తొమ్మిది రోజుల పాటు జరిగే ఈ పూల సంబరం మహాలయ అమావాస్యనాడు



ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై, చివరి రోజు సద్దుల బతుకమ్మతో ముగుస్తుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి జంగ సునీత మనోహర్ రెడ్డి మాట్లాడుతూ – "తెలంగాణకు ప్రత్యేకమైన పూల పండుగ బతుకమ్మ. ఇది మన సాంస్కృతిక వారసత్వానికి ప్రతిబింబం. విద్యార్థులు చిన్న వయసులోనే ఈ సంప్రదాయాల గురించి తెలుసుకోవడం, వాటిలో పాల్గొనడం అవసరం" అని పేర్కొన్నారు. మహిళా ఉపాధ్యాయులు



రంగురంగుల పూలతో బతుకమ్మలను అలంకరించి విద్యార్థులతో కలిసి ఆడిపాడుతూ ఆనందించారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పాల్గొని కార్యక్రమానికి మరింత వైభవం చేకూర్చారు. ఈ ముందస్తు బతుకమ్మ వేడుకలు పాఠశాలలో ఉత్సాహభరిత వాతావరణాన్ని సృష్టించి అందరికీ చిరస్మరణీయంగా నిలిచాయి.

## కోటేశ్వర స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు



వెల్గటూర్ సెప్టెంబర్ 20(తెలంగాణ పత్రిక)

వెల్గటూర్ మండలం కోటిలింగాల కోటేశ్వర స్వామి దేవస్థానం యొక్క హుండీలు ఈరోజు లెక్కించగా 6 , మాసములకు గాను రూపాయలు 3,59,553/-రూపాయలు వచ్చినవి మరియు మిశ్రమ బంగారం 9 గ్రాములు మిశ్రమ వెండి ఒక కిలో 50 గ్రాములు వచ్చినవి. ఇట్టి హుండీ లెక్కింపు కార్యక్రమంలో దేవాదాయ శాఖ పరిశీలకులు రాజమౌళి మరియు దేవస్థాన చైర్మన్ రమేష్ మరియు ధర్మకర్తలు వెంకటేష్,రాజిరెడ్డి,శ్రీను, రవి, రాయకోటయ్య మరియు జగిత్యాల సేవా సమితి మహిళలు వెల్గటూర్ పోలీస్ సిబ్బంది అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.ఈరోజు మాస శివరాత్రి పురస్కరించుకొని దేవస్థానంలో ఎర్రంశెట్టి మునిందర్ -లక్ష్మి సాన్వి డిఫెన్స్ అకాడమీ కరీంనగర్ దాత సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినదని దేవాలయ చైర్మన్ రమేష్, కార్యనిర్వాణా అధికారి కాంతారెడ్డి తెలిపారు.

# స్వచ్ఛతే సేవా కార్యక్రమంలో పాల్గొన్న

**-బీజేపీ పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్**

నర్సంపేట సెప్టెంబర్ తెలంగాణ పత్రిక

భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా ' సేవా పక్షం' కార్యక్రమాలలో భాగంగా రాష్ట్ర పార్టీ పిలుపు జిల్లా అధ్యక్షులు పిలుపు మేరకు వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఆదేశానుసారం ఈరోజు వరంగల్ జిల్లా నర్సంపేట లోని సర్వాపురం హనుమాన్ టెంపుల్ బూత్ నెంబర్179 నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ ఆధ్వర్యంలో సర్వాపురం పరిసర ప్రాంతాలలో గల హనుమాన్ టెంపుల్ లో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ పట్టణ నాయకులతో కలిసి చీపురు పట్టి హనుమాన్ గుడి ప్రాంగణంలో శుభ్రం చేశారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని సూచించారు. ప్రధాని మోడీ భారతదేశ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారు. సబ్కా సాథ్ – సబ్కా వికాస్ అనే నినాదంతో దేశ ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పిస్తూ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, పేదల సంక్షేమం, మహిళల సాధికారత,





యువతకు అవకాశాలు, కృషి చేసి కృషివేత్తలకు మద్దతు – ప్రతి రంగంలో అపూర్వమైన మార్పులు తీసుకొచ్చారు. స్వచ్ఛ భారత్, డిజిటల్ ఇండియా, స్టార్టప్ ఇండియా, ఆయుష్మాన్ భారత్, మేక్ ఇన్ ఇండియా వంటి పథకాల ద్వారా భారతదేశాన్ని ప్రపంచంలో ముందంజలో నిలిపారు.మోడీ దృష్టి, దృఢ సంకల్పం వల్లే నేడు భారతదేశం ప్రపంచంలో శక్తివంతమైన దేశంగా అవతరించింది. ఆయన నాయకత్వంలో దేశం సాధించిన విజయాలు ప్రతి భారతీయుడికి గర్వకారణం. మేము కూడా మోడీ ఆశయాలను అనుసరించి ప్రజాసేవలో కొనసాగుతాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల్ల రామచందర్, సీనియర్ నాయకులు శీలం సత్యనారాయణ ,బీజేవైఎం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, నియోజకవర్గ యువ మోర్చా మాజీ కన్వీనర్ మనీష్ గౌడ్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి కందికొండ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్, కాసుల నాగేంద్రబాబు, వరంగటి రాజ్ కుమార్ సీనియర్ నాయకులు కొనుగోటి రవీంద్ర చారి, ముత్యాము శ్రీనివాస్ , నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంగారెడ్డి మహిళా డిగ్రీ కళాశాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటాను

సంగారెడ్డి సెప్టెంబర్ 20 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లాలోని అతి పెద్ద ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు. ఎన్నో సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉన్నటువంటి పనులను జగ్గారెడ్డి పరిశీలించారు శనివారం కళాశాలను సందర్శించిన ఆయన 1000 మంది విద్యార్థులకు సరిపడా హాస్టల్, మరియు డైనింగ్ ఆల్ ఏర్పాటుకు డిజైన్ సిద్ధం చేయాలని అధికారులను సూచించారు. నా యొక్క పరిధిలో నేను రేవంత్ రెడ్డికి సీఎం గారికి



వద్దకు వెళ్లి నిధులు మంజూరు చేస్తామని ఆయన తెలిపారు. మైలారం ఇబ్బంది పెట్టకుండా మరుగుదొడ్లు గాని హాస్టల్ ట్రైనింగ్ కావాలి కానీ ఏది చేసినా డిజైన్తో చేయాలని ఆయన అధికారులకు ఆదేశించారు. దానికి సరిపడే నిధులను నేను మంజూరు చేయిస్తానని వాగ్దానం చేయించారు ఇలాంటి అప్పుడు. టీజీఐ ఐ సి చైర్పర్సన్ నిర్మల రెడ్డి మాట్లాడుతూ, జగ్గారెడ్డి వాగ్దానం ఇచ్చారంటే పనులు అయిపోయినట్టే అని ఆమె స్పందించారు. సంగారెడ్డి లో ఉన్నటువంటి ఆయన స్పెషాలిటీ ఏమిటంటే ఏదైనా మాట ఇస్తే నిలబెట్టుకునే శక్తి ఆయనకు ఉంటుందని అలాంటప్పుడు మహిళల డిగ్రీ కళాశాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటారని ఆమె తెలిపారు.

# తిరుమలాయపాలెం... పిండిప్రోలు పాఠశాలలో

**-పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బూట్లు సాక్సులు పంపిణీ**

**-ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ... మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్**

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 20 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి సూచన మేరకు తిరుమలాయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు చదువుతున్నటువంటి విద్యార్థులకు పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బూట్లు సాక్సులు. పంపిణీ కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిగా పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ మంత్రి పొంగులేటి. తల్లిదండ్రులైన రాఘవరెడ్డి, స్వరాజ్యం, జ్ఞాపకార్థంగా తన సొంత ఖర్చుతో పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఈ యొక్క కార్యక్రమాలు జరుగుతున్నాయని మంత్రి పొంగులేటి కి విద్యార్థులు అంటే మక్కువతో ఉచితంగా





నియోజకవర్గంలో ఉన్నటువంటి జిల్లా పరిషత్ పాఠశాలలు. మరియు ప్రాథమిక పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులకు సైకల పంపిణీ బూట్లు సాక్సులు పంపిణీలు. జరుగుతున్నాయని ఈ ట్రస్టు ద్వారా ముందు రోజుల్లో మరెన్నో కార్యక్రమాలు జరగనున్నాయని అన్నారు. అనంతరం వారి చేతుల మీదగా గ్రామ కాంగ్రెస్ నాయకులతో విద్యార్థులకు బూట్లు సాక్సులు. పంపిణీ చేశారు. అక్కడ విద్యార్థులు పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసినటువంటి బతుకమ్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కొప్పుల అశోక్ ఎంపీపీ బోడ మంగీలాల్ మాజీ ఎంపిటిసి గుగ్గిళ్ళ అంబేద్కర్ కోఆప్షన్స్ షేక్ సైపుద్దీన్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూదిమెట్ల వెంకట్ గ్రామ కాంగ్రెస్ నాయకులు చామకూరి శ్రీనివాస్ దొడ్డ గురవయ్య మాజీ కాంగ్రెస్ ఉపసర్పంచ్ రాయిండ్ల వెంకన్న జాల కిరణ్ షేక్ సలీం రావూరి యాకోబ్రావ్ కే వెంకటేశ్వర్లు ఉండేటి ప్రకాష్ టీ ఆజరయ్య ఎం నాగరాజు బి వాసు వి శ్రీను ఆర్ సాయి కృష్ణ ఎడ్మిన్ . షేక్ రషీద్ నజీర్ గోకినపల్లి మహేష్ షేక్ యాకోబ్ పాషా అల్లమల్ల గోపి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వసంత విజయలక్ష్మి ఉపాధ్యాయ సిబ్బంది పాఠశాల యాజమాన్యం పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అలరించిన బతుకమ్మ ఉత్సవాలు



**-తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించాలి**

**-గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి**

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 20 తెలంగాణ పత్రిక

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగకు ఉన్న ప్రాధాన్యం ఎంతో గొప్పదని గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి విద్యార్థులకు పిలుపునిచ్చారు. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. సుమారు 500 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న యాదమ్మ మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ – "బతుకమ్మ పూల పండుగ మాత్రమే కాదు, ప్రకృతిని, భూమిని, నీటిని పూజించే అరుదైన పండుగ. ఇది తెలంగాణ మహిళల ఆనందానికి, ఐక్యతకు ప్రతీక" అని పేర్కొన్నారు. అలాగే పేద – ధనిక తేడా లేకుండా స్త్రీలు కలిసి జరుపుకునే పండుగగా బతుకమ్మ ప్రత్యేకతను వివరించారు.ఈ సందర్భంగా విద్యార్థినులు రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలను నీటిలో నిమజ్జనం చేశారు. ఈ ఆచారం భూమి, నీరు, ప్రకృతి, మనుషుల మధ్య బంధాన్ని ప్రతిబింబిస్తుందని విద్యార్థులకు తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వద్లూరి శ్రీనివాస్ మాట్లాడుతూ – "భాద్రపద అమావాస్య నుంచి తొమ్మిది రోజులపాటు జరిగే ఈ పండుగ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు



అద్దం పడుతుంది" అని పేర్కొని విద్యార్థులకు, ప్రజలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్య అతిథి యాదమ్మ మహిపాల్ రెడ్డి కి కళాశాల తరఫున శాలువాతో ఘన సత్కారం చేశారు. ఈ కార్యక్రమం కళాశాల కల్చరల్ కమిటీ, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జరిగింది. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ యోగిబాబు, డాక్టర్ పూనమ్ కుమారి, డాక్టర్ వెంకటేశం, డాక్టర్ మల్లిక, డాక్టర్ సురేష్ కుమార్, డాక్టర్ బి.వి. రమణి, డాక్టర్ సుజాత, డాక్టర్ మంజుశ్రీ, డాక్టర్ శివదీప్తి, డాక్టర్ కరుణాకుమారి, ఎం. విజయలక్ష్మి, డాక్టర్ షరీఫ్ మియా, డాక్టర్ జే. విమల రోహితనం, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే



నిర్మల్ జిల్లా లోకేశ్వరం సెప్టెంబర్ 20 (తెలంగాణ పత్రిక):

వివిధ అనారోగ్య కారణాలతో ఆసుపత్రిలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవటంతో ప్రభుత్వం నుంచి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను శనివారం ముధోల్ మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి ఆయన నివాసంలో లబ్దిదారులకు అందజేశారు. మండలంలోని కనకాపూర్ గ్రామానికి చెందిన గురజాల అవినాష్ కు రూపాయలు 21,000, లక్ష్మికి 22,000 రూపాయల విలువైన చెక్కులను అందజేశారు. చెక్కులు మంజూరు చేసినందుకు గాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావులకు మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి, లబ్ధిదారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి బుచ్చన్న, మాజీ పిఎసిఎస్ చైర్మన్ సాగర్ రావు, మాజీ సర్పంచ్ నరేష్, కాంగ్రెస్ యువ నాయకులు సాహెబ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పిండేరు భానుప్రియ ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీలు




జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 20

జగిత్యాల పట్టణంలో ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా దేశవ్యాప్తంగా బిజెపి చేపట్టిన సేవా పక్షం – 2025లో భాగంగా తెలంగాణ బిజెపి మహిళా మోర్చా నాయకురాలు పిండేరు భానుప్రియ ఆధ్వర్యంలో నిర్వహించబడిన చిత్రలేఖనం పోటీల్లో పాల్గొని దేశంపై తమ ప్రేమను,దేశభక్తిని చాటిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందజేసిన బిజెపి నాయకులు.ఇట్టి కార్యక్రమంలో సేవా పక్ష జిల్లా కన్వీనర్ రాగిళ్ల సత్యనారాయణ భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్ ప్రధాన కార్యదర్శి ఆముదరాజు బిజెపి సోషల్ మీడియా ఇన్చార్జ్ సురేష్ బిజెపి జిల్లా కార్యదర్శి సాంబరి కళావతి జిల్లా కోశాధికారి దశరథ రెడ్డి పట్టణ నాయకులు భానుప్రియ శ్రవణ్, మధురిమ రాజేందర్ రాజన్న నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు




పెద్దపల్లి,ఆర్సి సెప్టెంబర్ 20 (తెలంగాణ పత్రిక)

పెద్దపల్లి మండలం మారేడుగొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.వేడుకల్లో పాల్గొన్న లయన్స్ క్లబ్ శ్రీ శక్తి ప్రెసిడెంట్ అనిత మాట్లాడుతూ, తెలంగాణ సాంప్రదాయ బతుకమ్మ పండుగను మహిళలు ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.మన సాంప్రదాయాలకు విలువ ఇవ్వాలని విద్యార్థులకు వివరించారు.తెలంగాణ రాష్ట్రం సంస్కృతి సాంప్రదాయాలకు పుట్టినిల్లుగా విరాజిల్లుతోందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జానకి దేవి,లయన్స్ క్లబ్ బాధ్యులు రేకులపల్లి సుష్మ, రజిత పవిత్రన్,వేల్పుల సుజాత, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు,విద్యార్థుల తల్లులు పాల్గొన్నారు.

# బతుకమ్మ ...బతుకమ్మ ఉయ్యాలో

**-శిశు మందిర్ లో అంబరాన్నంటిన బతుకమ్మ వేడుకలు**



ముధోల్,సెప్టెంబర్20(తెలంగాణ పత్రిక)

బతుకమ్మ.. బతుకమ్మ ... ఉయ్యాలో అంటూ శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ముందస్తుగా బతుకమ్మ పండుగను శనివారం ఘనంగా జరుపుకున్నారు. దసరా సెలవులను పురస్కరించుకొని విద్యార్థులు సేకరించిన రంగురంగుల పువ్వులతో బతుకమ్మను అందంగా పేర్చి డిజే సౌండ్ ల మధ్య బతుకమ్మను మది నిండా విద్యార్థులు, ఉపాధ్యాయులు కోలాటాలు, నృత్యాలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానాచార్యులు సారథి రాజు మాట్లాడుతూ తెలంగాణ ప్రతీక బతుకమ్మ పండుగను కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. విద్యార్థులకు బతుకమ్మ పండుగ విశిష్టతను తెలియజేశారు. దీంతో ఆటపాటలతో బతుకమ్మను ఊరేగింపుగా తీసుకెళ్లి స్థానిక వాగులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పాఠశాలల లో బతుకమ్మ సంబరాలు




మోతె సెప్టెంబర్ 20 తెలంగాణ పత్రిక :

బడిలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది శనివారం మండల కేంద్రం లో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ మరియు శ్రీ శాంతిని కేతన్ స్కూల్ తో పాటు మామిళ్ళ గూడెం శ్రీ వెంకటేశ్వర విద్యానికేతన్ పాఠశాల లొ ఘనంగా బతుకమ్మ పండుగ సంబరాలు పాఠశాల ల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయని ఉపాధ్యాయులు రంగు రంగుల పూలను బతుకమ్మ లనుపేర్చి పాటలు పాడుతూ ఆటలు ఆడుతూ బతుకమ్మ కు ఘనంగా పూజలు చేశారు ఈ కార్యక్రమం లో విద్యా సంస్థల అధినేత లు యం డి జానీ మియా ఇండ్ల ధన మూర్తి , దోసపాటి యల్లయ్య , ప్రధానోపాధ్యాయులు దోసపాటి రాములు నాగేశ్వరావు , ఉప్పయ్య ఉదయశ్రీ , రాధికా , సుధా , రాణి , నవ్య , కళ్యాణి , తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట మున్సిపాలిటీ వాహన డ్రైవర్స్ సంఘం నూతన ఎన్నిక







నర్సంపేట సెప్టెంబర్ 20 తెలంగాణ పత్రిక

నర్సంపేట పట్టణం యందు 20 సెప్టెంబర్ 2025 శనివారం రోజు నర్సంపేట మున్సిపాలిటీ పురపాలక సంఘం ఆవరణ యందు మున్సిపాలిటీ వాహన యంత్రాంగ డ్రైవర్స్ 24 మంది కలిసి సమావేశం ఏర్పరచుకోగా ఎన్నికలు నిర్వహించుకొని ఏకగ్రీవంగా అధ్యక్షులు ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శి కోశాధికారి ప్రచార కార్యదర్శి ముఖ్య సలహాదారున్ని లను డ్రైవర్స్ అందరూ కలిసి ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు బొచ్చు భాస్కర్,ఉపాధ్యక్షులు మాదాసి సాయికుమార్,ప్రధాన కార్యదర్శి,బొల్లెపల్లి రాంబాబు, కోశాధికారి రావులపల్లి నాగరాజ్, ప్రచార కార్యదర్శి ఎర్ర సురేష్, ముఖ్య సలహాదారుడు అల్వాల రాజు లుగా ఎన్నుకోగా అందరూ ఆనందం వ్యక్తపరిచారు ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షులు మాట్లాడుతూ పురపాలక సంఘం నర్సంపేట యందు అన్ని వార్డుల్లో ప్రజలకు అందుబాటులో ఉత్తమ సేవలు అందించి అధికారులకు నర్సంపేటకు మంచి పేరు తేవాలని అన్నారు.

# ఎస్ ఐ ఆర్ డేటా మ్యాపింగ్

**-బి ఎల్ ఓ లకు ఎమ్మార్వో దిశా నిర్దేశం :**

సోన్ మండల రిపోర్టర్ సెప్టెంబర్ 20 ( తెలంగాణ పత్రిక)



మండలంలోని సమస్త బిఎల్ఓ లకు తహసిల్ కార్యాలయం నందు తహసిల్దార్ మల్లేష్ రెడ్డి ఎస్ఐఆర్ 2002 డేటా మ్యాపింగ్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. త్వరలో జరగబోయే ఎన్నికలలో ఓటర్ల నమోదు ప్రక్రియ పకడ్బందీగా చేయాలని ఎలాంటి తప్పులు జరగకుండా చూసుకోవాలని బిఎల్ఓ లకు దిశ నిర్దేశం చేశారు. కార్యక్రమంలో మండల గిరిధావర్లు జ్ఞానేశ్వర్, షేక్ అల్మాన్ ఏ ఎస్ ఓ నిషిత మండలంలోని సమస్త బి ఎల్ ఓ లు పాల్గొన్నారు.

# తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక బతుకమ్మ పండుగ

**-ట్రినిటీ ప్రైమరీ,ట్రినిటీ సీబీఎస్ఈ స్కూల్స్లోఅలరించిన ముందస్తు బతుకమ్మ సంబరాలు**

**-మాజీ మున్సిపల్ చైర్మన్ డా. మమతారెడ్డి**

పెద్దపల్లి,ఆర్సి సెప్టెంబర్ 20 (తెలంగాణ పత్రిక)



తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని మాజీ మున్సిపల్ చైర్మన్ విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ మమతారెడ్డి అన్నారు. పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని ట్రినిటీ ప్రైమరీ ట్రినిటీ సీబీఎస్సీ స్కూల్స్లోజరిగిన ముందస్తు బతుకమ్మ సంబరాలు కార్యక్రమానికి మాజీ మున్సిపల్ చైర్మన్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థినిలతో బతుకమ్మను ఎత్తుకొని ర్యాలీగా బయలుదేరి స్కూల్స్ప్రాంగణంలో ఉంచి బతుకమ్మ పాటలతో దరువు వేశారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ మమతా రెడ్డి మాట్లాడుతూ,మన అస్తిత్వానికి ప్రతీక అయినటువంటి మన సంస్కృతికి వారధి అయినటువంటి బతుకమ్మ పండుగను తెలంగాణలో ప్రతి ఆడబిడ్డ అత్యంత వైభవంగా జరుపుకునే పండుగలలో అతిపెద్ద పండుగ అని కొనియాడారు. ఇలాంటి పండుగను వేరే ప్రాంతీయులు ఇతర సంస్కృతిక కార్యక్రమాలను ఇందులో నిర్వ ఇస్తున్నారని అది సరికాదని మన సంస్కృతిని ముందుకు తీసుకెళ్లాలని కాపాడుకోవాలని దాండియా నృత్యాలు ప్రధానం కాదని పేర్కొన్నారు. అనంతరం బతుకమ్మ పాటలు పాడుతూ, పారె నీటి ప్రవాహంలో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపల్ కుమార్ సిబిఎస్ఇ స్కూల్ ప్రిన్సిపల్ ముఖర్జీ వైస్ ప్రిన్సిపల్ రాహుల్, సిబ్బంది షఫీ, శ్రీనివాస్ అధ్యాపకులు పాల్గొన్నారు.

# కోటగిరిలో ప్రధాన రహదారిపై రాస్తారోకో

కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 20.





కోటగిరి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు ప్రధాన రహదారిపై కోటగిరి గ్రామస్తులు రాస్తారోకో నిర్వహించారు. పలువురు మాట్లాడుతూ..... ప్రభుత్వ ఉద్యోగి ఆర్మీ జవాన్ కు ప్రభుత్వం తరపున 5 ఎకరాల భూమిని కేటాయించారు. ఆ భూమిలోని మొరం తవ్వకాలకు తహసిల్దార్ కార్యాలయ అధికారులు సర్వే జరిపి మొరం తవ్వకాలు చేసుకొనుటకు డిడి కట్టడంతో అనుమతిని ఇవ్వడం జరిగిందన్నారు. పర్మిషన్లు పొంది మొరం తవ్వకాలు చేపడుతుండగా మార్గమధ్యలో తవ్వకాలను పోలీస్ సిబ్బంది రెవిన్యూ అధికారుల సమాచారంతో తవ్వకాలను నిలిపివేసి టిప్పర్లను పంపి వెయ్యడంతో గ్రామస్తులు రెవిన్యూ సిబ్బందిపై పోలీస్ సిబ్బందిపై పలు విమర్శలు చేస్తూ అగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఎలాంటి కారణము లేకుండా మొరం తవ్వకాలను నిలిపివేయడంతో గ్రామస్తులు శనివారం తహసీల్దార్ కార్యాలయం ముందర ప్రధాన రహదారి పై రాస్తారోకో నిర్వహించడం జరిగింది. తహసిల్దార్ వచ్చేవరకు రస్తా రోకో విరమింప చేయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెవిన్యూ అధికారులు మండల కేంద్రంలోని పలువురికి మద్దతు పలుకుతూ మరో వర్గానికి ఇబ్బంది పెట్టడం పై గ్రామస్తులు అధికారులకు నిలదీశారు. ఈ రాస్తారోకోలు శివ చరణ్ పటేల్ వహీద్ యార్లగడ్డ సాయిబాబా సలీం ఆనంద్ అబ్దుల్లా యాదుల్ మమ్మద్ ఖాన్ సోయల్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవిజ్ఞాన్ స్కూల్"లో బతుకమ్మ వేడుకలు

**-ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.**

మణుగూరు సెప్టెంబర్ 20, తెలంగాణ పత్రిక.





గుట్ట మల్లారం శ్రీవిజ్ఞాన్ స్కూల్ ఆవరణలో శనివారం తెలంగాణ సాంప్రదాయ బతుకమ్మ పండగ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వేడుకలను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి బతుకమ్మ ఆడుతూ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాల ప్రాముఖ్యతను వివరించారు. స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు బతుకమ్మ పాటలు పాడుతూ,నవదుర్గ, రావణ వధ, నవరాత్రి ఉత్సవాలకు సంబంధించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. చిన్నారులు రంగురంగుల దుస్తులు ధరించి చుట్టూ నృత్యాలు చేయడం, మహిళలు సంప్రదాయ పద్ధతిలో బతుకమ్మలను అలంకరించి ప్రదర్శించడం విశేష ఆకర్షణంగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో కరస్పాండెట్ సప్పిడి. సాంబశివరెడ్డి తెలంగాణ చరిత్ర, బతుకమ్మ పండుగ ఆవిర్భవం, ఆచారాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ఎమ్మెల్యే విద్యార్థుల ప్రతిభను ఆనందించి గ్రామీణ ప్రాంతాల్లో ఈ విధమైన సాంస్కృతిక కార్యక్రమాలు జరగడం గర్వకారణం అని పేర్కొన్నారు. స్కూల్ యాజమాన్యం ఎమ్మెల్యే ని శాలువా తో ఘనంగా సన్మానించారు. కార్యక్రమం లో డైరెక్టర్ రజిత, ప్రిన్సిపాల్ రత్నకుమార్, ఇంచార్జి దుర్గాదేవి, ధనలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ మణుగూరు మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, పార్టీ నాయకులు, డాన్స్ మాస్టర్ సోమేశ్, మాస్టర్ సాజిదా, రోహిత తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ కార్యక్రమంలో పాల్గొని,అందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన

**-బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**

నర్సంపేట సెప్టెంబర్ తెలంగాణ పత్రిక






నర్సంపేట నియోజకవర్గం శివాని పబ్లిక్ స్కూల్ యాజమాన్యం వారి ఆహ్వానం మేరకు బతుకమ్మ పండుగ సంబరాల్లో ముఖ్య అతిథులుగా పాల్గొని అందరికీ బతుకమ్మ మరియు దసరా పండుగ శు భాకాంక్షలు తెలియజేసిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ గురువులను గౌరవిస్తూ ఉన్నతమైన స్థానంలో విద్యార్థులు అందరూ ఉండాలని అన్నారు,విద్యార్థి దశ నుండే సేవా భావంతో ఉండాలని కోరారు .మన తెలంగాణ రాష్ట్రంలో ఎంతో పవిత్రంగా భావించే పండుగ బతుకమ్మ పండుగ, ఈ పండుగ సందర్భంగా అందరు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. మన ప్రకృతిని పూజిస్తు జరుపుకునే పండుగ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం వలన మన సంస్కృతి ,సంప్రదాయాలు ప్రతి విద్యార్థికి అర్థం అయ్యేలా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి,పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్,నర్సంపేట మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్,అచ్చ దయాకర్,తాళ్లపెల్లి రాము,కొంకిస విఘ్నేష్,జూలూరి మనీష్ ,ఠాకూర్ విజయ్ సింగ్,కాసుల నాగేంద్ర బాబు,ఎద్దు కృష్ణంరాజ్,బానోత్ రాజేందర్,బానోత్ హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగా వీధి వ్యాపారులను గుర్తింపు

**-చిరు వ్యాపారులను ఆర్థికంగా ముందుకు తీసుకెళ్లాలి.**

**-మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఆదేశం..**

హుజురాబాద్ సెప్టెంబర్ 20 (తెలంగాణ పత్రిక)





జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని వీధి వ్యాపారులను గుర్తించి వారిని ఆర్థికంగా ఆదుకోవాలని మెప్మా యం డి ఆదేశాల మేరకు శనివారం పట్టణంలోని వార్డులలో ఉన్న వీధి వ్యాపారులుగా ఉన్న వారిని గుర్తించి, వారికి లోన్ అందించాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మెప్మా సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ వీధి వ్యాపారులు ఆర్థికంగా ఎదగడానికి లోన్ తీసుకుని చెల్లిస్తు, వారు చిన్న షాప్ ల నుండి పెద్ద షాప్ ల వరకు ఎదగాలని ఆయన అన్నారు. మెప్మా సిబ్బంది లోన్ అందించే అవకాశం ఉన్నందున వీధి వ్యాపారులు దానిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది జ్యోతి, మంజుల, దేవేంద్ర, విజయ, సరళ, మాలతి, అభేద భాను, రజితలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# గంజాయి స్మగ్లింగ్ ముఠా సభ్యుడు అరెస్టు

సికింద్రాబాద్/కంటోన్మెంట్ సెప్టెంబర్20 తెలంగాణ పత్రిక :

ఒడిస్సా బెర్హంపూర్ నుంచి సికింద్రాబాద్ మీదుగా ముంబైకి గంజాయి తరలిస్తున్న నలుగురు సభ్యుల లో ఇద్దరిని ఆర్పీఎఫ్, జీఆర్పీ రైల్వేపోలీసులు అరెస్టు చేశారు.వారి వద్ద నుంచి సుమారు రూ18.75 లక్షల విలువ చేసే 37.518 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్న పోలీసులు వారిలో ఒకరిని రిమాండ్ చేయగా మరో మైనర్ బాలుడిని జువెనైల్ హెూం కు తరలించారు. రైల్వే అర్బన్ డీఎస్పీ జావేద్, సికింద్రాబాద్ జీఆర్పీ ఇన్స్పెక్టర్ సాయి ఈశ్వర్ గౌడ్ తో కలిసి శనివారం మీడియాకు వివరాలు వెల్లడించారు.ఒడిస్సా గంజామ్ జిల్లా దిగపహండీ గ్రామానికి చెందిన ఆలుసిబా (30) స్థానికంగా బైక్ మెకానిక్ గాపని చేస్తున్నాడు.కాగా ఒడిస్సాకు చెందిన గంజాయి స్మగ్లర్ బిక్రమ్ తో ఆలుసిబాకు పరిచయమైంది.తాను చెప్పినట్లుగా గంజాయిని ముంబైకి తరలిస్తే ఒక ట్రిప్పుకు రూ.10వేలు డబ్బులు ఇస్తానని చెప్పాడు. అందుకు



అంగీకరించిన ఆలుసిబా బిక్రం ఇచ్చిన గంజాయి సూట్ కేసును రైలు లో ప్రయాణించి సికింద్రాబాద్ కు చేరుకుని సికింద్రాబాద్ రైల్వే స్టేషన్లో బిక్రమ్ కు గంజాయి అందజేయగా ఆ గంజాయిని తీసుకుని ఆమోవ్ ముంబైకి వెళ్లిపోయాడు.సులువుగా డబ్బులు వస్తున్నాయన్న ఆశతో మరోసారి గంజాయిని రవాణా చేసేందుకు అంగీకరించాడు.ఈ క్రమంలో బిక్రమ్ ఆదేశాల మేరకు ఈనెల 19న ఆలుసిబా తన బంధువు అయిన ఓ మైనర్ బాలుడితో కలిసిబిక్రమ్ ఇచ్చిన 38 కిలోల గంజాయిని ఈనెల 19న విశాఖ ఎక్స్ ప్రెస్ లో బయలు దేరిశనివారం ఉదయం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కు చేరుకున్నారు.సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో ముంబైకి చెందిన ఆమోవ్ కోసం ఇద్దరు వేచి ఉండగా అనుమానాస్పదంగా ఉన్న వీరిని గుర్తించిన రైల్వే పోలీసులు తనిఖీలు చేపట్టగా వారి వద్ద ఉన్న రెండు ట్రాలీ బ్యాగుల్లో 37.518 కిలోల గంజాయి లభించింది.దీంతో వీరిద్దరి నీ అరెస్టు చేసిన పోలీసులు వారి వద్ద నుంచి గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.కాగా గంజాయిని ముంబైకి తీసుకువెళ్లేందుకు వచ్చిన ఆమోవ్ ఇది ముందస్తుగానే గమనించి పోలీసులకు చిక్కకుండా పారిపోయాడు.కేసు నమోదు చేసిన రైల్వే పోలీసులు పరారీలో ఉన్న బిక్రమ్,ఆమోవ్ ను అరెస్టు చేసేందుకు చర్యలు చేపట్టారు. స్మగ్లర్లను పట్టుకోవడంతో చాకచక్యంగా వ్యవహరించిన రైల్వే ఎస్ఐడీ.రమేష్,హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వరరావు,కానిస్టేబుల్ సుధాకర్ గౌడ్,ఆర్పీఎఫ్ ఎస్ఐ భవాని శంకర్ సారస్వత్ లను డీఎస్పీ జావేద్ అభినందించారు..

# సంక్షేమ పథకాలు కాంగ్రెస్ వారికేనా

-ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్,బిజెపి మాజీ మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం

-అఖిలపక్షం ఆధ్వర్యంలో ఎంపిడిఓ కార్యాలయం ముట్టడి

-గ్రామసభల ద్వారానే లబ్ధిదారులను ఎంపిక చేయాలని డిమాండ్

-సానుకూలంగా స్పందించిన ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి

-సమగ్ర విచారణ జరిపి అర్హులకు న్యాయం చేస్తానని హామీ

ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20 తెలంగాణ పత్రిక





ప్రభుత్వ పథకాలన్నీ కేవలం కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకే అమలు చేస్తూ నిరుపేదలైన అర్హులకు అన్యాయం చేస్తున్నారని ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్,భారతీయ జనతా పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం ఆరోపించారు. శనివారం మండలంలోని నాగయ్యపల్లికి చెందిన. ఇందిరమ్మ ఇండ్లు,ఎస్సీ కార్పొరేషన్ రుణాలతో పాటు రాజీవ్ యువ వికాసం మరియు ఇతర సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకున్న ప్రజలు లబ్ధిదారుల ఎంపికలో తమకు అన్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులకు,కార్యకర్తలకే సంక్షేమ పథకాలు కట్టబెడుతూ అర్హులకు అన్యాయం చేస్తున్నారని అఖిలపక్షం ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడించి ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి అర్హులకు న్యాయం చేయాలని ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు.విషయం తెలుసుకున్న ఎస్సై తిరుపతి సంఘటన స్థలానికి వచ్చి ఆందోళనకారులను శాంతింప చేశారు.ఈ సందర్భంగా మాదాసి సురేష్,ఇర్సడ్ల సదానందం మాట్లాడుతూ లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా,గ్రామసభల ద్వారా మాత్రమే జరగాలని,అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అనంతరం అర్హులైన నిరుపేదలకు న్యాయం చేయాలని ఎంపిడిఓ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు.సానుకూలంగా స్పందించిన ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అవకతవకలపై సమగ్ర విచారణ జరుపుతామని అర్హులందరికీ న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ పార్టీ మండల అధ్యక్షుడు బాగాజీ రజనీకాంత్,గ్రామ అధ్యక్షుడు మాదాసి సుధాకర్, బిజెపి గ్రామ అధ్యక్షుడు పోగుల యాదగిరి,మాజీ సర్పంచ్ మాదాసి సాంబయ్య, నాయకులు గడ్డం స్వామి,మోరే ఐలయ్యలతో పాటు దరఖాస్తుదారులు మాదాసి బిక్షపతి,గిన్నారపు మైబు,మాదాసి కట్టమల్లు,మాదాసి సారయ్య,గిన్నారపు శ్రీలత,మాదాసి సుమలత, మాదాసి సునీత, మాదాసి ప్రేమ,మాదాసి సుకన్య, మాదాసి స్వప్న, మాదాసి సరిత,మాదాసి అనూష తదితరులు పాల్గొన్నారు.

# వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేత







– ముఖ్యఅతిథిగా గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి,

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 20,

ప్రధాని మంత్రి శ్రీ నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని సేవా పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా మహిళా మోర్చా ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గౌలిదోడి అప్పర్ ప్రైమరీ స్కూల్‌లలో ఆత్మనిర్భర్ భారత్, వికసిత్ భారత్, ఆపరేషన్ సింధూర వంటి జాతీయ అంశాలపై వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ శ్రీ గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని సర్టిఫికెట్లు, బహుమతులు అందజేయడంతో పాటు వారి శారీరక మరియు మానసిక అభివృద్ధి కోసం క్రికెట్ బ్యాట్స్, వాలీబాల్, బాస్కెట్‌బాల్, షటిల్, యోగా మ్యాట్స్, చెస్ బోర్డులు వంటి క్రీడా సామగ్రిని కూడా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో దేశభక్తి, సృజనాత్మకత, సామాజిక అవగాహన పెంపొందించడం ఈ కార్యక్రమాల ప్రధాన లక్ష్యమని, క్రీడల ద్వారా క్రమశిక్షణ, జట్టు భావన, క్రీడాస్ఫూర్తి పెంపొందుతాయని పేర్కొన్నారు. అలాగే భారత భవిష్యత్తు నిర్మాణంలో యువత పాత్ర కీలకమని, ప్రధాని నరేంద్ర మోదీ కలలు కంటున్న వికసిత్ భారత్ 2047 సాధనలో ప్రతి విద్యార్థి తన వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ రాష్ట్ర, జిల్లా,సీనియర్ నాయకులు,డివిజన్ నాయకులు,మహిళా మోర్చా, యువమోర్చా, ఎస్టీ మోర్చా నాయకులు మహిళ నాయకులు,మహిళ కార్యకర్తలు అనుబంధ సంఘాల ప్రతినిధులు,అభిమానిలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓగులాపూర్ లో ఓపెన్ జిమ్ నిర్మాణానికి భూమి పూజ

-ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటమే లక్ష్యంగా ఓపెన్ జిమ్ ల నిర్మాణం

-మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి వెల్లడి..

చిగురుమామిడి,సెప్టెంబర్20 (తెలంగాణ పత్రిక):



ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యమిస్తుందని,ఓపెన్ జిమ్ లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి పిలుపునిచ్చారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఓగులాపూర్ గ్రామంలో 5లక్షల రూపాయలతో నిర్మించనున్న ఓపెన్ జిమ్ నిర్మాణానికి మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి శనివారం కొబ్బరికాయలు కొట్టి ముగ్గు పోసి,భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్నదే లక్ష్యంగా రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ 5లక్షల రూపాయలతో ఓపెన్ జిమ్ ను మంజూరు చేశారని అన్నారు. బహిరంగ ప్రదేశాల్లో పేద మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో ఓపెన్ జిమ్ లను గ్రామాలలో నిర్మిస్తున్నట్లు చెప్పారు.మండలంలోని అన్ని గ్రామాలకు ఓపెన్ జీమ్ లను మంత్రి మంజూరు చేశారని గుర్తు చేశారు.యుద్ధ ప్రాతిపదికన ఓపెన్ జిమ్ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని తిరుపతి రెడ్డి తెలిపారు.తమ గ్రామానికి ఓపెన్ జిమ్ ను మంజూరు చేసిన మంత్రికి గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుతుబుద్దీన్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయిన వేణు,కాంగ్రెస్ నాయకులు బద్దం నారాయణరెడ్డి,గడ్డం శ్రీనివాస్ రెడ్డి,ఏంద్రా అనిల్,ఏలేటి వెంకట్ రెడ్డి,ఎనగందుల లక్ష్మణ్,అందే సురేష్, బద్దం సుధాకర్ రెడ్డి,ముస్కు తిరుపతిరెడ్డి,బూడిద వెంకట్,మహేందర్,పెద్దపల్లి రాజయ్య,కవ్వంపల్లి రాము, లక్ష్మణ్,హరీష్,తాటిపల్లి అంజయ్య,బూడిద మల్లయ్య,ఫీల్డ్ అసిస్టెంట్ కవ్వంపల్లి రవి,తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు, గర్భిణీ, బాలింతలకు పౌష్టికాహారం అందించాలి

-సూపర్వైజర్ విజయ కుమారి



పెద్ద గూడూరు/ కొత్తగూడ గంగారం- సెప్టెంబర్ 20. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, శనివారం రోజున గూడూరు మండలంలోని గోవిందాపురం సెక్టార్ పరిధిలోని దుబ్బగూడెం అంగన్వాడి సెంటర్ లో పోషకాహార, మాసోత్సవాలను ఘనంగా నిర్వహించారు. పోషకాహార మాసోత్వంలో భాగంగా సూపర్వైజర్ విజయ కుమారి మాట్లాడుతూ... పిల్లలకు, గర్భిణులకు, బాలింతలకు పాలు, గుడ్లు, ఆకుకూరలతో వారికి పౌష్టికాహారం అందించడం జరుగుతుందని, తల్లులు పిల్లలు బాలింతలు అంగన్వాడి టీచర్లు తిరుపతమ్మ, భద్రమ్మ, రామ కళ వారితోపాటు ఏఎన్ఎం అఖిల, ఆశ, జయమ్మ, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అక్షయ ఐఐటి ఫౌండేషన్ స్కూల్ బతుకమ్మ సంబరాలు



కోదాడ : సెప్టెంబర్ 20 ( తెలంగాణ పత్రిక )

ఘనంగా బతుకమ్మ సంబరాలను శనివారం కోదాడ పట్టణంలోని నయా నగర్ లో గల అక్షయ ఐఐటి ఫౌండేషన్ స్కూల్ కరస్పాండెంట్ బి ఎల్. నరసింహారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి బతుకమ్మ సంబరాల వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చింతకుంట్ల నాగమణి, మల్లీశ్వరి లు పాల్గొని విద్యార్థులతో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం చింతకుంట్ల నాగమణి, మల్లీశ్వరి లను ఘనంగా శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ బిఎల్. నరసింహారావు మాట్లాడుతూ తెలంగాణలో ఎంతో భక్తిశ్రద్ధలతో దేవి నవరాత్రులు అమ్మవారిని పూజిస్తూ బతుకమ్మ సంబరాల నిర్వహిస్తుంటామని. అలాగే విద్యార్థులకు చదువుతోపాటు పండుగలు, సంస్కృతి సంప్రదాయాలు వాటి విలువలు కూడా తెలియపరచాలని ఉద్దేశంతో స్కూల్ నందు వేడుకలను నిర్వహిస్తుంటామని తెలియజేశారు. ప్రతి విద్యార్థికి చదువుతోపాటు ఆటలు పాటలు కూడా ఒక భాగమే నని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు శిరీష, ఫాతిమా, వీరబాబు, కవిత, నిరోష వెంకటేశ్వరరావు, లక్ష్మి, కళ్యాణి, శ్రీనిధి, ఉమా, మన్మధరావు, లావణ్య తదితరులు ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మల్లికార్జున నగర్‌లో శరన్నవరాత్రి ఉత్సవాలకు సర్వం సిద్ధం



పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 20 తెలంగాణ పత్రిక

రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని మల్లికార్జున నగర్ కాలనీలో శరన్నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. దుర్గాభవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతీ ఏటా అంగరంగ వైభవంగా జరిగే అమ్మవారి ఉత్సవాలు ఈసారి 19వ సంవత్సరంలోకి అడుగుపెట్టనున్నాయి. ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపిన వివరాల ప్రకారం, సోమవారం సెప్టెంబర్ 22వ తేదీ ఉదయం నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమవుతాయి. రోజువారీగా ప్రత్యేక అలంకరణలతో అమ్మవారి ఆరాధన, భక్తి సంగీతం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ప్రాంతీయ భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేస్తారు. అక్టోబర్ 3న మహా నిమజ్జనంతో ఈ శరన్నవరాత్రి ఉత్సవాలు ముగియనున్నాయి. గత 18 ఏళ్లుగా నిరవధికంగా జరుపుకుంటున్న ఈ ఉత్సవాలు ప్రాంత ప్రజలకు పండుగ వాతావరణాన్ని తీసుకువచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు.మల్లికార్జున నగర్ దుర్గాభవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే ఈ ఉత్సవాలు అన్ని వయసుల వారికి ఆధ్యాత్మిక ఆనందాన్ని అందించనున్నాయి.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్



## గుజ్జారి కౌసల్య-గణేష్ ను(మాజీ ఎంపీపీ) కుటుంబాని పరామర్శించిన మాజీ మంత్రి అల్లోల



లక్ష్మణ్ చందా మండల్ సెప్టెంబర్ 20( తెలంగాణ పత్రిక)

లక్ష్మణ్ చందా మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ గణేష్ తల్లి మొన్న మృతి చెందారు.ఈ విషయం తెలుసుకొని మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి గారు గారు శనివారం సాయంత్రం నర్సాపూర్ గ్రామంలో వారి మాతృ మూర్తి ఫోటోకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పి, వారి కుటుంబానికి తన సంతాపాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా అల్లోల సురేందర్ రెడ్డి గారు, మాజీ జెపిటీసీ ఓస రాజేశ్వర్ ,కనకాపూర్ మాజీ సర్పంచ్ మేకల రాజేందర్ యాదవ్,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీకాంత్ యాదవ్ , పీఏ శ్రీనివాస్ ,రాజు కిషన్ ,లక్పరెడ్డి,నర్సయ్య తదితరులు ఉన్నారు.

## గర్రెపల్లి మోడల్ స్కూల్ లో ముందస్తు బతుకమ్మ సంబరాలు



పెద్దపల్లి,ఆర్సి సెప్టెంబర్ 20 (తెలంగాణ పత్రిక)

సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి మోడల్ స్కూల్లో శనివారం ముందస్తుబతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.విద్యార్థినులు, ఉపాధ్యాయునీలు రకరకాల పువ్వులు సేకరించి బతుకమ్మలు పేర్చారు. అనంతరం ప్రిన్సిపాల్ డా.గోల్డి బల్బీర్ కౌర్ గౌరమ్మ పూజ చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ,బతుకమ్మ పండుగ ప్రకృతిని అరాధించే పెద్ద పండుగ.పూలు బాగా వికసించే కాలంలో,జలవనరులు సమృద్ధిగా పొంగి పొరలే సమయంలో బతుకమ్మ పండుగ వచ్చి, భూమితో,జలంతో,మానవ అనుబంధాన్ని సంబరంగా జరుపుకోబడుతుంది. తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమయిన పండుగ. తెలంగాణ సాంస్కృతిక ప్రతీక. బతుకమ్మ" అంటే "జీవితాన్ని ఆహ్వానించు"అని అర్థం.ఇది తెలంగాణకు ప్రత్యేకమైన పండుగ,ముఖ్యంగా స్త్రీలచే జరుపుకోబడుతుంది.ఈ పండుగలో పార్వతి దేవి (గౌరీదేవి)ని పూజిస్తారు. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయురాలు విద్యార్థినులు కలిసి బతుకమ్మ ఆడారు.విద్యార్థులు తమ అట పాటలతో అందరిని ఆకట్టుకున్నాయి.

## ఘనంగా హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో బతుకమ్మ సంబరాలు



కోదాడ: సెప్టెంబర్ 20 ( తెలంగాణ పత్రిక ).

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగా అని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్/గర్ల్స్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ పుల్లూరి వెంకట నారాయణ అన్నారు. శనివారం ముందస్తు బతుకమ్మ సంబరాలను పాఠశాల/కళాశాల ఆవరణంలో విద్యార్థినిలతో కలిసి నిర్వహించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని పువ్వుల పండుగా కేవలం తెలంగాణలో మాత్రమే ఉందని, తొమ్మిది రోజుల పాటు తీరొక్క పూలతో దేవతలను కొలిచే ప్రత్యేక సంస్కృతి తెలంగాణ ఆడపడచుల గొప్పతనమన్నారు. ప్రకృతి తో ముడిపడి ఉన్న గొప్ప సంస్కృతి కేవలం తెలంగాణ లోనే ఉందన్నారు.ఈ సందర్భంగా విద్యార్థినీలు తయారు చేసిన బతుకమ్మలను వీక్షించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ ఇంచార్జ్ బోయినపల్లి గోవర్ధన్,ఉపాధ్యాయులు రాయుడు, కన్నయ్య, రవీందర్ నాయక్,ఆంజనేయులు, దుర్గా ప్రసాద్, వెంకటరెడ్డి, రూబెన్, విజయ్, వెంకటేష్, సుజాత, బ్రాహ్మణి, రెహానా, శాంత కుమారి, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

# నేర్చుకోవడం నిరంతర ప్రక్రియ

– గంప బాలకిషన్ గుప్తా, ప్రిన్సిపల్ ఇంజనీర్, ఎన్వీడియా కంపెనీ, అమెరికా

నంగునూరు, సెప్టెంబరు 20(తెలంగాణ పత్రిక):

నేర్చుకోవడం అనేది జీవితాంతం జరిగే ప్రక్రియ అని, విద్యార్థులు దానిని నిరంతరం కొనసాగించాలని అమెరికాలోని ఎన్వీడియా కంపెనీ ప్రిన్సిపల్ ఇంజనీర్ గంప బాలకిషన్ గుప్తా సూచించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాజగోపాలపేటలోని సిద్ధిపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ లో 2024–25 సంవత్సరంలో డిప్లొమా ఉత్తీర్ణులైన విద్యార్థులకు శనివారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అమెరికాలోని ఎన్వీడియా కంపెనీ ప్రిన్సిపల్ ఇంజనీర్ గంప బాలకిషన్ గుప్తా పాల్గొని విద్యార్థులకు డిప్లొమా పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృత్తి జీవితంలో




ఎంత పెద్ద సమస్య వచ్చినా, కష్టమైనా దాన్ని ఎదుర్కొని పరిష్కార మార్గాలు కనుక్కోవాలని తెలిపారు. ప్రతికూల ఆలోచనలు విడిచిపెట్టి సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని చెప్పారు. అనంతరం విద్యార్థులు కెరీర్ కు సంబంధించి అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ అలుగోజు గోవర్ధన్ రాష్ట్ర స్థాయి సృజన టెక్ ఫెస్ట్ లో మొదటి స్థానాన్ని సాధించిన ఎలక్ట్రానిక్స్ విద్యార్థులను, రాష్ట్ర స్థాయి పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు అభినవ్, షహబాజ్, రాజు, రామకృష్ణ, పాతూరి శ్రీనివాస రెడ్డి, కమాల్ అహ్మద్, రాజమౌళి, కవిత, వైదేహి, విజయ్ కుమార్, శ్రీనివాస్, సంతోష్ రెడ్డి, దీపిక, నవీన్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.




# కేజీబీవీ ఘటన పై సమగ్ర విచారణ జరిపించాలి

-మా స్పెషల్ ఆఫీసర్ మాకే కావాలంటున్న విద్యార్థినులు

-డి ఎస్ ఎఫ్ ఐ. నేతలతో వెల్లడించిన విద్యార్థినులు

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబర్ 20. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, పెద్ద గూడూరు మండలంలోని బ్రాహ్మణపల్లి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయలో జరిగిన ఘటన పై వాస్తవాలు తెలుసుకోవడానికి, శనివారం డిఎస్ఎఫ్ఐ బృందం పాఠశాల విద్యార్థులతో కలిసి సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి సాయి కుమార్, గుగులోతు సూర్య ప్రకాష్ లు మాట్లాడుతూ.. 5 క్వింటాళ్ల బియ్యం మాయం జరిగిన



సంఘటన పై సమగ్ర విచారణ జరిపించాలని, విచారణలో తేలిన బాధ్యుల పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా జరిగిన ఘటన పై విద్యార్థినిలు మా స్పెషల్ ఆఫీసర్ మాకే కావాలంటూ, మా స్పెషల్ ఆఫీసర్ పై కావాలని రాజకీయ కుట్రలు చేసి, ఇరికించాలని ప్రయత్నం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవేళ మా స్పెషల్ ఆఫీసర్ కనుక తప్పు చేస్తే ఎలాంటి చర్యలు తీసుకున్న పర్వాలేదని విద్యార్థినులు మొరపెట్టుకున్నారు. విచారణ అధికారులు వస్తున్నారు, వెళ్తున్నారు కానీ! మా విద్యార్థుల రిపోర్ట్ కూడా తీసుకోవాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. మా విద్యార్థుల రిపోర్టు తీసుకోకుండా ఎలాంటి చర్యలు తీసుకున్న మేము ఉపేక్షించమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఎస్ ఎఫ్ ఐ. మండల ఇన్చార్జి వీరేష్, నవీన్, సురేష్, ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ జీవితంలో విరమణ సహజం

-విశ్రాంత జీవిత కాలాన్ని సమాజ సేవలో వినియోగించాలి

-కోదాడ మండల విద్యాధికారి ఎండి. సలీం షరీఫ్

కోదాడ : సెప్టెంబర్ 20 (తెలంగాణ పత్రిక )

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బాలాజీ నగర్ నందు రాపర్తి రామ నరసయ్య స్కూల్ అసిస్టెంట్ ఫిజిక్స్, సిరంగి రంగారావు స్కూల్ అసిస్టెంట్ సోషల్ ఉపాధ్యాయుల ఉద్యోగ విరమణ, వీడ్కోలు సభా కార్యక్రమంలో కోదాడ మండల విద్యాధికారి ఎండి. సలీం షరీఫ్ పాల్గొని మాట్లాడుతూ. ఉద్యోగ విరమణ పొందుతున్న ఉపాధ్యాయులు ఇరువురు తమ 35



సంవత్సరాల ఉద్యోగ పదవీకాలంలో ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థాయికి తీర్చిదిద్దడం జరిగిందని , బోధనాపరంగా , పాఠశాల అభివృద్ధి, ఉద్యోగుల హక్కుల సాధన కోసం నిరంతరం చేసిన కృషిని కొనియాడినారు. శాలువా, పూలమాలతో ఘనంగా ఉద్యోగ విరమణ, వీడ్కోలు శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇందిర అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు ఎస్కే కాజా మియా, బడుగుల సైదులు, పాఠశాల కమిటీ చైర్మన్ చైతన్య, పాఠశాల ఉపాధ్యాయులు డి. వెంకటేశ్వర్లు, భాగ్యమ్మ, రజిని ,స్వర్ణకుమారి, సత్తారు, శ్రీనివాసరావు, విజయ్ బాబు మాజీ కౌన్సిలర్ సైదా నాయక్, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారుల దృష్టికి తీసుకువెళ్లేదే మీడియా

-రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 20 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.నలుదిక్కులు, ఎన్ డి టి వి డిజిటల్ పత్రికలను ఆవిష్కరించిన కొత్వాల,ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికై,అధికారుల దృష్టికి తీసుకువెళ్లేదే పత్రిక రంగం అన్నారు,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్,పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావులి అన్నారు. పాల్వంచ మండలం పరిధి,లక్ష్మీదేవిపల్లి, లోని,కొమరంభీం, కార్యాలయంలో నూతనంగా ఏర్పాటైన నలుదిక్కులు, ఎన్ డి టి వి జాతీయ డిజిటల్ తెలుగు దినపత్రికనులి,కొత్వాల, ఆవిష్కరించారు. ఈ సందర్భంగా,కొత్వాల, మాట్లాడుతూ నిజాన్ని నెగ్గ తేల్చి ప్రజా సమస్యలపై ప్రశ్నించేదే పత్రికలు అన్నారు.,నలుదిక్కులు పత్రిక యాజమాన్యం సీఈఓ




రామ బ్రహ్మం,ఎడిటర్ సీఎండీ బొబ్బిళ్ళపాటి వీరయ్య(మోహన్), చీఫ్ ఎడిటర్ కుమారి,రాష్ట్ర కోఆర్డినేటర్ నవీన్,రాష్ట్ర బ్యూరో విశ్వరూప చారి,ఎలక్ట్రానిక్ మీడియా కోఆర్డినేటర్ నగేష్, బాబుసింగ్,కవిత,హైమాలిలను,కొత్వాల,అభినందించారు. ఈ కార్యక్రమాల్లో పాల్వంచ మాజీ జడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న,బాదర్ల జోషి,ఎస్వీఆర్కే ఆచార్యులు, పైడిపల్లి మహేష్,వై వెంకటేశ్వర్లు, ఎస్కే చాంద్ పాషా,చింతా నాగరాజు,సందు ప్రభాకర్, గుగులోతు



దేవిలాల్,ధర్మసోత్ ఉపేందర్ నాయక్,భూక్య గిరి ప్రసాద్,డిష్ నాగేశ్వరరావు కటుకూరు శేఖర్,కొత్తపల్లి రవి జగన్నాథం అజిత్,ఎస్కే భాషా, చింతలచెరువు రమేష్,BRS మండల అధ్యక్షులు పూసల విశ్వనాథం,సిపిఐ నాయకులు వేసంశెట్టి పూర్ణచంద్రరావు,నిమ్మల రాంబాబు,సిపిఎం నాయకులు కొండబోయిన వెంకన్న,తులసీరామ్ ఆదివాసీ నాయకులు ఆరేం ప్రశాంత్,సేవాలాల్ నాయకులు జరుపుల పరమేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడిన

-ప్రెస్ రిపోర్టర్లు బాలరాజు కృష్ణస్వామి .

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం సెప్టెంబర్ 20.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని కంచనపల్లి గ్రామంలో ఈరోజు టీవీ ఛానల్ ద్వారా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడినారు. లబ్ధిదారులు మాట్లాడుతూ అధికారులు మంచిగానే స్పందిస్తున్నారని, ఇండ్లు నిర్మాణములు పూర్తి చేసుకున్న వారికి బిల్లులు వస్తున్నాయని. ఎలాంటి ఒత్తిడి లేదని. కొంతకాలంగా ఎదురుచూస్తున్న మాకు ఇందిరమ్మ ఇల్లు రావడం చాలా సంతోషంగా ఉన్నదని ఎమ్మెల్యేకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు రేస్ బుచిరెడ్డి గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు జక్కజంగారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ పెద్దలు గత ప్రభుత్వం లో గ్రామ అభివృద్ధి ఎలా ఉండేది,ఇప్పుడు ఇందిరమ్మ రాజ్యం లో కాంగ్రెస్ ప్రభుత్వం లో అభివృద్ధి ఎలా కొనసాగుతుంది, స్థానిక ఎమ్మెల్యే కుంబం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో గ్రామానికి నిధులు ఎన్ని వచ్చినాయి. ఇంకా గ్రామ అభివృద్ధి కోసం ఎమ్మెల్యేని నిధులు ఎన్ని కావాలని కోరడం జరిగింది, అనే విషయం గ్రామ కమిటీ సమక్షంలో మీడియా ద్వారా మాట్లాడినారు.



# పంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు ఇవ్వాలి

నంగునూరు, సెప్టెంబరు 20(తెలంగాణ పత్రిక):

పంచాయితీ కార్మికులకు బకాయి వేతనాలను చెల్లించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ సిద్దిపేట జిల్లా కోశాధికారి చిట్యాల కనకయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం కార్మికులతో కలిసి నంగునూరు ఎంపీడీవో కార్యాలయంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా చిట్యాల కనకయ్య మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు రెండు నెలల నుంచి బకాయి ఉండడంతో దసరా పండుగకు కార్మికులు పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల కుటుంబాలు అప్పులు చేసి కుటుంబాన్ని పోషించాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. కనీసం బతకమ్మ, దసరా పండుగకైనా జీతాలు ఇవ్వకపోతే కార్మికుల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వచ్చిందని తెలిపారు. వేతనాలు సమయానికి రాక



కార్మికులు ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. వేతనాలు రాకపోవడంతో అప్పులు ఇచ్చే వారు కూడా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, ప్రభుత్వం కార్మికులందరికీ జనవరి 2025 ఒకటవ తేదీ నుండి ఐదవ తేదీ వరకు గ్రీన్ చానెల్ ద్వారా కార్మికుల బ్యాంకు ఖాతాల్లో వేతనాలు వేస్తామని చెప్పినా అమలు కావడం లేదన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులకు గ్రీన్ చానెల్ ద్వారా వేతనాలు చెల్లించాలని కోరారు. కార్మికులకు రావలసిన సబ్బులు, నూనెలు, బట్టలు, చెప్పులు, ఇతర పనిముట్లు వెంటనే ఇవ్వాలని కోరారు. కార్మికులకు భీమా ప్రభుత్వమే చేయించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న కార్మికులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని వాపోయారు. వెంటనే గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. నంగునూరు గ్రామ పంచాయితీ కార్మికుడు పరశురాములుకు విది నిర్వహణలో ప్రమాదం జరిగిందని చెప్పారు. అతనికి మెరుగైన చికిత్స అందించాలని కోరారు. బకాయి వేతనాల విడుదల కోసం ఈ నెల 22వ తేదీన జిల్లా స్థాయి ధర్నా కార్యక్రమానికి నంగునూరు మండలం నుండి వెళ్లడానికి అనుమతి ఇవ్వాలని ఎంపీడీవోకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో నంగునూరు మండల శాఖ అధ్యక్షుడు దేవులపల్లి రాజమౌళి, నాయకులు బాల నర్సవ్వ, దేవవ్వ, రవి, నర్సింలు, కార్మికులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ల పేరుతో కులాల మధ్యలో చిచ్చు పెడుతున్న ప్రభుత్వం

-లంబాడా కోయ ఎస్సీ మైనార్టీ బిసి కులాల రిజర్వేషన్ అమలు చేసిన తర్వాతనే.
-స్థానిక ఎన్నికలు నిర్వహించాలి.
-డిబిఆర్పి వ్యవస్థాపక అధ్యక్షులు ఇమ్మడి బాబు డిమాండ్.

నర్సంపేట సెప్టెంబర్ తెలంగాణ పత్రిక

లంబడ కోయ ఎస్సీ మైనార్టీ బీసీ కులాలకు ప్రభుత్వం రిజర్వేషన్ కల్పించాలి ఈరోజు మన తెలంగాణలో రాష్ట్రంలో చూసుకుంటే ఏకులాలకు రిజర్వేషన్ శాతం ఎంత ఉన్నది అని ఆ కులాలకు సంబంధించిన వాళ్ళు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు, కానీ ప్రభుత్వం ఏదో గట్టిగా అడిగిన కులమువాళ్లకే రిజర్వేషన్ గురించి చెబుతున్నారు, మరి ఈ స్థానిక ఎలక్షన్లు దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వము ఏ కులానికి ఎంత శాతం రిజర్వేషన్ ఉన్నదని చెప్పితే వారు వాళ్ళ కులాల నుండి ఎన్నికల్లో పోటీ చేయడానికి ముందుకు వస్తారు. మరి బీసీ రిజర్వేషన్ గతంలో 52 శాతం అని చెప్పారు ఇప్పుడు 42% ఇస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొన్ని మీడియా ఛానల్





ద్వారా తెలిపారు, మాకు 52% కావాలని మన ఆలోచన సాధన సమితి కొన్ని యాక్షన్ తోని తెలంగాణ రాష్ట్రం మొత్తము పర్యటన చేస్తున్నది ఎస్టీలు కోయ లంబాడా మా రిజర్వేషన్ మాకు కావాలని గత కొన్ని సంవత్సరాల నుండి పోరాటం చేసుకుని కొంతమంది చనిపోయినారు, మరి ఈ కౌన్సిలర్లు గాని కార్పొరేట్ ఎన్నికలు గాని ఎంపిటిసి ఎన్నికలు గాని జెడ్పిటిసి ఎన్నికలు గాని సర్పంచ్ ఎన్నికలు ఇవి మొత్తము సీరియల్ గా పెడితే ఒక సంవత్సరం మొత్తం ఎలక్షన్ జరుగుతుంది. మహిళలకు గతంలో కల్వకుంట్ల కవిత 50% ఇవ్వాలని కొన్ని కొన్ని సందర్భాల్లో పోరాటం చేశారు,కానీ ప్రభుత్వం మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ప్రకటించింది మరి మహిళలు పురుషులతో సమానత్వంగా మన తెలంగాణలో ఉన్నారు వారికి తక్కువ శాతం ఎందుకు, కాబట్టి ఈ ఎన్నికలను దృశ్యాలు దృష్టిలో ఉంచుకొని రిజర్వేషన్ శాతం అందరికీ అన్ని కులాలకు ప్రకటించాలని ఈ విషయాన్ని అంబేద్కర్ ఐడియా ఆలోచిధానములో నడుస్తున్న దళిత బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాటం సంఘము నుండి తెలంగాణలోని 33 జిల్లాలు పర్యటన జరుగుతుందని అంబేద్కర్ హైదరాబాద్ సాక్షిగా ఈ విషయాన్ని ప్రభుత్వానికి వివిధ కులాలకు తెలుపుతూ జరిగే ఈ 33 జిల్లాలు జరిగే పర్యటనలో అన్ని కులాల వాళ్ళు సహాయ సహకరించాలని కోరుతున్నాము ఇట్లు దళిత బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాటం డిబిఆర్పి వ్యవస్థాపక అధ్యక్షులు ఇమ్మడి బాబు

# అభ్యుదయ కవి తూముల శ్రీనివాస్ కి జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆత్మీయ సత్కారం

-కురుమిళ్ళ శంకర్ భూపతి శ్రీనివాస్ రావు,బీసీ సంఘం జిల్లా నాయకులు

కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 20 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రామవరం ప్రాంతం నివాసి అభ్యుదయ కవి, రచయిత, గాయకులు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు తూముల శ్రీనివాస్ తన కలం తో అక్షరాలకు పదులు పెడుతూ సమాజ హితం కోసం, సామాన్యుడి చైతన్యం కోసం, ఎన్నో సామాజిక చైతన్య గీతాలను వ్రాసి ఆలపిస్తూ, జాతీయ అంతర్జాతీయ కవి సమ్మేళనం లో పాల్గొంటూ, ప్రపంచ తెలుగు మహాసభలో పాల్గొని తన ప్రతిభను ప్రదర్శించి పలువురి ప్రశంసలు అందుకున్న తూముల శ్రీనివాస్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరున ఢిల్లీలో ఏర్పాటు చేసిన దళిత సాహిత్య అకాడమీ జాతీయ పురస్కారం పొందడం అలాగే ,,హరివిల్లు,, వారు నిర్వహించిన జాతీయ కవనవనంలో 200 కవితలు వ్రాసి ,,కవి మిత్ర,,



,,కవి రత్న,, బిరుదులతో ఉమ్మడి ఖమ్మం జిల్లా మహిళా సాధికార సమైక్య వారిచే ,,శ్రామిక కవి,, బిరుదును పొందడం అభినందనీయం అంటూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి కురిమిళ్ళ,శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ భూపతి శ్రీనివాస రావు లు అభివర్ణించారు, చిరుప్రాయం నుండే కలలపై మక్కువతో ప్రజానాట్యమండలి సిపిఐ ప్రజాసంఘంలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ నటుడిగా, గాయకుడిగా, కవిగా, నాయకుడిగా, బహుముఖ ప్రజ్ఞాశాలిగా తనదైన శైలిలో ముద్ర వేసుకుంటూ సమాజ హితం కోసం ఎన్నో పాటలను రాస్తూ పాడుతూ జాతీయ అంతర్జాతీయ అవార్డులు పొందడం అభినందనీయమని సిపిఐ పార్టీలో మంచి గుర్తింపు ఉన్న నాయకుడిగా పలువురి మన్ననలు పొందుతూ ఆల్ ఇండియా రేడియోలో మరెన్నో ప్రదర్శన లిస్టు దూరదర్శన్ లాంటి టెలివిజన్లో టెలివిజన్ ఆర్టిస్టుగా పనిచేసి 500 పై చిలుకు కవితలు పాటలు రాసి జాతీయ అంతర్జాతీయ ప్రశంసలు అందుకున్న తూముల శ్రీనివాస్ ఇంకా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశిస్తూ అభినందనలతో ఘన సత్కారం రాష్ట్ర బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి కొదుమూరి సత్యనారాయణ జిల్లా ఉపాధ్యక్షులు పితాని సత్యనారాయణ జిల్లా నాయకులు బండి రాజు గౌడ్, లు తూముల శ్రీనివాస్ నీ ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు,

# ఆర్థిక చేయుతకు ప్రభుత్వం పెద్దపీట

-మహిళలే మహారాణులు...
-ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క...
-మహిళా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది :మంత్రి పొన్నం ప్రభాకర్..
-కోటి మందిని కోటీశ్వరులు చేయటమే ప్రభుత్వ లక్ష్యం ..మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ...
-రుణాలు అందించటం ప్రభుత్వ సంకల్పం..
-రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్..

సికింద్రాబాద్/కంటోన్మెంట్ సెప్టెంబర్20 తెలంగాణ పత్రిక :

కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా మహిళాసంఘాలకు వడ్డీలేని రుణాలు అందిస్తున్నాం అన్ని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క అన్నారు.యూసుఫ్ గూడా కోట్ల విజయ భాస్కర్ రెడ్డి స్టేడియంలో జీహెచ్ఎంసీ పరిధిలోని స్వయం సహాయక మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు రూ. 41,51,05,152 కోట్ల రూపాయల చెక్కు అందించిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క,మంత్రులు పొన్నం ప్రభాకర్,వివేక్ వెంకట్ స్వామి,సీతక్క పంపిణీ



చేశారు.ఈకార్యక్రమంలో పాల్గొన్న జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయ లక్ష్మీ, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్,ఎమ్మెల్సీ బలమూరి వెంకట్,ఎమ్మెల్యే జారే ఆది నారాయణ, కార్పొరేషన్ చైర్మన్లు బండ్రూ శోభారాణి, బెల్లయ్య నాయక్,రాయల్ నాగేశ్వర రావు, వీరయ్య,మల్రెడ్డి రాంరెడ్డి, వెన్నెల గద్దర్, కార్పొరేటర్లు సిఎన్ రెడ్డి,బాబా ఫసియుద్దిన్,అజారుద్దీన్, నవీన్ యాదవ్,హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరిచందన, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ ఇతర ముఖ్య నేతలు, అధికారులు పాల్గొన్నారు. సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ. రాష్ట్రంలో ఆర్థిక శాఖ మంత్రి గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తో కలిసి ఉప



ముఖ్యమంత్రి మహిళల ఆర్థిక వృద్ధి కోసం ఎన్నో పథకాలు ముందుకు తీసుకొచ్చారు.మన ప్రజా పాలన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హైదరాబాద్ వ్యాప్తంగా ఉన్న 32,813 సంఘాలకు 41 కోట్ల 51 లక్షల మేర ఈ రోజు వడ్డీలు చెల్లిస్తున్నాము.అంటే ప్రతి మహిళకు 2853 రూపాయాలు వారి ఖాతాల్లో జమ అవుతాయి. ఇందిరా గాంధీ వారసులుగా మహిళలకు న్యాయం చేసే పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే అన్ని ప్రభాకర్ అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా మహిళాసంఘాలకు వడ్డీలేని రుణాలు అందిస్తున్నాం.ఎన్నో పథకాలు అందిస్తున్నాం అన్ని తెలియజేశారు..

# ప్రజల సహకారంతోనే పాఠశాలల అభివృద్ధి

-ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య



పెద్దపల్లి,ఆర్సి సెప్టెంబర్ 20 (తెలంగాణ పత్రిక)

ప్రజల సహకారంతోనే పాఠశాలలు అభివృద్ధి చెందుతాయని కాల్వ శ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య అన్నారు.శనివారం ఉదయం పాఠశాలలో ఉపాధ్యాయులు,తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాల ప్రజలందరిదని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక, భౌతిక వసతుల కోసం తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు ఆర్థికంగా, వస్తురూపేనా సాయం అందించాలని ఆయన కోరారు. దసరా సెలవుల్లో తల్లిదండ్రులు తమ పిల్లల చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని,పూర్తయిన పాఠాలను ఇంటి వద్ద చదివించాలన్నారు.పిల్లలు చదివిన అంశాలను మరిచిపోకుండా ప్రతిరోజు వాటిని అభ్యాసం చేయిస్తుండాలన్నారు. పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే, ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా పిల్లల చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని,తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని ఈర్ల సమ్మయ్య కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఏఏపిసి చైర్పర్సన్ పెండ్లి స్వరూప, ఉపాధ్యాయుడు సురేష్ కుమార్, పిల్లల తల్లిదండ్రులు,పలువురు పాల్గొన్నారు.

# సంస్కృతి వారసత్వానికి వారధి బతకమ్మ పండగ

-ప్రధానోపాధ్యాయులు నీలం సంపత్ కుమార్



వెల్గటూర్ సెప్టెంబర్ 20(తెలంగాణ పత్రిక)

వెల్గటూర్ మండలం పాశిగామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. తెలంగాణ సాంస్కృతి ,వారసత్వ అస్తిత్వానికి ప్రతీక బతుకమ్మ పండుగ, బతుకమ్మలోని వివిధ రంగుల పూలు మన జీవితంలోని వెలుగులకు సంకేతం అని తెలిపారు. అనంతరం సహజ సిద్ధమైన బతుకమ్మలకు, పాఠశాల సిబ్బందికి బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు మహేష్, రజిత, గ్రామస్తులు బార్పాటి జనార్ధన్ గోపతి నరేష్ ప్రవీణ్ కుమార్, కోన రాకేష్, రాజమౌళి, అభిషేక్ అధిక సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఈ-శ్రీ సేవాలాల్ భవాని దీక్ష బాపులు "మహా హెూమం' చాకరి మేట్ల లో భారీ ఘనంగా జరుపుకున్నారు,నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలోని,శ్రీ చాకరి మేట్ల లో శ్రీ హనుమాన్ దేవాలయం లోని



నర్సాపూర్ ప్రతినిధి సెప్టెంబర్ 20 తెలంగాణ దినపత్రిక

–"శ్రీ సేవాలాల్ మహారాజ్ 'మహా హెూమం" ఏర్పాటు చేసిన చిలప్ చేడ్ మండల, రహీంగూడ తండా మారాజులు వినోద్ నాయక్, గిరిజన జన సమితి రాష్ట్ర వ్యవస్థపాక అధ్యక్షులు, మాట్లాడుతూ శ్రీ సేవలాల్ భవాని దీక్ష అనేది బంజారా సమాజంలో జరుపుకునే ఒక ఆధ్యాత్మిక దీక్ష దీనిలో భవాని మాత మరియు సేవలలు మహారాజ్ పట్ల భక్తిని ప్రకటిస్తారు ఈ దీక్షలో మలదరణ కటోర ఉపవాసాలు , భోగ్ బండారు ఒంటి కార్యక్రమాలు జరుపుకుంటామున్నారు 41 రోజులు 21,,11,, రోజుల దీక్ష తీసుకుంటామని అన్నారు అదేవిధంగా భక్తులు తమ ఆధ్యాత్మిక జీవితంలో పవిత్రతను మరియు భక్తిని ఉంచుకుంటారు సమాజంలో ఐక్యత మరియు భక్తి భావం పెంపొందించబడుతాయని ,, వినోద్ నాయక్ 'గిరిజన జన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు అన్నారు కార్యక్రమంలో ఆంజనేయ శర్మ, శ్రీ సేవాలాల్ మహారాజ్ దీక్ష బాపులు పాల్గొన్నావారు,సుధాకర్ మహారాజ్, శివ మహారాజ్, సికిందర్ మహారాజ్,ప్రేమ్ మహారాజ్,, వసంత్ మహారాజ్, రమేష్ మహారాజ్, డాక్య మహారాజ్, సుమన్ మహారాజ్,భాస్కర్ మహారాజ్, రమేష్ మహారాజ్ ,చిన్నా మహారాజ్,దేవిధాస్ మహారాజ్, సుభాష్ మహారాజ్, శెట్టి మహారాజ్,రాకేష్ మహారాజ్ జ్యోతిరాం మహారాజ్ ,సంతోష్ మహారాజ్,సుభాష్ మహారాజ్,పవన్ మహారాజ్,కిట్టు మహారాజ్,చిన్న మహారాజ్ హరిసింగ్ మహారాజ్,చింట్టు, వివిధ మారాజలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఫ్రెషర్స్ డే వేడుకలు



పెనుబల్లి సెప్టెంబర్ 20 (తెలంగాణ పత్రిక)

పెనుబల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు అభివృద్ధి ప్రదాత, టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ కాలేజీ ప్రిన్సిపాల్ స్టాఫ్ స్టూడెంట్స్ తో కలిసి ఫ్రెషర్స్ డే వేడుకల్లో పాల్గొని అనంతరం ఎంసెట్లో జూనియర్ కళాశాలలో ఉత్తమ ర్యాంకు సాధించిన స్టూడెంట్స్ కి బహుమతులు ప్రదానం చేసి సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు పెనుబల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజ్ అభివృద్ధికి సహకరించిన అభివృద్ధి ప్రదాత, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కు, ప్రిన్సిపాల్ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, స్టాఫ్, ఎఎంసి వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, సత్తుపల్లి నియోజకవర్గ యూత్ అధ్యక్షులు పసుమర్తి విశ్వనాథ్, పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పంది వెంకటేశ్వరరావు, ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధి పొట్లపల్లి వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు టేకులపల్లి శ్రీనివాస్ రెడ్డి, చీకటి రామారావు, చిన్నస్వామి, దాము జీవన్ కిరణ్, బుర్ర కోటేశ్వరరావు మాధవ్, పెనువెల్లి మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ం

## రోడ్లు, అభివృద్ధి పనులుబీ ఇల్లంతకుంటలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పరిశీలన



ఇల్లంతకుంట, సెప్టెంబర్ 20 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండలంలోని పలు రోడ్ల నిర్మాణానికి వెంటనే చర్యలు చేపట్టాలని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను శనివారం ఆదేశించారు. ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ప్రధాన బస్టాండ్ వద్ద కమ్యూనిటీ టాయిలెట్స్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే, కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అక్కడి నుంచి మండలంలోని వంతడుపులకు చేరుకొని గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పురోగతిని పరిశీలించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయం సద్వినియోగం చేసుకొని త్వరితగతిన పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. అనంతరం వంతడుపుల నుంచి నారెడ్డిపల్లి రోడ్డును ఎమ్మెల్యే, కలెక్టర్ పరిశీలించారు ఈ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ద్విచక్ర వాహనంపై తాళ్లపల్లిలో రోడ్లను పరిశీలించేందుకు ఎమ్మెల్యే, కలెక్టర్ ద్విచక్ర వాహనాలపై వెళ్లారు.తాళ్లపల్లి నుంచి ముస్కాన్ పేటకు వెళ్లే మట్టి రోడ్డును పరిశీలించారు. కాల్వ పై ఉన్న సీసీ నిర్మాణం ఇటీవల వర్షాలకు దెబ్బతినగా, దానిని పరిశీలించి నిర్మాణానికి ప్రతిపాదన సిద్ధం చేయాలని ఆదేశించారు. తాళ్లపల్లి నుంచి బేగంపేటకు వెళ్లే ప్రధాన రహదారిలో బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ను మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఇల్లంతకుంట మండలంలోని సిరికొండ గ్రామంలో ఎమ్మెల్యే, కలెక్టర్ పర్యటించగా, పలువురు తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే, కలెక్టర్ గ్రామంలోని అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఈఈ సుదర్శన్ రెడ్డి, పీడీ హౌసింగ్ శంకర్, తహసీల్దార్ ఫరూక్, ఎంపీడీఓ శశికళ, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోషణ మాస కార్యక్రమంలో గర్భిణీలకు శ్రీమంతాలు

సత్తుపల్లి, సెప్టెంబర్ 20 (తెలంగాణ పత్రిక)



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సత్తుపల్లి ప్రాజెక్ట్ పోషణ మాస కార్యక్రమంలో భాగంగా శనివారం సత్తుపల్లి మండలం కొత్తూరు గ్రామ రైతువేదికలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో 9 మంది గర్భవతి మహిళలకు శ్రీమంతం వేడుక, ఇద్దరు చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అభివృద్ధి ప్రదాత, సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొని ఆశీర్వదించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అందిస్తున్న కార్యక్రమాల గురించి వివరించారు. అంగన్వాడి కేంద్రంలో అందిస్తున్న పోషక ఆహార పదార్థాలను తిలకించి పోషకాహారం ఉపయోగాలు, ఆరోగ్య సూచనలు తెలిపారు. అంగన్వాడి టీచర్స్, ఆయాలు ప్రతిరోజు వారి విధి నిర్వహణ గొప్పతనం, పిల్లలతో తల్లిలా వారు నడిచే విధానం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, ఆయాలు, సత్తుపల్లి పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేవరుప్పుల గడ్డపై కాంగ్రెస్ జెండా పాతాలి

-టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి

దేవరుప్పుల, సెప్టెంబర్ 20 తెలంగాణ పత్రిక):





వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో దేవరుప్పుల గడ్డపై కాంగ్రెస్ జెండా పాతాలని టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాన్ల ఝాన్సీ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని నీర్మాల ఎంపీటీసీ క్లస్టర్ పరిధి సమావేశం గ్రామంలో జరగగా ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయకేతనం ఎగురవేసేందుకుగాను ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల పనిచేయాలని ఆమె అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆమె కోరారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రతి పనిని ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలన్నారు. రానున్న ఎన్నికల్లో అన్ని సర్పంచులు ఎంపిటిసిలు జెడ్పిటిసి గెలుపు దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆమె అన్నారు. ప్రత్యేకించి గ్రామీణ అభివృద్ధి, రైతుల సమస్యలు, యువత ఉపాధి అవకాశాలు వంటి అంశాలపై కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో కొడకండ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల ఆండాలు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్, విజయ డైరీ జిల్లా చైర్మన్ కాసారపు ధర్మారెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు కాడబోయిన గణేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు చింతల రవీందర్ రెడ్డి, మండల నాయకులు రెడ్డి రాజుల రమేష్, మూడో పెళ్లి రవీందర్, పాండు కృష్ణ, మండల యూత్ అధ్యక్షులు వెంకన్న, భువనగిరి యాకస్వామి, క్లస్టర్ కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల హాజరు శాతం పెంచాలి

- తగినట్లుగా ఉపాధ్యాయులు
-యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోండి
- జిల్లా పరిషత్ సీఈవో దీక్షారైనా
- జీళ్లచెరువు ఉన్నతపాఠశాల సందర్శనలో సూచన

తెలంగాణ పత్రికకూసుమంచి, సెప్టెంబర్20





విద్యార్థుల హాజరు శాతం 90శాతం పెంచేందుకు ఉపాధ్యాయులు పాటుపడాలని జిల్లాపరిషత్ సీఈవో దీక్షారైనా అన్నారు. శుక్రవారం జీళ్లచెరువు ఉన్నతపాఠశాలను ఆమె ఎంఈవో బీవీ రామాచారి, ఎంపీడీవో రాంచంద్రరావుతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులనుద్దేశించి సీఈవో మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థుల హాజరుశాతం 75శాతం మాత్రమే ఉండడంతో ఆమె 90శాతం ఉండేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అందుకు తగినట్లుగా యాక్షన్ ప్లాన్ తయారుచేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జడ్పీ సీఈవో ఏడవ తరగతి చదివే విద్యార్థుల ఆంగ్లభాషా సామర్థ్యాలను పరిశీలించారు. తరగతి గదిలోని విద్యార్థినీ, విద్యార్థులు అందరూ ఆంగ్ల అక్షరాలన్నింటిని గుర్తించగలగాలి, మూడు అక్షరాల పదాలను చదవగలగాలి, రాయగలగాలి, దీని కొరకు నెల రోజుల యాక్షన్ ప్లాన్ తయారు చేసుకుని దాన్ని అనుసరించి 100శాతం కనీస సామర్థ్యాలు సాధించగలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి ఎంపీడీవో రామచంద్ర రావు, ఎంఈఓ బీవీ రామాచారి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి విద్యాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

-వివిధ ప్రభుత్వ పాఠశాలలో బతుకమ్మ వేడుకలు

(తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 20కూసుమంచి





కూసుమంచి : మండల కేంద్రంలోని ప్రగతి విద్యాలయంలో శనివారం నాడు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు దసరా సెలవుల నేపథ్యంలో ఒకరోజు ముందుగానే మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు అందరూ బతుకమ్మ వేడుకలను ఘనంగానిర్వహించారు. అశ్వయుజ మాసంలో వచ్చే బతుకమ్మ దసరా పండుగకు తొమ్మిది రోజుల ముందుగా నిర్వహించే పూల బతుకమ్మ ఎంగిలిపూల బతుకమ్మ బొడ్డెమ్మఆమె గౌరీ దేవి, బతుకమ్మను, (ఏడు రోజులు జరుపుకునే ఈ బతుకమ్మ పండుగ) శనివారం నాడు ఘనంగా ప్రగతి విద్యాలయంతో పాటు వివిధ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగతి విద్యాలయము కరస్పాండెంట్ కొక్కిరేణి సీతారాములు విద్యార్థులకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ అందరూ సంతోషంగా బతుకమ్మను వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ప్రగతి విద్యాలయంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొనగా, ఇంకా మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరూ విద్యార్థులకు ముందుగానే బతుకమ్మ పండుగ శు భాకాంక్షలు తెలుపుతూ దసరా పండుగ సందర్భంగా ఈ సెలవుల్లో విద్యార్థులందరూ ఇంటిదగ్గర జాగ్రత్తగా ఉండి మంచిగా చదువుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు.

# వికలాంగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి - ఎన్‌పీఆర్‌డీ

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 20 తెలంగాణ పత్రిక




పటాన్ చెరులోని తహసీల్దార్ కార్యాలయం ముందు వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పీఆర్‌డీ) ఆధ్వర్యంలో శనివారం నిరాహార దీక్ష నిర్వహించారు. డివిజన్ అధ్యక్షురాలు విజయలక్ష్మి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగుల పెన్షన్‌ను రూ.4016 నుండి రూ.6000కి పెంచుతామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. వృద్ధులు, వితంతువులు సహా మిగతా చేయూత పెన్షన్లను కూడా రూ.2016 నుండి రూ.4000కి పెంచుతామని చెప్పి ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం దారుణమని విమర్శించారు. గత 21 నెలల్లో 1.92 లక్షల మందికి పెన్షన్లు రద్దు చేయడం, 24.85 లక్షల కొత్త దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా ప్రభుత్వం స్పందించకపోవడం ఖండించారు. 2025-26 బడ్జెట్‌లో చేయూత పెన్షన్లకు తగిన నిధులు కేటాయించాలని, పెన్షన్ పెంపు, కొత్త పెన్షన్ల మంజూరు వంటి సమస్యలు వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు మేరీ, డివిజన్ కార్యదర్శి కుమ్మరి నర్సిములు, సత్యనారాయణ, చెన్నారెడ్డి, అంజమ్మ, ధనలక్ష్మి, శ్రీకాంత్, ఈసాక్, మల్లేష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ఆశ స్వచ్ఛంద సంస్థ ద్వారా విద్యార్థులకు, నోట్ బుక్స్ యూనిఫామ్స్ పంపిణీ

సత్తుపల్లి, సెప్టెంబర్ 20 (తెలంగాణ పత్రిక)

పట్టణ పరిధిలోని శ్రీ బండి శోభనాచలం ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో శనివారం జరిగిన ఫ్రెషర్స్ డే వేడుకల్లో ముఖ్య అతిథులు గా సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు అభివృద్ధి ప్రదాత, డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆశ స్వచ్ఛంద సంస్థ ద్వారా విద్యార్థులకు నోట్ బుక్స్, యూనిఫామ్స్ అందజేశారు. అనంతరం నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో మట్టా దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె చెన్నారావు పట్టణ మాజీ కౌన్సిలర్లు పట్టణ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

